ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 43 సంచిక : 4 అభివృద్ధి మాసపత్రిక ఫిబ్రవరి 2015 ₹ 10

## సమాఖ్యవాదం మరియు రాజ్యపాలన

### స్థానిక సంస్థల పరిపుష్టికి నీతి ఆయోగ్

ఎం.ఎ. ఊమెన్

### నీతి ఆయోగ్ భారతీయ విత్త సమాఖ్యవాదం

నిర్వికార్ సింగ్

### భారతీయ సమాఖ్యవిధానం - గుణపాఠాలు

బల్వీర్ అరోరా

ప్రత్యేక వ్యాసం

### నూతన మార్కెట్లు - అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు

అలోక్ షీల్

విశేష వ్యాసం

### డిజిటల్ ఇండియా కార్యక్రమం : ప్రజా పరిపాలనా సంస్కరణలకు ఒక విశిష్ట చొరవ

యోగేష్ కె. ద్వివేది, నృపేంద్ర పి. రాణా, యాంటోనిష్ సి. సిమింటిరాస్, బనితా లాల్



# బేటీ బచావో బేటీ పఢావో

దేశంలో బాలికల సంఖ్య 2011వ సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం అత్యంత ఆందోళనకరస్థాయిలో 918గా నమోదయ్యింది. దీనితో యుద్ధ ప్రాతిపదికపై నివారణ చర్యలను తీసుకోవడానికి అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నష్ట నివారణ చర్యలలో భాగంగానే ప్రభుత్వం 'బేటీ బచావో బేటీ పఢావో (బాలికలను రక్షించండి బాలికలను చదివించండి)' అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా అత్యంత ఆందోళనకర స్థాయిలోనున్న 100 జిల్లాలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని బహుముఖంగా ప్రారంభించింది. ఈ వంద జిల్లాలనూ 2011 వ సంవత్సరపు బాల-బాలికల నిష్పత్తి ఆధారంగా అన్నీ రాష్ట్రాలూ, కేంద్రపాలిత ప్రాంతాలనుండీ కనీసం ఒక్క జిల్లా అయినా ఉండేటట్లు గా ఎంపిక చేశారు. మూడు అంశాలను ఈ ఎంపికకి ప్రాతిపదికగా నిర్ణయించారు. అవి ఏమంటే, (1) జాతీయ సగటు కన్నా తక్కువగా ఉన్న జిల్లాలు, (2) జాతీయ సగటు కన్నా ఎక్కువగా ఉన్నప్పటికీ, పెరుగుదల రేటు అధోముఖంగా ఉన్న జిల్లాలు (3) జాతీయ సగటుకన్నా అధికంగా ఉంటూనే, పెరుగుదల రేటు కూడా ఆశాజనకంగా ఉన్న రాష్ట్రాలు (వీటి విజయగాథను తక్కువగా ఉన్న రాష్ట్రాలకు తెలియచేయటానికి). ముందుగా ఈ పథకానికి కేంద్రం రూ. 100 కోట్లను ప్రకటించింది. ఈ మొత్తాన్ని ప్రణాళికా నిధులలోని లోని సంబంధిత మంత్రిత్వశాఖ కేటాయింపులనుండి ఖర్చు చేస్తారు. అదనంగా నిధులు అవసరమైతే, పరిశ్రమల సామాజిక బాధ్యత విధానం క్రింద సేకరిస్తారు. ఈ పథకానికి మొత్తం రూ.200 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా! దీనిలో మొదట విడతగా రూ. 115 కోట్లను వర్తమాన ఆర్థిక సంవత్సరంలోనే విడుదల చేస్తారు. మిగిలిన రూ. 85 కోట్లను రెండు విడతలుగా అంటే, 2015-16 లో రూ. 45 కోట్లు, 2016-17 లో మరో రూ. 40 కోట్లు విడుదల చేస్తారు. బాలికలను బాలురతో సమానంగా పెంచి పోషించి, వారికి తగిన విద్యాబుద్ధులు నేర్పించి, యోగ్యులుగా తయారు చేయడమే ఈ పథకం లక్ష్యం. లింగ ఆధారిత వివక్షతను రూపుమాపటం, పుట్టిన ఆడ పిల్లల జన్మకు, జీవితానికీ భద్రత కల్పించి, వారిని చదివించడం ఈ పథక లక్ష్యాలు. ఇందుకోసం ఎనిమిది స్పష్టమైన అంశాలను గుర్తించి, ఎంపిక చేసిన 100 జిల్లాలలో అంశాల వారీగా పర్యవేక్షించాలని నిర్ణయించారు. అవి:
● ఐదు సంవత్సరాల వయసులోపు పిల్లలలో లింగ వివక్షతను తొలగించి, 2011 నాటి శిశు మరణాల స్థాయిని 2017 నాటికి సగానికి తగ్గించడం. ● బాలికల లో ఐదు సంవత్సరాల వయసు కన్నా తక్కువ వయసు ఉన్న వారిలో తక్కువ బరువు వంటి సమస్యలను పట్టించుకుని పౌష్టికాహారలేమీ సమస్యను జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే మూడవ నివేదిక స్థాయిలో నియంత్రించడం, ● సమగ్ర శిశు సంక్షేమ పథకం (ICDS) పరిధిని విస్తృతం చేసి జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకంలోని తల్లీ బిడ్డల ఆరోగ్య రక్షణ చర్యలను సంపూర్ణంగా అమలు చేయడం. ● మాధ్యమిక విద్య స్థాయిలో బాలికల సంఖ్యను 2013-14 నాటి 76 శాతం నుండి 2017 నాటికి 79 శాతానికి పెంచడం, ● గుర్తించిన నూరు జిల్లాలలోని అన్నీ పాఠశాలలో బాలికలకు సరిపడినన్ని మరుగుదొడ్లను 2017 నాటికి నిర్మించడం. ● లింగ వివక్షత నేరాల చట్టం 2012 ప్రకారం బాలికలపై లైంగిక వేధింపులను పూర్తిగా అరికట్టడం. ● సమాజంలోని ఎన్నికయిన నాయకులు, అట్టడుగు స్థాయిలోని ప్రతినిధులకు సమాజాన్ని ఈ దిశగా నడిపించేందుకు తగిన శిక్షణ ఇవ్వటం మొదలైనవి.

**ఈ లక్ష్యాల సాధనకోసం అనుసరించాల్సిన వ్యూహాలను ఈ క్రింది విధంగా నిర్వచించారు:**

1. ఒక బలమైన, ఆచరణయోగ్యమైన వ్యూహం ద్వారా నిర్వివక్షతతో కూడిన బాలికా విద్యకు ఒక పథకాన్ని అమలుచేస్తారు. 2. సుపరి పాలనా విధుల్లో భాగంగా తగ్గిపోతున్న బాలికల సంఖ్యవైపు ప్రజలదృష్టిని మళ్లించేందుకు తగిన చర్యలు తీసుకుంటారు. 3. ఒక సమగ్రమైన పథకాన్ని ఇలాంటి లింగ వివక్షత అధికంగా ఉన్న జిల్లాలలోనూ, నగరాలలోనూ ఒక సమీకృత విధానంలో అమలుచేస్తారు. 4. గ్రామ పంచాయతీ వ్యవస్థలను, పట్టణ స్వపరిపాలనా సంస్థలను, అట్టడుగు స్థాయిలో ఈ అంశంపై కృషి చేస్తున్న కార్యకర్తలను మరింతగా ప్రోత్సహించి, స్థానిక యువజన సంఘాలు, మహిళా సంఘాలు వంటి వారి ద్వారా ఈ మార్గంలో ముందడుగు వేస్తారు. 5. లింగ నిష్పత్తి, బాలల హక్కుల వంటి అంశాల సరైన నిర్వహణ దిశలో ప్రభుత్వ సేవలలోని లోపాలను సవరించి అమలుచేస్తారు. 6. ఈ దిశగా ప్రతి గ్రామ పంచాయతీ, మండల, జిల్లా స్థాయిలలో వివిధ రంగాల, సంస్థల సమన్వయాన్ని మరింత మెరుగు పరిచి ప్రోత్సహిస్తారు.

ఈ కార్యక్రమాన్ని సంపూర్ణంగా విజయవంతం చేయాలంటే, అట్టడుగు స్థాయిలో కూడా ప్రజలకు పరిపూర్ణ అవగాహన, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ప్రభుత్వ తోడ్పాటు ఎంతో అవసరం. ప్రత్యేకించి ఈ గుర్తించిన 100 జిల్లాలలో సంబంధిత సంస్థలను, వ్యక్తులను ఒక చోటకు తీసుకు రావాలి. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ల భాగస్వామ్యంతో బహుముఖమైన కార్యక్రమ ప్రణాళికను రచించి, సాధించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు స్థానికంగా అంచనా వేస్తుండాలి. ఈ బహుముఖ కార్యాచరణ పథకానికి తగిన మార్పులకు వీలుగా రాష్ట్ర స్థాయిల్లో టాస్క్ ఫోర్స్ ల తోడ్పాటుతో రూపకల్పన, అమలు, ఆటంకాల తొలగింపు, లక్ష్యాల అంచనా వంటి విధులను నిర్వహించాలి. ఈ పథక సంపూర్ణ విజయానికి ప్రజల సంపూర్ణ అవగాహనే రాజమార్గం. ప్రజలు సంపూర్ణ అవగాహనతో ముందుకు వచ్చి, తమవంతు సహకారాన్ని అందించాలి. దీనికోసం "జనమహోత్సవ్, జన్మభూమి, నారీ కి చౌపాల్, మన్ కి బాత్" వంటి కార్యక్రమాలను వేదికగా చేసుకోవాలి. ప్రతి నెలా ఒక రోజున ఈ "బేటీ బచావో బేటీ పఢావో" దినంగా నిర్వహించాలి. పంచాయతీరాజ్ ప్రతినిధులు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఇతర జిల్లా, గ్రామ స్థాయిలోని ప్రతినిధులు, కార్యకర్తలు అందరూ ప్రతి సంవత్సరం **జనవరి 24 వ తేదీని జాతీయ బాలికా దినోత్సవంగా నిర్వహించాలి.** మార్చి 08 వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కూడా ఈ అంశం ప్రచారానికి అనుసంధానం చేయాలి.

విజయవంతమైన తల్లుల విజయ గాధలను ఈ కార్యక్రమాలలో ఇతర సమస్యాత్మక వర్గాలకు, ప్రాంతాలకూ అందించాలి. బాలికల రక్షణ, అభివృద్ధి కోసం ఒక ప్రతిజ్ఞను సమాజంలోని అన్నీ వర్గాల వారితో చేయించాలి.

ISSN : 0971-8729

సంపుటి : 43 సంచిక : 4

ఫిబ్రవరి 2015

# యోజన

చీఫ్ ఎడిటర్ : రాజేష్ కె.ఝా
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. ధోపే
e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. బేటీ బచావో బేటీ పఢావో 2
2. విషయసూచిక 3
3. సంపాదకీయం 4
4. భారతీయ సమాఖ్య విధానం – గుణపాఠాలు 5
బల్వీర్ అరోరా
5. భిన్నత్వాన్ని సమాదరించడమే భారత విజయాలకు కారణం 7
యాష్ నారాయణ్ రాయ్
6. స్థానిక సంస్థల పరిపుష్టికి నీతి ఆయోగ్ 10
ఎం.ఎ. ఊమెన్
7. నూతన మార్కెట్లు అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు 15
అలోక్‌షీల్
8. నీతి ఆయోగ్ – భారతీయ విత్త సమాఖ్యవాదం 19
నిర్వికార్ సింగ్
9. ఫెడరలిజమే ఎందుకు మేలు? 21
వినాయక్ నారాయణ్, శ్రీ వాస్తవ
10. దర్పణం
యోజన సంపాదకవర్గం 24
11. విజ్ఞాన విపంచి
ప్రాతూరి పోతయ్యశర్మ 26
12. భారతీయ తరహా సమాఖ్యవాద ప్రయోగం 29
అజయ్‌కుమార్ సింగ్
13. డిజిటల్ ఇండియా కార్యక్రమం: ప్రజా పరిపాలనా సంస్కరణలకు ఒక విశిష్ట చొరవ 34
యోగేష్ కె. ద్వివేది, నృపేంద్ర పి. రాణా, ఆంటోనిస్ సి. సిమింటిరాస్, బనితాలాల్
14. గిన్నిస్ బుక్‌లో జన్ ధన్ యోజన 39
యోజన సంపాదకవర్గం
15. భారతదేశంలో రాజకీయ, ఆర్థిక సమాఖ్య విధానం 40
పి.కె.చౌబే
16. అభివృద్ధి మార్గ సూచి 44
17. బహిరంగ మలవిసర్జన నిర్మూలన : ఆలోచన ధోరణిలో మార్పు ఆవశ్యకత 45
రోహిత్‌గుప్తా

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డర్లు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు),10–2–1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహవీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

యోజన


చీఫ్ ఎడిటర్ డెస్క్

# ప్రవాసంలో బుద్ధుడు

సమాఖ్యవాదం అనేది మనకు అతి పురాతన కాలం నుండి తెలుసు. గ్రీకుల నగర రాజ్యాలు, క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలోనే మన దేశంలో ఉత్తరాదిన ప్రభవించిన లిచ్ఛవి రాజ్యం ఇలాంటి సమాఖ్య ప్రతిరూపాలే! ఆధునిక కాలంలో అయితే అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రెజిల్, మెక్సికో, ఇండియా వంటి అతి పెద్ద దేశాలు అన్నీ సమాఖ్య తత్వ ప్రతిరూపాలే. ఇంకా చెప్పాలంటే, కొన్ని దేశాల సమాఖ్యగా ఏర్పడ్డ యూరోపియన్ యూనియన్ కూడా ఇటువంటి ఒక అంతర్జాతీయ సమాఖ్యే. చిన్న చిన్న రాష్ట్రాలు, దేశాలు ఒక జట్టుగా కూడితే ఉమ్మడి ప్రయోజనాలు పొందవచ్చు. అయితే 1990 వ సంవత్సరం తరువాత దాదాపు మూడు డజన్ల దేశాలు స్వాతంత్ర్యం పొందాయి అవి అన్నీ కూడా దాదాపు సమాఖ్య నిర్వహణలోని అసంతృప్తి నుండి పుట్టుకొచ్చినవే! సమాఖ్య (ఫెడరల్) విధానంలో కేంద్ర నిర్ణాయక ప్రభుత్వం సంతులితంగా పనిచేయకపోతే ఇలాంటి పరిణామాలే ఏర్పడతాయి.

అంతర్జాతీయంగా విశేషజ్ఞుల ప్రకారం సమాఖ్య విధానం అందరికీ ఇష్టమే కానీ, ఇంతవరకూ ఒక ఆదర్శవంతమైన సమాఖ్య పడికట్టు విధానమేదీ రూపుదిద్దుకోలేదు. సమాఖ్యలు సార్వభౌమాధికారంతో ఏర్పడటం గురించి మొంటేస్కు చెబితే, తుది నిర్ణయాధికారం కేంద్రం చేతులలో ఉండే సమాఖ్య విధానాన్ని జేమ్స్ మ్యాడిసన్ ప్రతిపాదించాడు. మన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రం భారత దేశం వంటి దేశాలకు బహుముఖ విధానాలు, సంస్కృతి, భాష వంటి తేడాలు ఉన్నపుడు సమాఖ్య వాదమే సరి అయినది అని భావించాడు.

జవహరలాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ వంటివారు దీనిని సమర్థించినా, జాతి పిత గాంధీజీ మాత్రం విబేధిస్తూ, పరిపాలన వికేంద్రీకరణే సరి అయినదని వాదించారు. అట్టడుగు గ్రామ పంచాయతీ వరకూ అధికారాలను వికేంద్రీకరించాలని ఆయన వాదించారు. ప్రపంచీకరణ కూడా ఈ సమాఖ్యతత్వంపై తన ప్రభావం చూపింది. ప్రపంచదేశాలన్నీ పరస్పర సహకారంతో దగ్గరగా సమీకరించబడితే, బయటి నుండి బలమైన దేశాల ప్రభావం ఈ సమాఖ్య పాలనపై పడటం ప్రారంభించింది. ఇది ఎంతవరకూ వెళ్లిందంటే, ఆయా సమాఖ్య ప్రభుత్వాలలోని విభాగాలను బలహీన పరచడం వరకు! దీనితో పోటీతత్వం పెరిగి ఒక సమాఖ్యలోని భాగాలయిన దేశాలు, రాష్ట్రాలన్నీ ఆర్థిక ఆధిపత్యం కొరకు కేంద్రంతో పోటీపడటం ప్రారంభించాయి. అయితే దీనికి విరుద్ధంగా మనదేశంలో క్రమంగా సహకార సమాఖ్యవాదం రూపుదిద్దుకోనారంభించింది. దీనితో కేంద్రం ఆర్థిక నియంత్రణ నుండి దారిమళ్లి, క్రమంగా విధానపరమైన నిర్ణయాలకే పరిమితం కావడం మొదలయింది. ఈ విధానాన్ని




తక్విల్లె కూడా సమర్థించాడు. సమాఖ్య వాదం లేదా తత్వం దాని అసలు రూపంలో విజయవంతం కావాలంటే, ప్రజాస్వామ్య విధానం మరింత బలపడి ప్రభవించాలి.

మనదేశం విషయానికి వస్తే, విభిన్న భాషలు, సంస్కృతులు, జీవన విధాన పద్ధతులపట్ల గల పరస్పర గౌరవమే ఈ సహకార సమాఖ్య తత్వం బలపడే విధంగా దోహదపడింది. బుద్ధుడికాలం నుండీ మన దేశంలో ఉన్న ఈ సమాఖ్యవాదం ఈ విధానంతోనే మనగలదు. ఒక ఆసక్తికరమైన కథతో మనం ఈ చర్చను ముగిద్దాము. క్రీస్తు పూర్వం ఐదవ శతాబ్దంలో లిచ్ఛవీ, శాఖ్య రాజ్యాల ప్రాభవం ఉన్నతంగా ఉన్న రోజులలో, రెండు రాజ్యాలలోనూ సంతగర అనే ఒక వ్యవస్థ ఉండేది. జాతి మొత్తానికీ అవసరమైన విషయాలను ఈ వ్యవస్థ చర్చించి నిర్ణయాలు తీసుకుంటూ ఉండేది. బుద్ధుడు 20 సంవత్సరాల వయసులోనే ఈ శాఖ్య సంతగర సభ్యునిగా నియమితుడయ్యాడు. ఆయనకు 28 ఏళ్ల వయసు వచ్చినప్పుడు, శాఖ్య, కొలియా వర్గాల మధ్య రోహిణి నది నీటి పంపకాలలో వివాదం వచ్చింది. శాఖ్య వర్గం బలమైనది. వారి సైన్యాధిపతి సమస్యను యుద్ధం ద్వారా పరిష్కరించాలని భావించాడు. బుద్ధుడు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించాడు, అయితే వోటింగ్ లో ఆయన నిర్ణయాన్ని మిగిలిన సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించి మూలనపెట్టారు. దానితో సిద్ధార్థుడు ప్రవాసం వెళ్లవలసి వచ్చింది. ఆయన అభిప్రాయం అమలుకాకపోయివుండవచ్చు, ఆయన ప్రవాసం వెళ్లవలసి వచ్చినప్పటికీ ఆయన చెప్పిన విధానమైన బలాన్ని ఉపయోగించకుండా సమస్య పరిష్కారం అనే విధానం మాత్రం బహుళ ప్రాచుర్యాన్ని పొందింది. నేటికీ ఈ విధానం అనేక దేశాలకు కరదీపికగా మారింది. ■

# భారతీయ సమాఖ్య విధానం - గుణపాఠాలు

గత ఆరు దశాబ్దాలుగా భారత సమాఖ్య ప్రజాస్వామ్యం ఎన్నో మార్పులకు లోనయింది. అందుకు సంబంధించిన అనుభవాలు, వైఫల్యాలు, ఆవిష్కరణలు, విజయాలు, అపజయాల తదితర అంశాలను ఈ వ్యాసంలో స్పృశించడం జరుగుతోంది. ఈ వ్యవస్థ ఇటీవలి రెండు దశాబ్దాల కాలంలో నూతన శిఖరాలను అధిరోహించింది. సంప్రదాయ విజ్ఞానాన్ని విధానాలను నిర్లక్ష్యం చేయడంతో ఆయా మార్పులకు నాందిగా రాజ్యాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈకాలంలో, ఆరాజ్యాంగ నిర్దేశిత సమైక్య విధానానికి భంగం కలగకుండా సాధ్యమైనంత వికేంద్రీకరణ జరిగిందని చెప్పవచ్చు. కొన్ని అంశాలలో సడలింపులు, మరికొన్నిటిలో పరిమితికి లోడి ఉంచడం జరిగింది.

భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలో అతిపెద్దది. పౌరులకు నిరంతరం ఇతోధికంగా అర్థవంతమైన హక్కుల కల్పన అవసరం. ఈ వ్యవస్థ మన్నికకు ఫలప్రదం కావడానికి కారణం, అది ఫెడరల్ వ్యవస్థగా నిర్మించబడింది.

**సరైన సమాఖ్య వ్యవస్థ రూపకల్న ఒక సవాలు**

అస్తవ్యవస్థంగా ఉన్న వలస రాజ్యాలను ఒక్కటిగా చేసి, ఆయా తిరుగుబాట్లను శాంతియుతంగా అణిచివేసే మార్గాలపైన నాటి రాజ్యాం నిర్మాతల దృష్టి కేంద్రీకరింపబడింది. సుదీర్ఘ చర్చల ఫలితంగా అల్పసంఖ్యా వర్గాల వారికి తగిన హక్కులను కల్పిస్తూ లౌకిక గణతంత్రం సెక్యులర్ రిపబ్లిక్ గా రూపొందించబడింది. విభజన ప్రభావంతో దేశ సమైక్యతకు పటిష్ఠమైన ఏర్పాట్లు నిర్ణయాలు అవసరమని వారు భావించారు. మితిమీరిన సమాఖ్య విధానాల జోలికి పోలేదు. సమకాలీన ఫెడరల్ విధానాలన్నింటినీ ఆపోసనపట్టి, మనకు సరిపడే విధానాన్ని రాజ్యాంగ సభ రూపొందించింది. అనంతర కాలంలో రాజకీయ వ్యవస్థ దీనిని మరింత మెరుగుపరుస్తూ వచ్చింది. అయితే నిపుణులు మాత్రం మన వ్యవస్థను పరిపూర్ణ ఫెడరల్ వ్యవస్థకాదనీ, ఫెడరల్ సదృశం మాత్రమేనని అంటారు. మన సంస్కృతి మూలాలలోనే భిన్నత్వమనేది దాగి ఉంది. స్వపరిపాలన భాగస్వామ్యపాలన అనేవి మిళితమై ఉన్నాయి. ఇవి మనకు ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలు.

**రాష్ట్రాల పునర్నిర్మాణ విధానం - కొలబద్దలు, రాజకీయాలు**

ప్రాంతీయలతలను గుర్తించడానికి భాషాపరమైన నేపథ్యం కీలకమని రాజ్యాంగ నిర్మాణ సభ భావించింది. దీని మూలాలు జాతీయోద్యమ కాల ంనుంచి పెరిగి, సెంటిమెంట్‌గా మారింది. విభేద రేఖాగణజతాలు, సరళీకృత రాష్ట్రాల పునర్విభజన విధానాలు, రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయి. ఆచరణలో అవి ఎలా సఫలం కాలేదో ఇటీవల అనుభవాల వలన తెలిసొచ్చింది. తెలంగాణ ఏర్పాటు సందర్భంలో జరిగిన హింసాత్మక సంఘటనలు, ఈ విధంనలోని లోపాలను తెలియచేసింది. స్వాతంత్ర్యానంతరం రెండు దశాబ్దాల కాలంలో, రాష్ట్రాల సరిహద్దు వివాదాలు, గుర్తింపు కోసం తహతహపడటం వంటి కారణాల వలన అశాంతి సంఘటనలు జరిగాయి. తొలి సంవత్సరాలలో విడదీయడానికి వీలుకలిగిన రాష్ట్రాలతో కూడిన విడదీయరాని దేశం అనే దీనిని రాజ్యాంగ నిర్మాణ సభ స్పష్టంగా నిషేధించింది. కాని అనంతరం రాజకీయ కారణాల వలన ఇతర మార్గాలు కనుగొనబడ్డాయి.

**పటిష్టమైన కేంద్ర నిర్మాణంలో తిరోగమనం**

పటిష్ఠకేంద్ర నిర్మాణంలో స్పష్టమైన తిరోగమనం గోచరిస్తోంది. నియంత్రణ సడలింపుల మూలంగా ప్రగతికి అవరోధం ఏర్పడింది. రాష్ట్ర యంత్రాంగాలు స్థానంలో స్వతంత్ర కేంద్ర వ్యవస్థ లేర్పడ్డాయి. సూక్ష్మ, భారీ ఆర్థిక సంస్థలను కేంద్రం తన అధీనంలోకి తెచ్చుకుంది. సాంఘిక అసమానతలు, భిన్నత్వాలు, ఉన్న కారణంగా సామాజిక

**బల్వీర్ అరోరా,** చైర్మన్, సెంట్రల్ ఫర్ మల్టీలెవల్ ఫెడరలిజం, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, జె.ఎన్.యు., న్యూఢిల్లీ

శాంతికోసం పటిష్ఠమైన కేంద్రం అవసరమని న్యాయవ్యవస్థ సహితం అభిప్రాయపడింది. ఏకపార్టీ పాలన ఫలితంగా కూడా కొంత వెనుకబాటు తనం పంభవించింది. రాష్ట్రాలకు శాసననిర్మాణ బాధ్యతలను కట్టబెట్టడం కూడా ప్రగతికి అవసరం. రాజ్యాంగంలోని కొన్ని ఒకిన్న అస్పష్టతలు కూడా ఈ సందర్భంగా విస్మరించరానివి. రాష్ట్రాల ఆర్థిక ఇబ్బందుల కారణంగా వివిధ పథకాల రూపకల్పన జరిగింది. అధికార విభజనలో రాష్ట్రాల బాధ్యతలు పెరిగాయి. అయితే సరైన కేంద్ర రాష్ట్ర సంబంధాలు లేకపోవడం వలన విభేదాలు తలెత్తే ప్రమాదం లేకపోలేదు. రాష్ట్రాల మధ్య అసమానతలు, రాజ్యాంగ బద్ధమైన గుర్తింపును, ప్రత్యేకతను ఆశిస్తాయి. పరిష్కారంగా సమగ్ర ఫెడరల్ వ్యవస్థ పనిచేస్తుంది.

**అసమవితరణ ఫెడరల్ వ్యవస్థ**

బాధ్యతాయుతమైన, అందరి భాగస్వామ్యంతో కూడిన ఫెడరల్ వ్యవస్థే అసమవితరణ ఫెడరల్ వ్యవస్థ, భారతదేశంలోని రాష్ట్రాల మధ్య అసమానతలు, ప్రాంతీయ బేధాలు సాధారణంగా అశాంతికి కారణ భూతాలవుతున్నాయి. ఈఅసమానతల పరిష్కారానికి, ప్రత్యేక హోదాలివ్వడం, రాయితీ లివ్వం, ఆర్థిక ప్రోత్సాహ కాలంగజేయడం వంటివి ఈ అసమవితరణ ఫెడరల్ విధానం వలన సాధ్యం. చారిత్రక, భౌగోళిక, సాంస్కృతిక కారణాల వలన ఏర్పడ్డ సమస్యల పరిష్కారానికై ఆర్టికల్ 370,271 వంటి ప్రత్యేక ప్రతిపత్తి కల్పనలు చేయబడ్డాయి. స్థానిక సంస్థలు, జిల్లా బోర్డులు ఇత్యాదులు పరిపాలనను ప్రజల్లోకి తీసుకొచ్చాయి. స్వపరిపాలన భాగస్వామ్యపాలనల సరైన మేళవింపు సత్ఫలితాలనిస్తుంది.

**ఆర్థిక ఫెడరలిజం – నూతన మంత్రం**

అసరళీకృత విధానాలు, నియంత్రణ అనేవి కేంద్రాన్ని బలోపేతం చేస్తున్నాయా బలహీనపరుస్తున్నాయా ఈ కొత్త మార్పుల సమాహారం రాజకీయ,ఆర్థిక ఆలోచనలలో పరిణామాలకు దారితీస్తుందా? రాష్ట్రాల హక్కులలో నూతనాధ్యాయాలు ప్రారంభమవ నున్నాయా? ఈ ప్రశ్నలకు సమాధానలు ఇంకా స్పష్టంగా తేలలేదు. రాజకీయ ఐక్యత ప్రధానం, దరిమిలా సామాన్య మార్కెట్ తదితర నిర్మాణాలు సులభంగా జరిగిపోతాయి. రాష్ట్రాలు అధికార కేంద్రాలుగా మారి, అంతర్ రాష్ట్ర వాణిజ్యాలు పెరిగాయి. 1990లలో సరళీకరణ వలన వాణిజ్య శక్తుల బలోపేతం జరిగింది.

వివిధ రాజకీయ పార్టీల మధ్య స్పర్థలు, స్వేచ్ఛా వాణిజ్యధోరణులు నేడు మనకు కలిపించే పరిస్థితులు, అసమానతలు పెరగడం అనేది సంక్లిష్ట సమస్య. ఆర్థిక, సామాజిక అసమానతలను మనం చూసే విధానం అనేది ప్రధానం. దీన్ని గూర్చిన చర్చ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. పెట్టుబడుల పరంపరలు, రాష్ట్రాల మధ్యపోటీని పెంచాయి. అసమానతలు కూడా పెరిగాయి. ఫలితంగా పోటీ ఫెడరల్ వ్యవస్థ తలెత్తింది. ఆయా రాష్ట్రాల పెట్టుబడులను ఆకర్షించే పద్ధతులు ఫలితాలు రెండు రకాలు. ఒకటి ఆయా రాష్ట్రాలు ఆయా పెట్టుబడిదారులకు సరైన మౌళిక వసతులు కల్పించడంలో పోటీ పడతాయి. రెండు ఓటర్ల నుంచి వ్యతిరేక స్పందనలను ఎదుర్కొంటాయి. అధజకార యంత్రాంగం అభివృద్ధి పథకాల రూపకల్పన అమలు వంటి పనులలో మునిగిపోతుంది. పరిపాలనకంటే వీటి అమలుపైనే అధికార యంత్రాంగం దృష్టి ఉంటుంది. తదనుగుణంగా ఆయా వ్యవస్థల ఏర్పాటు నిర్వహణ జరుగుతోంది.

**స్థానిక ఔత్సాహికులకు వెసులుబాటు – నూతన ప్రాధాన్యంశం**

1990 దశకం నూతన పోకడలకు సంధికాలం. దీని ఫలితంగా బలమైన ఫెడరల్ వ్యవస్థ ఏర్పాటు సులువైంది. దీనిని ఇంకా రాజ్యాంగంలో పొందుపర్చవలసి ఉంది. ప్రాంతీయ పార్టీలు కీలక భూమికను పోషిస్తున్నాయి. ప్రధానంగా విధాన నిర్ణయాల రూపకల్పనలో ప్రధానంగా అంతకు ముందు నిర్లక్ష్యానికి గురైన ప్రాంతీయ పార్టీలకు ప్రాధాన్యత పెరిగింది. ఈ సంధి పరిస్థితులను నడిపేవి రెండు శక్తులు. ఒకటి ప్రపంచీకరణ రెండు రాజకీయంగా ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం. అధికారంలో వాటి వాటా పెరిగింది.

ఇక స్థానిక స్వపరిపాలన సంస్థలను పరిశీలిస్తే, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా వీటికి చట్టబద్ధత లభించింది. 1992–95 లలో మూడంచెల వ్యవస్థకు రూపలక్పన జరిగింది. అంతమాత్రాన దిగువ స్థాయిలో ఫెడరల్ వ్యవస్థ నిర్మాణమైపోయిందనుకోనక్కర్లేదు. రాష్ట్రాల ప్రయోజనాలు – ఇటు అధికార యంత్రాంగంలోనూ, అటు రాజకీయ వర్గాలలోనూ – ఈ వికేంద్రీకరణ బలంగా నిరోధిస్తున్నాయి. పంచాయితీ వ్యవస్థ క్రమబద్ధ ఎదుగుదల ప్రజాసంస్థల విస్తరణ, స్వచ్ఛంధ సంస్థల రంగం, ఇవన్నీ ఫెడరల్ వ్యవస్థను ప్రతిబింబిస్తాయి.

**నూతన సహస్రాబ్దిలో సవాళ్ళు**

కేంద్రం నుంచి అధికారాలను రాష్ట్రాలు, జిల్లాలు పంచాయితీలో విస్తరింపచేయడం, కుల, మతాల బలాలతో రాజకీయ పార్టీల ఆవిర్భావం, నూతన రాష్ట్రాల ఏర్పాటుకై ఉద్యమాలు, ఇత్యాదులు. సాంస్కృతిక అసహనం అనేది ప్రజాస్వామ్య ఫెడరలిజాన్ని నిరోధిస్తుంది. రాష్ట్రపతి పాలన, గవర్నర్ అధికారాలను నిర్వచించడం అనేవి ఇంకా అపరిష్కృత అంశాలుగా మిగిలిపోయాయి.

గుర్తింపు సమస్యను ఎదుర్కొంటున్న వర్గానికి, అంతర్ రాష్ట్ర సరిహద్దు వివాదాలకు సంబంధించి ఫెడరలిజం సమాధాన పర్చవచ్చు. తెలంగాణ ఏర్పాటైంది. విదర్భ, ఉత్తరప్రదేశ్ పునర్నిర్మాణం సమస్యలు ఇంకా అలాగే ఉన్నాయి.

ప్రాంతీయ పార్టీలు కేంద్ర రాష్ట్రాల సంబంధాలను నిర్దేశిస్తాయి. అవి సంకీర్ణ ప్రభుత్వాల నేర్పులు చేస్తాయి. తద్వారా వాటి స్వప్రయోజనాలను సాధించుకుంటున్నాయి. రోడ్లు, మౌళిక వసతులు, విద్యుత్తు, పౌరులకు కనీస అవసరాలను తీర్చడం, ఇత్యాదిగా ప్రాంతీయ పార్టీలు సాధించుకుంటున్నాయి. ఇంకా సహకార రంగం, సహకార రంగంలోని ఫెడరలిజం సాధించలేనపుడు భారతదేశంలో సంపూర్ణ ఫెడరలిజం సాధింపబడనట్లే. ■

# భిన్నత్వాన్ని సమాదరించడమే భారత విజయాలకు కారణం

ఏకముఖి (కేంద్రీకరణ) కంటే, బహుముఖి లేదా సమాఖ్య పద్ధతి (వికేంద్రీకరణ) ఎక్కువగా ప్రాణం పోసుకుంటున్నది. ప్రపంచవ్యాప్తంగా గత రెండు దశాబ్దాలుగా బహుముఖీ రాజకీయ పరిష్కారాలకు పునరుజ్జీవనం లభిస్తున్నది. సంకీర్ణ ప్రభుత్వాల కారణంగా సంకీర్ణపాలన వైపు భారత్ పయనిస్తుండగా పూర్తిస్థాయి సమాఖ్యపాలనకోసం బెల్జియం రాజ్యాంగాన్నే మార్చేసుకుంది. జాతివివక్షానంతర దక్షిణాఫ్రికా రాజ్యాంగంనిండా సమాఖ్య-ప్రభుత్వ లక్షణాలను కలిగిఉంది. ఈ లక్షణాలు కొంతమేర నీరుగార్చినా, దక్షిణాఫ్రికా ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాఖ్యపాలనకే మున్ముందు పెద్దపీట వేయాల్సివస్తుంది.

అన్నిటికంటే ముఖ్యంగా కేంద్రీకృత పాలన సాగించే దేశాలు, సమాఖ్యేతరపాలన సాగించే దేశాలు (స్పెయిన్, బ్రిటన్‌లాంటివి) అధికారాలను స్థానిక పాలనా కేంద్రాలకు దత్తత చేసే దిశగా సాగుతున్నాయి. గల్ఫ్‌దేశాల ముక్కుకుతాడు కట్టి నడిపించేది డబ్బు. కానీ అదికూడా సగం సగం పరిష్కారాలుచూపడంతో కుంటుపడిన ప్రగతిని చూసి యెమెన్ జాతీయ స్థాయిలో చర్చ జరిపి సమాఖ్యపాలనకు తలవంచింది. ఇరాక్, నేపాల్, దక్షిణ సూడాన్ తదితర కొన్ని దేశాలు సమాఖ్య పాలనకే జైకొట్టాయి. అయితే 'సమాఖ్య పాలన అనేది అందమైన ఆలోచన..అందుకోకపోతే బాగుండదు' అన్న వాదనలకు అనుగుణంగా సమాఖ్యపాలన పట్ల ఉవ్విళ్ళూరుతున్న కొన్నిదేశాల్లో సమాఖ్య పాలనపట్ల విముఖత కలగడానికి ఉదాహరణలుగా నిలుస్తున్నాయి.

బహుముఖీన లేదా సమాఖ్యపాలనపట్ల అంతర్జాతీయంగా అంత ఆకర్షణ ఎందుకు? దానిలోనుండి వెల్లువగా వెలువడే విలువలే దాని ఆకర్షణ. ఏకత్వంలో భిన్నత్వంగా జీవించడానికి పౌరులకు తగిన వాతావరణం కల్పిస్తుంది. రాజకీయ ప్రక్రియలో కిందినుంచీ దానిలో భాగస్వామ్యానికి అవకాశం ఉండే విధంగా అధికారాలను వికేంద్రీకరిస్తుంది.

మరో ముఖ్యకారణం ఏమిటంటే-మారుతున్న పరిస్థితులకు, అవసరాలకు తగ్గట్టుగా సులభంగా మారగల తత్త్వం దానిలో ఉంది. సమాఖ్యపాలనలో ఉన్న దాదాపు 25కుపైగా దేశాల్లో కొన్ని సారూప్యతలు ఉన్నా అధికారాల పంపిణీవంటి వాటిలో దేని ధోరణి దానిదే. అయితే సమాఖ్య పాలనలో జయాపజయాలు మాత్రం ఆ దేశ రాజకీయ సంస్కృతి మీదే ఆధారపడి ఉంటాయి.

ఫలానాచోట సమాఖ్యపాలన అద్భుతంగా ఉందని దాన్నే గుడ్డిగా అనుసరించేటట్లు ఉండదు. ఒక్కోచోట ఒక్కోరకంగా వెలుగుతుంది. ఒకదాని విజయాలను మరొక దానితో పోల్చలేం కూడా. అయితే అనుభవాలనుంచి నేర్చుకోవలసింది మాత్రం చాలానే ఉంటుంది. అదేదో కొత్త పదార్థాన్ని అన్వేషించి తెచ్చుకునేటట్టు ఉండదు.ఎవరి నమూనాను వారు రూపొందించుకోవాల్సిందే. సంఘర్షణానంతరం ఏర్పడే ప్రభుత్వాల్లో సమాఖ్యపాలనను ప్రవేశపెట్టడం చాలా కష్టసాధ్యమైన పనే. ప్రకృతిలాగే అది కూడా సహజంగా ఉద్భవించాలి. దానిని జాగ్రత్తగా పెంచిపోషించాల్సి

**యాష్ నారాయణ్ రాయ్,** డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, న్యూఢిల్లీ.

ఉంటుంది. వాస్తవాలను చూపడానికి అది 'అద్దం' కాదు. అవసరాలకు తగ్గట్టుగా మలచుకోవడానికి ఉపకరించే 'సుత్తి' లాంటి సాధనం. అది ప్రేరణ కలిగిస్తుంది. కొన్ని సార్లు బుద్ధిగా ప్రవర్తించేటట్లు చేస్తుంది. సమాఖ్య ప్రాతిపదికగా ఏర్పడే ప్రభుత్వం స్థిరంగా కొనసాగే అవకాశాలు ఎక్కువ.

**వైవిధ్యానికి పట్టం**

వైవిధ్యభరిత ప్రపంచంలో బతుకుతున్నాం. జీవితాన్ని రసభరితం చేసేది వైవిధ్యమే. అందుకే ఒంటరి బతుకులు "మరగుజ్జు మానవ ప్రపంచానికి దారితీస్తాయనీ, మనుషుల గుర్తింపును చిన్నబుచ్చుకునేలా చేస్తాయని అమర్త్యసేన్ వ్యాఖ్యానించారు. అంతేకాదు, అవి ప్రేమరాహిత్యానికి, హింసకు, ఇప్పుడు మనం చూస్తున్న ఉగ్రవాదంవంటి వాటికి కూడా దారికడతాయి.

వైవిధ్యం అనేది ఆస్తి. అప్పు కాదు. అది విధ్వంసానికి ముడిపదార్థం కాదు. తెలివిగా ఉపయోగించుకుంటే అది శక్తినిస్తుంది. దాన్ని గౌరవిస్తే దేశాన్ని ఒక్కతాటిపైన నడిపిస్తుంది. ప్రభుత్వం ఏకవచనం. ప్రజలు బహువచనం. అది పోటీ తత్త్వాన్ని పెంచే శక్తి. కొత్త అన్వేషణలను ప్రోత్సహిస్తుంది.

21వ శతాబ్దం బహుళ సంస్కృతి సమాజాలదే. ప్రపంచీకరణ పెరిగిపోవడం, సమాచార వేగం ఊపందుకోవడం, వలసలు పెరగడం, ఆలోచనలు, నమ్మకాల్లో అపార వైవిధ్యం ఇవన్నీ కలిసి భవిష్యత్‌లో మొత్తం భూగ్రహాన్ని 'సజాతి జనాభా లేని' ప్రాంతంగా మార్చబోతున్నాయి. ఇదే రేపటి ముఖ చిత్రం. ప్రొఫెసర్ భిక్కు పరేఖ్ మాటల్లో చెప్పాలంటే - నిర్దిష్ట నమ్మకాలు, ఆచారాలను పాటించే వారితోకూడిన ఒక సజాతి సాంస్కృతిక సమాజం అనేది ఈ రోజున మానవశాస్త్రంలో ఒక కల్పితగాథ.

వలసలు, ప్రపంచీకరణ సమాఖ్య వ్యవస్థకు కొత్త జీవాన్ని ఇస్తున్నాయి. బహుళ సంస్కృతి సమాజాలు శాంతియుత సహజీవనానికి అలవాటుపడకపోతే పరిస్థితి భయానకంగా ఉంటుంది. అంటే దానర్థం ఇటువంటి సమాజాలు మనకు ఇప్పుడు కొత్తగా సంక్రమిస్తున్నవేం కాదు.

రోమన్‌సామ్రాజ్యం, మధ్యయుగాలనాటి భారత సమాజం, ఒట్టోమన్ సామ్రాజ్యంలో సాంస్కృతిక వైవిధ్యం బాగా కన్పిస్తుంది. మిగిలినవాటిలో సాంస్కృతిక వైవిధ్యం వలసల కారణంగా వచ్చినదే. కొన్ని దేశాల్లోని ఇవి శాంతియుతంగా కలిసి బతుకుతుండగా మరి కొన్నింటిలో హింసాయుత ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి.

తమలోని వైవిధ్యాన్ని కొన్ని సమాజాలు దాచడానికి ప్రయత్నిస్తుండగా మరికొన్ని సమాఖ్యల్లో వైవిధ్యం కారణంగా తలెత్తే సమస్యల పరిష్కారానికి జనాభా మార్పిడిని ఆశ్రయిస్తున్నాయి. మిగిలిన వారు ''మెల్టింగ్‌పాట్'' (కరిగిపోతున్న పాత్ర) విధానాన్ని అనుసరిస్తున్నారు. వైవిధ్యం ఉన్న సమాజంలో ''స్వయం పాలన-భాగస్వామ్య పాలన" కలిసి ఉమ్మడి పాలనగా చేసుకుని సత్ఫలితాలు సాధించవచ్చు. తద్వారా వైవిధ్యానికి పట్టంకట్టవచ్చు. అదే సమాజానికి బలాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.

బహుళ సంస్కృతి సమాజాల్లో సమాఖ్య పాలనే ఉత్తమ ఎంపిక. ఇది ఐక్యతను, వైవిధ్యాన్ని అందిస్తుంది. అంటే "రొట్టెను తినవచ్చు, అలా తిని కూడా భద్రపరుచుకోవచ్చు" అన్న సామెతలాగా అన్నమాట.

సమాఖ్య వ్యవస్థలో వికేంద్రీకరణ విభాగాల్లో మైనారిటీలు మెజారిటీలయిపోతారు. పలు భాషలు, మతాలు, ఆచారాలకు గుర్తింపు, అనుమతి లభిస్తాయి. అలా వైవిధ్యాన్ని గౌరవిస్తూ, ప్రోత్సహిస్తూ దానివల్ల ఒనగూరే ప్రయోజనాలన్నీ ఒడిసిపట్టుకోవచ్చు.

**బహుళత్వమే భారత విశిష్టత**

భారతదేశాన్ని ఒక దేశంగా, ఒక సమాజంగా నిర్వచించ డానికి లేదా అది ఫలానా తరహా అని చెప్పడానికి ఏ విధంగానూ వీలుపడదు. "భారత్‌లో ఎవరయినా ఒకసారి 12వ శతాబ్దంనాటి మనిషిగా, అలాగే 21వ శతాబ్దం నాటి మనిషిగా కూడా బతకవచ్చు. ఈ మధ్యలో ఉన్న శతాబ్దాలనాటి మనుషుల్లాగా కూడా " అని యు.ఆర్. అనంతమూర్తి వ్యాఖ్యానించారు. భారతసమాజం ఎంత సంక్లిష్టమంటే దాన్ని నిర్వచించడం కష్టం. శతాబ్దాల చరిత్రలో బహుముఖీన వైవిధ్యాలున్నాయంటే దాని అర్థం- ఆ దేశం అంటే ఏమిటో చూడడానికి చాలా మార్గాలున్నాయని అర్థం. 1896లో ప్రఖ్యాత అమెరికన్ రచయిత మార్క్‌ట్వయిన్ భారత దేశాన్ని సందర్శిస్తున్న సందర్భంలో "దేవుడు కానీ, మనిషి కానీ చేయగలిగినదేదయినా ఉంటే దానిని ఈ దేశంలో ముందే చేసేశారు" అని వ్యాఖ్యానించారు.

ఈ దేశంలో ప్రజలు ఆచారాలు, భాషలు, మతాలు...ఓహ్! ఆ వైవిధ్యంచూస్తే కొత్తవారు అవాక్కయిపోతారు. మరి దీనిలో భారతీయత విశిష్టత ఎక్కడ ఉందంటే - ఆ వర్గాలు, జాతుల ఆచార వ్యవహారాలు శిలాశాసనాలు కావు, కాలంలో ఘనీభవించినవి కావు. ప్రజలకు ఎవరికివారికి వారి గుర్తింపు , నీతి సూత్రాలు ఉన్నా అవన్నీ, సామాజిక శూన్యతలో లేవు. ఇక్కడ వైవిధ్యాలు అసంఖ్యాకమే అయినా సజీవంగా ఉన్నాయి. సగర్వంగా నిలదొక్కుకుని కనిపిస్తాయి.

ఇ.టి.థాంప్సన్ అనే ప్రసిద్ధ బ్రిటీష్ చరిత్రకారుడు ఏమన్నాడంటే- "ప్రపంచ భవితవ్యానికి భారత్ బహుశా చాలా ముఖ్యదేశం. ప్రపంచంలో ప్రభావితం చేయగలిగిన అంశాలు- హిందూ, ముస్లిం, క్రిస్టియన్, లౌకికవాదం, స్టాలిన్ సిద్ధాంతం, ఉదారవాదం, మావోయిస్టు ధోరణి, ప్రజాస్వామ్య, సామ్యవాద, గాంధేయవాద వాదనలు...అన్నీ ఒకచోట సంగమించి భారత సమాజంగుండా ప్రవహించాయి.

తూర్పుదేశాల్లోకానీ, పశ్చిమదేశాల్లో కానీ చేసిన ఆలోచనలు, భావనలు ఎవరో ఒక భారతీయుడి మేధస్సులో తళుక్కుమనకుండా లేవు. ఆధునిక భారత్‌లో బంధాలు బలపడడానికి కారణం వైవిధ్యానికి పట్టం కట్టడమే. వైవిధ్యంద్వారా పొందుతున్న సంక్లిష్ట ఐకమత్యానికి భారత్ ఒక సజీవ ఉదాహరణ. నమ్మశక్యంగాని ఈ వైవిధ్యమే పలు కాలాల్లో పలు దిశలనుంచీ ప్రజలను ఆకర్షించింది. ఇక్కడ జనాభాలో ఎక్కువ భాగం సకలజాతి సమ్మిశ్రమం, అదీ పలుస్థాయిల్లో. ఇతర సమాజాల్లో అత్యంత ప్రభావవంతమైన సాంస్కృతిక వర్గం మిగిలిన వాటిని తనలో కలిపేసుకుంటుంది లేదా తరిమి వెళ్ళగొడుతుంది. కానీ అలాకాక భారత సమాజం మాత్రం వైవిధ్యాన్ని సమాదరిస్తుంది. సంస్కృతి అనేది కేవలం గతానికి సంబంధించినదో, వారసత్వానికో, సంప్రదాయాలు, ఆచారాలకు సంబంధించినదో కాదు. సంస్కృతి, భాష, మతపరంగా చూపే వైవిధ్యమే సమాజం పెంచిపోషించే విలువలు. నిజమైన వైవిధ్యం అంటే ఎక్కువమంది భాగస్వాములు, ఎక్కువ ఉత్సుకత, ఎక్కువ సాధికారత. భారత్ బహుముఖీన సమాజం, లౌకిక దేశం. భారత లౌకిక వాదమంటే దానిక బహుముఖీన తత్త్వమే.

ఇతర జాతులను, సంస్కృతులను తనలో ఐక్యం చేసుకునే నమూనాకు 'మెల్టింగ్ పాట్' నమూనాకు భారత్ విరుద్ధం. భారత్ అనుసరించే 'భిన్నత్వంలో ఏకత్వం' విధానానికి బహుళ ప్రచారం పొందిన మహాత్మాగాంధీ మాటలు అద్దంపడతాయి. "మాఇంటికి నాలుగు వైపుల గోడలుండి, కిటికీలుకూడా మూసి ఉంచాలనుకోవడం లేదు. అన్ని ప్రాంతాల సంస్కృతీ పవనాలు మా ఇంటికి వీలయినన్ని వైపులనుంచీ స్వేచ్ఛగా వీయాలని కోరుకుంటున్నా. అయితే వాటి ఉధృతి నాకాళ్ళను కూడా పెకిలించుకుని పోవాలనుకోను.

**భిన్నత్వమే ఏకత్వం**

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు 'భిన్నత్వంలో ఏకత్వం' అనే నినాదం అమోఘంగా పనిచేసింది. మరి కొన్ని దేశాలు దీన్ని వాళ్ళ రాజ్యాంగాల్లో ఇరికించేసాయి. ఆ తరువాత దీనిని మరింత ఆకర్షణీయం చేసి 'భిన్నత్వం ద్వారా ఏకత్వం' అన్నారు. భారత్ విషయానికి వస్తే 'భిన్నత్వమే ఏకత్వం'అన్న ఆలోచనకుసజీవ ఉదాహరణగా అది నిలిచింది.

భారత విజయ రహస్యం ఏమిటి? భారత ప్రజాస్వామ్య భవంతికి ఈ బహుముఖీన లక్షణమే గట్టి పునాదిగా పనిచేస్తున్నది. ఇంత పెద్ద దేశం, ఇంత అద్భుతమైన వైవిధ్యం, ఇది క్రమంగా జాతి గుర్తింపుగా, ఆకాంక్షగా మారింది. బహుముఖీన సమాజ విశిష్టతను పరిరక్షించుకోవడానికి ఇది కీలకంగా మారింది. భారత విజయానికి కారణం – "ఈ దేశం ఏ ఒక్క వర్గానికీ చెందదు" అన్న నమ్మకం. స్వాతంత్ర్యోద్యమ సందర్భంగా ఒకసారి గాంధీజీ ఏమన్నారంటే – "అది ఎంత పెద్ద అత్యధిక సంఖ్యాబలం ఉన్న వర్గం అయినా అది అసాధారణ హక్కుదారేమీ కాదు. మత, భాషా, సాంఘిక, సాంస్కృతిక, మైనారిటీ వర్గాల హక్కులు రక్షింపబడతాయి" అని చెప్పారు.

బహుముఖీన, సంకీర్ణ ధర్మాలతో కూడిన భారత నాగరికతకు మూలాలు వేదకాలంఓ ప్రారంభమయ్యాయి. బౌద్ధ, జైన మతాలతో ఊపందుకున్నాయి. మధ్యయుగాల్లో ముఖ్యంగా ఉధృతంగా సాగిన భక్తి ఉద్యమంలో అది బాగా ఆదరణ పొందింది.

"ఒకే భూభాగాన్ని ఆక్రమించిన హిందూ, ఇస్లాం మతాలు రెండు వేర్వేరు నాగరికతలా లేక రెండుమతాలు ఒకే నాగరికత కింద పెరిగాయాయో చెప్పడం కష్టం" అని మెక్సికోకు చెందిన నోబుల్ గ్రహీత ఆక్టేవియా పాజ్ వ్యాఖ్యానించారు. భారత్ వైరుధ్యాలకు వేదిక. అది సమాఖ్య. అదే సమయంలో బహుముఖీన సమాజం. ఈ రెండిరటికీ తేడా ఉంది. కేంద్రీకృత అధికారాలున్న ప్రభుత్వం పాలించే దేశంలో కూడా బహుముఖీన సమాజం ఉండవచ్చు. అధికార వికేంద్రీకరణ, పౌరులందరికీ ప్రాథమిక హక్కు అనే లక్షణాలు భారత సమాఖ్యకు జీవం పోస్తున్నాయి.

**భాష, మైనారిటీ హక్కులు**

భారత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులతోపాటూ మత, స్వేచ్ఛ హక్కుకు కూడా రాజ్యాంగ భద్రత కల్పించింది. రాజ్యాంగ పీఠిక కూడా భారత్‌ను లౌకిక రాజ్యంగా పేర్కొంటున్నది. మైనారిటీలకు సంబంధించి 1930లో భారత్ అనుసరించాల్సిన వైఖరికి బీజం పడింది. ఆనాటి నాయకులు ఈ విషయాన్ని ప్రస్ఫుటం చేస్తూ "అల్ప సంఖ్యాకవర్గాల వారిని అణగదొక్కినా, మెజారిటీ వర్గాల అభీష్టానికి అనుగుణంగా నడుచుకోవాలని ఒత్తిడితెచ్చే ప్రయత్నం చేసినా ఏ దేశంకూడా ఎక్కువకాలం స్థిరంగా మనజాలదు. అందువల్ల ఈ స్వేచ్ఛను మనం మైనారిటీలకు ఇవ్వాలనీ, వారిపై ఎటువంటి ఒత్తిడి తెచ్చినా, బలవంతం చేసినా సహించబోమని మనం స్పష్టం చేసితీరాలి." భారత దేశం లౌకిక రాజ్యం కావడానికి కారణం – ప్రజలుకానీ, వారి సంస్కృతి కానీ వారి ధర్మ ప్రవర్తన కానీ లౌకికం కనుక!

భారత్ మినహా మరే ఇతర లౌకిక దేశంలో మతపరమైన శెలవుదినాలు ఇంత సంఖ్యలో లేవు. మతభావనలను కానీ, మతపరమైన వేడుకలను కానీ భారత లౌకిక వాదం ఎప్పుడూ నిరుత్సాహపరచదు. అసలు భారత సామాజిక నిర్మాణమే మతంతో పెనవేసుకుని ఉంది. దేశంలో లౌకికవాదానికి అనుకూలంగా ప్రతికూలంగా ఎప్పుడూ వాద ప్రతివాదనలు వాడిగా వేడిగా జరుగుతూనే ఉన్నా, లౌకికవాదం దాని ప్రాధాన్యతను పోయేటట్లు చేయలేవు.

ప్రపంచీకరణలో కొన్ని అనుమానాలు, కొన్ని వాస్తవాలు సంస్కృతీ పరంగా ఆందోళన కలిగించినా స్థానికుల భాష, చరిత్ర, ఆధ్యాత్మిక ఆచారాలు మాయమవుతాయనిపించినా బయటి శక్తుల సాంస్కృతిక ప్రభావంతో భారతీయ సంస్కృతి మరింత బలపడింది. మొదటినుంచీ ఇప్పటివరకు అది ఇలాగే ఎప్పుడూ పునర్నిర్మాణం, పునరుత్తేజం, పునరుజ్జీవనం పొందుతూనే ఉంది.

*తరువాయి 33వ పేజీలో...*

# స్థానిక సంస్థల పరిపుష్టికి నీతి ఆయోగ్

సమాఖ్య అంటే ఒక బహుళస్థాయి ప్రభుత్వ వ్యవస్థ. వ్యయ బాధ్యతల వికేంద్రీకరణ, ఆర్థిక లక్ష్యాలు, అంతర ప్రభుత్వ బదిలీ ఏర్పాట్లతోపాటు సమాఖ్యలో అంతర్భాగమైన ఆర్థిక సంబంధాలన్నిటినీ సమాఖ్య విత్త విధానం పర్యవేక్షిస్తుంది. వివిధ స్థాయులలోని ప్రభుత్వాలకు వనరులు, బాధ్యతలను సమర్థంగా, ప్రభావవంతంగా సముచితరీతిన కేటాయించడం... తద్వారా సుస్థిర సమాఖ్య వ్యవస్థ దిశగా కృషి చేయడమే ఉత్తమ విత్త సమాఖ్య ధ్యేయం. వాస్తవానికి భారత సమాఖ్య కేంద్ర, రాష్ట్రాలతో కూడిన ద్వంద్వ వ్యవస్థ. అయితే... దీనికి పంచాయతీరాజ్ సంస్థలను మూడో అంచెగా చేరుస్తూ 73, 74వ రాజ్యాంగ సవరణలద్వారా భారత రాజ్యాంగంలో జోడించి మూడంచెల ప్రభుత్వ వ్యవస్థగా మార్చారు. ఈ మార్పు భారత సమాఖ్యను బహుళ ప్రజా ఆర్థికాంశంతో కూడిన బహుళ స్థాయి సమాఖ్య వ్యవస్థగా రూపుదిద్దింది. దీన్ని ఖరారు చేస్తూ అన్ని రాష్ట్రాలూ 1994లో సంబంధిత చట్టాలు చేయడంతో ఈ సవరణలకు రెండు దశాబ్దాలు పూర్తయ్యాయి. ఆర్థిక వికేంద్రీకరణ దిశగా ఇదో కీలక ముందడుగనేనడంలో సందేహం లేదు. దీనివల్ల అట్టడుగు స్థాయిలో స్థానిక ప్రజాస్వామ్య పాలన కృషిలో ప్రజా భాగస్వామ్యానికి వీలు కలిగింది. ఆర్థిక వికేంద్రీకరణ అంటే సాక్షాత్తూ స్థానిక ప్రభుత్వాల ఆర్థిక సాధికారతే. అయితే, రాజ్యాంగంలోని 243జి, 243డబ్ల్యూ నిబంధనలు నిర్దేశిస్తున్న ప్రకారం ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయమనే ప్రధాన కర్తవ్యాన్ని స్థానిక స్వపరిపాలన సంస్థలు నెరవేరుస్తున్నాయా? అన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇక రాజ్యాంగేతర సంస్థ ప్రణాళిక సంఘం రద్దయిపోయి 2015 జనవరి 1 నుంచి భారత జాతీయ పరివర్తన సంస్థ (NITI Aayog (National Institute for Transforming India) Aayog) ఉనికిలోకి వచ్చింది. మరి రాజ్యాంగ నిబంధన 243జడ్‌డి ప్రకారం సృష్టించిన జిల్లా ప్రణాళిక కమిటీకి ఏదైనా కొత్త లేదా నవీకరించిన పాత్ర ఉందేమో ఊహించగలమా? అలాగే బదిలీ ఏర్పాట్ల హేతుబద్ధీకరణకు అవసరమైన సంస్కరణలేమిటి? అన్నవి ఇప్పుడు తలెత్తిన ప్రశ్నలు. స్థానిక సంస్థలకు సంబంధించి ఇలాంటి అనేక సమాఖ్య విత్త సమస్యలపై సరికొత్త, నిశిత పరిశీలన అవసరం. ఎందుకంటే.. అనుచిత సమాధానాలకన్నా సముచిత ప్రశ్నలే ముఖ్యంగనుక!

దేశంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం నిబద్ధత, విశ్వాసం ప్రకటిస్తున్న "భారత సహకార సమాఖ్య" ప్రపంచంలోని సమాఖ్యలలో దేనికీ, ఏమాత్రం సమాంతరమైనది కాదు. ఉదాహరణకు... జర్మనీ లేదా దక్షిణాఫ్రికాలోని సమాఖ్య ప్రభుత్వాలు కీలక విధాన నిర్ణయాలు తీసుకుంటాయి. వివిధ స్థాయిలలోని ప్రభుత్వాలు వాటిని అమలుచేసే ప్రతినిధులుగా వ్యవహరిస్తాయి. అలాగే బ్రెజిల్‌లో మూడంచెల ప్రభుత్వాలు దేనికది స్వయంప్రతిపత్తి, సమాన స్థాయి కలిగి ఉండి, ఎగువనుంచి దిగువకు – దిగువనుంచి ఎగువకు తమ విధానాలను సమన్వయం చేసుకుంటాయి. అదేవిధంగా వివిధ స్థాయిల ప్రభుత్వాలు సమాన భాగస్వాములుగా బాధ్యతలను పంచుకోవడంతోపాటు పరస్పర మార్పిడి చేసుకునే "ఏకశిల నమూనా" సహకార సమాఖ్యలూ ఉన్నాయి. అయితే, భారత సహకార సమాఖ్య రూపం వీటిలో దేనినీ పోలి ఉండదు. భారతదేశంలో వివిధ స్థాయిల ప్రభుత్వాలు సమాన భాగస్వాములుగా పరిగణించబడవు. వాస్తవానికి భారత సమాఖ్య స్వరూపమే కేంద్ర పక్షపాత

---

**ఎం.ఎ. ఊమెన్,** గౌరవ ఆచార్యుడు, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్, తిరువనంతపురం. e-mail : maoommen09@gmail.com

నిర్మితం. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల స్థాయిలలో వనరులు, బాధ్యతల విషయంలో ఎగువనుంచి దిగువకు చెప్పలేనంత అసమతౌల్యం స్పష్టంగా కనిపిస్తుంది. బహుళ అంచెల (మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ, పురపాలికలు, కార్పొరేషన్లతోపాటు కేంద్ర-రాష్ట్ర) సమాఖ్య తత్వం ఫలితంగా సమస్య మరింత గందరగోళానికి దారితీస్తోంది. అంతేకాకుండా విభిన్న లక్ష్యాల సాధనకు ఉద్దేశించిన బహుళమార్గ బదిలీ ఏర్పాట్లు నేటికీ సజీవంగా ఉండటం కూడా అయోమయానికి కారణమవుతున్న అంశమే.

**అట్టడుగుస్థాయికి నిర్ణయాధికారం సూత్రం... భారత సహకార సమాఖ్య తత్వం**

ఆచరణీయ, సచేతన విత్త సమాఖ్యకు రూపమివ్వాలంటే విధులు, బాధ్యతలు, వివిధ స్థాయిలలో ప్రభుత్వ నియంత్రణ పాత్ర తదితరాల విభజన అత్యంత ముఖ్యమైన నియమం. దీనిపై మనం రెండు కీలక ప్రశ్నలు వేసుకుందాం:- ఎవరు, ఏంచేయాలి? పన్నులు ఎవరు, ఎక్కడ, ఎలా వేయాలి? ఒక్కసారి వెనక్కు తిరిగి చూసుకుంటే దేశం ఎన్నడూ ఈ ప్రశ్నలు వేసుకోలేదని, అథవా తనకు తాను సంధించుకున్నా సంతృప్తికర సమాధానం ఇచ్చుకోలేదని అర్థం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. వ్యయ బాధ్యతలు, ఆదాయ వనరుల వృద్ధి కార్యక్రమాలు, నియంత్రణ విధులు తదితరాల విభజనకు సంబంధించి... అట్టడుగు స్థాయినుంచి నిర్ణయాధికారమే అతి సరళమైన, అత్యంత సముచితమైన సూత్రం. ఇంతకూ ఇదేం చెబుతుందంటే:- ఒక నిర్దిష్ట స్థాయిలో ఉత్తమంగా (కనిష్ఠ కార్యాచరణ, సమన్వయ వ్యయంతో) చేయగలిగినదేదో ఆ స్థాయిలోనే చేయాలి తప్ప అంతకన్నా ఉన్నత స్థాయిలో చేయరాదు. మరో విధంగా చెబితే... ప్రతి ఉన్నత స్థాయిలోని ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యాచరణకు కనీస ఆమోదయోగ్యత ఉండాలి. వేదకాలంలో కనిపించే పంచాయతీ వ్యవస్థ ఎంతో ఉదాత్తమైనదని ఉదాహరించడానికి చాలామంది ఉత్సాహపడతారు. కానీ, స్థానిక స్థాయిలో "చిన్న గణతంత్రాల" సృష్టిద్వారా స్థానిక స్వపరిపాలన వ్యవస్థలుగా వాటిని రూపొందించే సాహసం చేసింది బ్రిటిష్ పాలననాటి వలస ప్రభుత్వమేనని చెప్పాలి. ఆనాడు "భారత ప్రభుత్వ చట్టం-1935"తోపాటు రాష్ట్రీయ స్వయం ప్రతిపత్తిని వలస ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గ్రామ పంచాయతీలు, పురపాలికల స్థాయిలో ప్రజాస్వామ్యీకరణ ప్రక్రియను ముందుకు తీసుకుపోవడంలో బహుళ అంచెల సృష్టికి ఆ చర్య దోహదపడింది. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి సైద్ధాంతిక కేంద్రంగా నిలిచింది గ్రామ పంచాయతీలేనన్నది మనకు తెలిసిన విషయమే. భారత దేశ ఉజ్వల భవితకు "గ్రామ స్వరాజ్యం" (గ్రామీణ స్థాయి స్వయం పాలన)లో సామాజిక జీవన విధానమే అంతః సూత్రమని ప్రకటించి జాతిపిత మహాత్మాగాంధీ ఆనాడే తన దార్శనికతను ప్రదర్శించారు. కానీ, భారత రాజ్యాంగంలో 40వ నిబంధన కింద మాత్రమే గ్రామ పంచాయతీలను ప్రస్తావించి, స్వయం పరిపాలన విభాగాల సృష్టి గురించి వివరించారు. ఫలితంగా అది రాజ్యాంగంలో తప్పనిసరిగా అమలు చేయాల్సిన అంతర్భాగం కాలేకపోయింది. బ్రిటిష్ పాలన కాలంలో 1884నాటి లార్డ్ రిప్పన్ విప్లవం సూచించిన స్థానిక స్వయం పరిపాలన భావనను రాజ్యాంగం ఏ మాత్రం ఆమోదించ లేదు. ఈ చారిత్రక లోపాన్ని సరిదిద్ది, స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ హోదా ఇవ్వటానికి 73, 74 రాజ్యాంగ సవరణలు అవసరమయ్యాయి.

భారత రాజ్యాంగంలో కేంద్ర రాష్ట్రాల విధులు, పన్నుల అధికారాలు "కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి" అంటూ మూడు వేర్వేరు జాబితాలుగా (షెడ్యూల్ 7కింద) కనిపిస్తాయి. వీటిలో మొదటి కేంద్రానికి, రెండోది రాష్ట్రాలకు, మూడోది రెండంచెల ప్రభుత్వాల సంయుక్త పరిధికి సంబంధించింది. భారత ప్రభుత్వ చట్టం-1935నే ఎక్కువగా అనుసరించిన రాజ్యాంగ నిర్మాతలు "అట్టడుగు స్థాయికి నిర్ణయాధికారం" సూత్రాన్ని వర్తింపజేయడంకన్నా తాత్కాలిక చారిత్రక ఏర్పాట్ల విధానానికే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో 73, 74 రాజ్యాంగ సవరణలు దేశంలోని మూడంచెల ప్రభుత్వాల విధులు, ఆర్థిక పరిధుల పునః పరిశీలనకు, తద్వారా మరింత హేతుబద్ధ ప్రజా ఆర్థిక విధానానికి విస్తృత అవకాశమిచ్చాయి. కానీ, ఆ దిశగా కృషి సాగకపోగా, పంచాయతీరాజ్ సంస్థల కోసం షెడ్యూల్-11, పట్టణ స్థానిక సంస్థల కోసం షెడ్యూల్-12 పేరిట మరో రెండు జాబితాలను ఈ సవరణలు అదనంగా చేర్చాయి. ఉమ్మడి, రాష్ట్ర జాబితాల నుంచి కొన్ని అంశాలను వేరుపరచి ఈ రెండు షెడ్యూళ్ల కింద చేర్చి, స్థానిక స్వపరిపాలన సంస్థల పరిధిని అందరి జోక్యానికీ అవకాశమిచ్చేలా విస్తృతం చేశారు. దీంతోపాటు స్థానిక ప్రభుత్వాల ఆర్థిక పరిధికి అరకొర నిర్వచనం ఇచ్చారు.

కేరళ రాష్ట్ర ప్రభుత్వం 73, 74 రాజ్యాంగ సవరణలను నిశితంగా పరిశీలించి వాటి అమలులో ఎదురయ్యే ప్రతికూలతలను గుర్తించింది. ఆ మేరకు షెడ్యూల్-11, 12లలో పేర్కొన్న అంశాలను కార్యాచరణ, ఉప కార్యాచరణగా విభజించి ఆయా సంస్థల నిరాకార, గందరగోళ పాత్రలకు స్పష్టతనిచ్చే ప్రయత్నం చేసింది. కొంత ఆలస్యమైనప్పటికీ 2004లో ఏర్పాటైన పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఈ రుగ్మతను గుర్తించి రాష్ట్రాల స్థాయిలో కార్యాచరణకు స్పష్టమైన రూపమిచ్చేందుకు రంగంలో దిగింది. అసలు పట్టించుకోకపోవడం కన్నా ఆలస్యంగానైనా ఈ చొరవ కనిపించడం నయమే. విధులు-నిధులు, అధికారాలు-బాధ్యతలను విభజించిన తర్వాత వాటి అమలుకు విస్పష్ట నిర్దేశకాలు లేనిదే వికేంద్రీకరణలో ముందడుగు అసాధ్యం. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రియులకు చిరాకెత్తించే, కొన్ని సందర్భాల్లో వారిని వ్యతిరేకించే మరో అంశాన్ని ప్రస్తావిస్తున్నాను. రాష్ట్ర జాబితాలో 5వ నంబరు కింద ఉండే ఈ అంశం చెప్పేదేమిటంటే...

స్థానిక ప్రభుత్వమనగా... పురపాలికల ఏర్పాటు-అధికారాలు, స్థానిక స్వపరిపాలన లేదా గ్రామ పరిపాలన కోసం అభివృద్ధి ట్రస్టులు, జిల్లా బోర్డులు, గనుల నిర్ణాయక సంస్థలు, ఇతర స్థానిక సంస్థలు భారత రాజ్యాంగం, షెడ్యూల్-7, జాబితా-2, రాష్ట్ర జాబితా. ఈ పరిస్థితుల్లో కేంద్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం సుపరిపాలన (అంటే...

హేతుబద్ధ పరిపాలన)కు ప్రతినబూనింది గనుక పైన పేర్కొన్న అంశాన్ని పూర్తిగా తొలగించాలి. ఆపైన షెడ్యూల్-11, 12లకు భిన్నమైన రీతిలో స్థానిక సంస్థల కార్యకలాపాలను స్పష్టంగా నిర్దేశిస్తూ కొత్త జాబితా రూపకల్పనకు కృషిచేయాలి.

**సమాఖ్య కూర్పులో నీతి ఆయోగ్... వివాదాంశాలు**

ఆరున్నర దశాబ్దాల కిందట మొలకెత్తి వటవృక్షంలా ఊడలుదిగిన ప్రణాళిక సంఘానికి ఇటీవలే కాలం చెల్లింది. ఈ మహా వ్యవస్థ క్షేత్రస్థాయి అవగాహన లేకుండానే కీలక విధానాలపై సలహాలిస్తూ వచ్చింది. అయినా ఆ క్రమంలో కొన్ని జాతీయ ప్రాధాన్యాంశాలకు సంబంధించి అది చేసిన సేవలను గుర్తించడం ఈ సందర్భంగా అవసరం. సంస్కరణ, పునర్ వ్యవస్థీకరణ ఏదైనా కసరత్తు అక్కడినుంచే మొదలుకావాలి. మొదటిది... విస్తృత సమీక్షలు, అధ్యయనాల ఆధారంగా ఆర్థికాభివృద్ధి సాధన కోసం పంచవర్ష ప్రణాళికలను రూపొందించింది. దేశ ఆర్థిక వ్యవస్థకోసం, జాతి ప్రయోజనాల కోసం స్థూల ఆర్థిక లక్ష్యాలు, వ్యూహాలను రచించింది. ఇప్పుడిక రాబోయే రోజుల్లో ఈ కసరత్తు ఏ రీతిలో సాగాలన్నది కొత్త వ్యవస్థ నీతి ఆయోగ్ నిర్ణయించాల్సి ఉంది. రెండోది... భారత రాజ్యాంగం ప్రకారం గణతంత్ర సమాఖ్య ప్రారంభంతోపాటే నిధి వితరణ విధి ప్రధానంగా ప్రణాళిక సంఘం కూడా సమాంతరంగా శ్రీకారం చుట్టుకుంది. కేంద్ర, రాష్ట్రాల రాబడి-వ్యయాలు, బాధ్యతల మధ్య పైనుంచి కిందివరకు అసమతౌల్యం ఉన్నందువల్లే రాజ్యాంగంలోని 280వ నిబంధన ప్రకారం కేంద్ర ఆర్థిక సంఘాన్ని (UFC) ఏర్పరచాల్సి వచ్చింది. వనరుల (ఆర్థిక, భౌతిక, సహజ) వితరణలో భారీ వ్యత్యాసాలు, సాధించిన అభివృద్ధి, సాధించాల్సిన ప్రగతి, వెనుకబాటుతనం, పర్యావరణ అసమతౌల్యం ఇత్యాది సమాంతర అవరోధాలను సరిదిద్దాల్సిన కర్తవ్యం ఇందుకు దారితీసింది. అసాధారణ పరిస్థితుల్లో ప్రజా ప్రయోజనార్థం నిధులిచ్చేందుకు వీలు కల్పించే రాజ్యాంగంలోని సంగ్రహ నిబంధన 282 నిబంధన నుంచి తన నిధి వితరణ విధిని ప్రణాళిక సంఘం రూపొందించుకుంది. ఇది రాజ్యాంగపరంగా అసంబద్ధ చర్యేననడంలో సందేహం లేదు. తొలుత సాధారణంగానే ఈ సూత్రబద్ధ వనరుల కేటాయింపు ప్రక్రియ 1969 నుంచి మొదలైంది. దీనికి ప్రణాళిక సంఘం అప్పటి ఉపాధ్యక్షుడు డి.ఆర్.గాడ్గిల్ పేరిట “గాడ్గిల్ ఫార్ములా”గా నామకరణం చేశారు. ఆ తర్వాత పలుమార్లు దీనికి మార్పుచేర్పులు చేసినా, గణనీయ విచక్షణాధికారాన్ని మాత్రం వదిలేయడం సహజంగానే రాష్ట్రాల నుంచి అనేకసార్లు తీవ్ర నిరసనలకు దారితీసింది. ఇక రాష్ట్రస్థాయి, ఉప రాష్ట్ర స్థాయిలలో అన్నిరకాల అసమతౌల్యాలను సరిదిద్దే కృషిలో భాగంగా 73, 73 రాజ్యాంగ సవరణల తర్వాత “243ఐ, 243వై” నిబంధనలు చేర్చడంద్వారా కేంద్ర ఆర్థిక సంఘం తరహాలోనే రాష్ట్ర ఆర్థిక సంఘా (SFC)లను సృష్టించారు. ఇక్కడొక ముఖ్యమైన అంశాన్ని గుర్తించాల్సి ఉంది. అదేమిటంటే... 73, 74 రాజ్యాంగ సవరణలు రాజ్యాంగంలోని 280 నిబంధన సవరణకు దోహదపడ్డాయి. ఈ సవరణ వల్ల పంచాయతీలకు, పురపాలికలకు రాష్ట్ర ఆర్థిక సంఘాల సిఫారసుల ఆధారంగా నిధులు సర్దుబాటు చేసే అధికారాన్ని కేంద్ర ఆర్థిక సంఘానికి కట్టబెట్టే వీలు కలిగింది. భారత సమాఖ్య విత్త విధానంలో ఈ సహజ సంబంధం చాలా స్పష్టమేనదేగాక, పునర్ నిర్మాణ ప్రక్రియలో ఎంత మాత్రం విస్మరించరానిది కూడా. మూడోది... ప్రధాన విధాన నిర్ణయాలు, పథకాల మూల్యాంకనంలో ప్రణాళిక సంఘం కీలక పాత్ర పోషించింది. నీతి ఆయోగ్ కేవలం మేధో నిలయంగా ఉండేట్లయితే ఈ విధి నిర్వహణకు నాణ్యమైన పరిశోధన, అధ్యయనం దన్ను కావాల్సి ఉంటుంది తప్ప ఇదొక్కటే కసరత్తు కారాదు.

**దిగువనుంచి ఎగువకు ప్రణాళికల దిశగా...**

నీతి ఆయోగ్ నమూనా ఇంకా సిద్ధంకాకపోయినా ఈ కొత్త వితరణ వ్యవస్థ భారత్‌లో దిగువనుంచి ఎగువకు ప్రణాళిక అవసరాన్ని గుర్తిస్తుందన్న సంకేతాలు వస్తున్నాయి. రాజ్యాంగంలోని 243G, 243W, 243ZD, 243ZE నిబంధనలు ఈ రకమైన ప్రణాళిక విధానాన్ని తప్పనిసరిగా ప్రారంభించాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి. వీటిలో 243G, 243W నిర్దేశిస్తున్న ప్రకారం గ్రామీణ, పట్టణ స్థానిక ప్రభుత్వాలకు కొన్ని “అధికారాలు, నియంత్రణలు, బాధ్యతలు కట్టబెట్టడం అవసరం. “స్వయంపాలన సంస్థలుగా పనిచేసేలా ‘‘ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం’’ కోసం ప్రణాళికలు రూపొందించేలా”, ప్రతిపాదిత పథకాలను అమలు చేసేవిధంగా ఈ అధికారాలు ఉండాలి. అలాగే జిల్లాల కోసం ‘జిల్లా ప్రణాళిక కమిటీ’ (DPC)లు ఉండాలని 243ZD, నగరాలకు నగర ప్రణాళిక కమిటీలు ఏర్పాటు చేయడాన్ని 243ZE రాష్ట్రాలకు తప్పనిసరి చేస్తున్నాయి. జిల్లాలోని పంచాయతీలు, పురపాలికలు తయారుచేసే ప్రణాళికలను ‘ఏకీకరించి జిల్లా మొత్తానికి ముసాయిదా అభివృద్ధి ప్రణాళిక రూపొందించడం’ జిల్లా ప్రణాళిక కమిటీ కర్తవ్యం. అంతేకాకుండా ముసాయిదాలో భాగంగా సహజ వనరుల సమర్థ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఏకీకృత ప్రాదేశిక ప్రణాళికకు రూపమివ్వాలి. ఇది ముసాయిదాయే కాబట్టి రాష్ట్రస్థాయిలోనేగాక, స్థానిక సంస్థల స్థాయిలోనూ సముచిత విధానాల ఎంపికతోపాటు వ్యవస్థాగత, విధానపరమైన చర్యలద్వారా దీని కార్యాచరణ ప్రామాణికతకు హామీ ఇవ్వాలి.

దేశంలోని 2.5 లక్షల పంచాయతీరాజ్, 3,842 పట్టణ స్థానిక స్వపరిపాలన సంస్థల పరిధిలో 30 లక్షల మంది ప్రజా ప్రతినిధులున్నారు. ప్రపంచంలో ఇటువంటి విశిష్ట ప్రజాస్వామ్య పునాది మరే దేశానికీ లేదంటే అతిశయోక్తి కాదు. ఈ అద్భుత సామర్థ్యాన్ని అందివచ్చిన విశేషావకాశంగా పరిగణించాలి. తదనుగుణంగా దిగువనుంచి ఎగువకు భారీ ప్రజాస్వామ్య ప్రణాళిక కసరత్తు చేసి, దాన్నొక జాతీయ లక్ష్యంగా స్వీకరించాలి. ‘దిగువనుంచి ఎగువ ప్రణాళిక’ విధానం గ్రామసభలు, డీపీసీలు, ఎస్ఎఫ్‌సీలు వంటి ప్రజా భాగస్వామ్య వేదికల సృష్టికి దోహదపడింది. ఈ విధానాన్ని జనరంజక లక్ష్యం దిశగా నడిపే నిర్దేశిత

చిత్రంగా పరిగణించాలి. 'మనసుంటే మార్గం ఉంటుంది' అన్నట్లు రాజకీయ సంకల్పం అంటూ ఉంటే స్థానిక ప్రజాస్వామ్యానికి బాటలు వేయవచ్చని సందిగ్ధానికి తావులేని రీతిలో కేరళ రాష్ట్రం ఆచరించి చూపింది. దిగువనుంచి ఎగువకు ప్రణాళిక కసరత్తులో ప్రజలను భాగస్వాములను చేసే ప్రక్రియకు కేరళలో మొదట ప్రచార కార్యక్రమం రూపంలో శ్రీకారం చుట్టారు. దీనికి సమాంతరంగా నిపుణుల బృందంతో ఏర్పాటైన సేన్ కమిటీ అధ్యయనం కూడా సాగింది. ఆ తర్వాత ఆ కమిటీ సిఫారసులకు అనుగుణంగా ఈ ప్రణాళిక విధానం వ్యవస్థీకృతమైంది. గ్రామసభలలో వ్యక్తమైన ప్రజావసరాలను గుర్తించి, అంచనా వేయడంతోపాటు డీపీసీల నుంచి తుది పాలన అనుమతుల దాకా భాగస్వామ్య ప్రణాళిక ప్రక్రియను బహుళ స్థాయి కసరత్తుగా కేరళ రూపొందించింది. అన్ని గ్రామ పంచాయతీలు, పురపాలికలు తమతమ అభివృద్ధి నివేదికలను తయారుచేసి, ముద్రించడమన్నది స్వల్ప విజయమేమీ కాదు. అభివృద్ధి సదస్సులలో చర్చించిన మేరకు ప్రతి ప్రాంతానికి సంబంధించిన వనరుల జాబితాతోపాటు దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను ఆ నివేదికలలో పొందుపరిచారు. రంగాలవారీ కార్యాచరణ దళాలను ఏర్పాటు చేసి పథకాల రూపకల్పన బాధ్యతలను అప్పగించారు. తర్వాతి కాలంలో ఈ దళాలకు 'కార్యాచరణ బృందాలు'గా నామకరణం చేసి, ప్రతి స్థానిక సంస్థలో 10 నుంచి 12 బృందాలు పనిచేసేలా చూశారు. ప్రతి పంచాయతీ స్థాయిలో గ్రామసభల నిర్వహణద్వారా వార్డులవారీ అభివృద్ధిపై చర్చకు ఆస్కారం ఏర్పడింది. దీన్ని పంచాయతీలు, పురపాలికలు... ఇలా దిగువ నుంచి ఎగువకు తీసుకెళ్లడమే ఈ ప్రక్రియ ప్రధానోద్దేశమని ఇద్దరు నిపుణులు Isaac and Franke స్పష్టం చేశారు. ఈ విధంగా 'ప్రజా ప్రణాళిక కార్యక్రమం' కింద గ్రామసభల సభ్యులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వోద్యోగులు, స్థానిక నిపుణులు వగైరా... 5 లక్షల మంది ఈ అభివృద్ధి సదస్సులలో పాలుపంచుకున్నారు వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్య-పరిష్కారాలపై చర్చాపూర్వక భాగస్వామ్య కసరత్తుకుగల శక్తిని ఈ ప్రక్రియ నొక్కిచెప్పింది. కొన్ని దృష్టాంతాల ఆధారంగా అన్ని అభివృద్ధి సదస్సులూ నూరుశాతం విజయవంతం అయ్యాయనిగానీ, వికేంద్రీకృత ప్రణాళిక పద్ధతిలో లోటుపాట్లు లేవనిగానీ చెప్పలేం. అయినప్పటికీ దీన్ని గురించి చర్చించుకునేలా ఈ ప్రక్రియ పూర్తిగా వ్యవస్థీకృతం కావడమే దాని గొప్పదనం. ఈ ప్రణాళిక కార్యక్రమం ప్రచార రూపంలో ఉన్న తొలినాళ్లలో అభివృద్ధి సదస్సుల సమీక్షను రాష్ట్ర ప్రణాళిక సంస్థ మాతృభాష మలయాళంలో ప్రజలకు అందుబాటులో ఉంచింది. ఆ విధంగా ప్రజల కోసం ప్రజా ప్రణాళిక రూపకల్పనలో వారి భాగస్వామ్యానికి ఉత్తేజమిచ్చింది. జిల్లా ప్రణాళిక పద్ధతి అనుసరణలోనూ కేరళ ప్రభుత్వ విధాన చరిత్రలో ఓ అధ్యాయం ఉంది. ఫలవంతమైన కొల్లం జిల్లా ప్రణాళిక పత్రాలే దానికి సజీవ ఉదాహరణ. దిగువనుంచి ఎగువకు ప్రణాళిక విధానంమీద కేంద్రంలోని కొత్త ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించేట్లయితే కొల్లం జిల్లా పత్రాలు అద్భుత మార్గదర్శకం చేయగలవు. ఇదొక్కటే కాదు... ఈ ప్రణాళికలో ఆదర్శంగా తీసుకోదగిన రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ కూడా ఒకటి. బ్రిటన్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని "డిపార్ట్‌మెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్" (DFID) ఆర్థిక సహకారంతో 2006-07లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన కొన్ని పంచాయతీల్లో దిగువనుంచి ఎగువకు ప్రణాళిక విధానాన్ని అమలు చేసింది.

ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం దిశగా పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థలు ప్రణాళికలు రూపొందించాలన్న రాజ్యాంగ కర్తవ్య ఆచరణకు ప్రాముఖ్యం ఉంది. ఈ రకమైన ప్రణాళిక విధానమే సంపూర్ణమని, శాఖల స్థాయి భావనల స్వీకరణ అమలు సరైన మార్గం కాదని చెప్పలేం. శాఖీయ విధానం కచ్చితంగా భారత్‌కు శాపమే. అయితే, దిగువనుంచి ఎగువకు ప్రణాళిక విధానాన్ని ప్రభావవంతంగా అమలు చేసినా, పంచాయతీలకు కేవలం పథకాలకు సంబంధించిన నిధులు మాత్రమే అందుబాటులో ఉంటే ఆ విధానానికి అర్థం ఉండదు. కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో గొప్పగా చాటుకున్న వికేంద్రీకరణే ఇందుకు నిదర్శనం. ఇక్కడ జరిగిందంతా పథకాలవారీ బదిలీ ఏర్పాటు మాత్రమే. కానీ, స్థానిక ప్రభుత్వాలకు తగినన్ని ఉమ్మడి నిధుల ప్రవాహం, దాంతోపాటు ప్రణాళిక, ప్రాధాన్యాలపై స్వేచ్ఛ అత్యావశ్యకం.

ఈ పరిస్థితుల్లో దేశవ్యాప్త స్థితిగతులపై స్థాయీ నివేదిక దిశగా తక్షణమే నీతి ఆయోగ్ ఓ అధ్యయనం ప్రారంభించవచ్చు. ఇందులో భాగంగా ప్రణాళిక సంఘం కృషిని, 2008లో తయారుచేసిన సమగ్ర ప్రణాళిక కరదీపికను చర్చనీయాంశం చేయవచ్చు. అటుపైన స్థానిక తారతమ్యాలకు స్థానం కల్పిస్తూ ఒక చట్టం రూపకల్పనకు కృషి చేయవచ్చు. దేశంలోని 640 జిల్లాలు దూరదృష్టి ప్రాతిపదికగా మధ్యకాలిక లక్ష్యాలతో జిల్లాస్థాయి వార్షిక ప్రణాళికలను రూపొందించాలి. అలా జరిగినప్పుడు భిన్నత్వంలో ఏకత్వం భావనను అత్యుత్తమ రీతిలో ప్రకటించినట్లు కాగలదు. భౌగోళిక స్థానం ఆధారంగా స్థానిక ప్రభుత్వాల స్థాయిలో భూసారం, భూగర్భ జలమట్టం, పంటలు, నదీక్షేత్రం, పరీవాహక ప్రాంతం తదితర భౌతిక సమాచారం సేకరణలో భారత్ గణనీయ పురోగతి సాధించింది. అందువల్ల శాస్త్రీయ ప్రణాళికల రూపకల్పన పగటి కల ఎంతమాత్రం కాబోదు. జనాభా లెక్కలను, సరళమైన గృహాలవారీ సామాజికార్థిక గణాంకాలను (స్థానిక ఉపాధ్యాయులను నియోగించి లేదా తాత్కాలిక అధ్యయనంతో సేకరించవచ్చు) వినియోగించుకుని గృహాలస్థాయి సమాచారాన్ని తయారు చేయవచ్చు. దాన్ని దిగువనుంచి ప్రణాళికకు తగురీతిలో జోడించవచ్చు. అయితే, జిల్లా ప్రణాళిక కమిటీల ప్రస్తుత పనితీరు చూస్తే రాష్ట్రస్థాయికి దిగువన ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం అందించగల రాజకీయ, చట్టపరమైన, సాంకేతిక సాధికారత వాటికి ఉందా అన్నదే అసలైన ప్రశ్న. నీతి ఆయోగ్ ఈ అంశంపై దృష్టి సారించి తన కసరత్తు చేపట్టవచ్చు.

**బదిలీ ఏర్పాట్ల హేతుబద్ధీకరణ**

ఆర్థిక లక్ష్యాలు, బదిలీలకు హేతుబద్ధ, సమర్థ, సమధర్మ ప్రాతిపదిక ఉండటమన్నది ఉత్తమ సహకార రాజ్యాంగ లక్షణం. భారత విత్త సమాఖ్యలోని లోపమల్లా భిన్న లక్ష్యాలు, పరిమితులతో కూడిన బహుళ వాహకాలుండటమే. పర్యవసానంగా ప్రాథమ్యాల్లో వైరుధ్యం చోటుచేసుకుని, అస్పష్ట ఫలితాలకు దారితీసింది. ప్రణాళిక సంఘానికి కేటాయింపు విధులను రద్దు చేసినంతమాత్రాన సమస్యకు పరిష్కారం లభించదు. బడ్జెట్‌పరంగా చూస్తే కేంద్ర ప్రాయోజిత పథకాల స్థూల వాటా నిరంతరం పెరుగుతోంది. బి.కె.చతుర్వేది కమిటీ సిఫారసుల (2011)కు అనుగుణంగా ఆ పథకాల సంఖ్యను తగ్గించినా వాటి ఉనికి నేటికీ బలంగానే కనిపిస్తోంది. వీటి పరిష్కారం, సముచిత బదిలీ ఏర్పాట్లలో వాటిని ఆచరణీయ అంతర్భాగం చేయడమన్నది దేశంలో మరింత హేతుబద్ధ, సమధర్మ బదిలీ వ్యవస్థను ఏర్పరచటంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. కేంద్ర పథకాల అమలులో రాష్ట్రాల వాటా అన్నది వాటి ప్రాథమ్యాలను చిందరవందర చేస్తూ చికాకు పెడుతోంది. అంతేకాకుండా ఆరోగ్యం, విద్య, సామాజికోన్నతిపరంగా ఉన్నతస్థాయిలో ఉన్న కేరళ వంటి రాష్ట్రాలతో వెనుకబడిన ఒడిషా, జార్ఖండ్ ప్రాంతాలను అఖిలభారత పరిమితుల చట్రంలో ఒకే గాటన కట్టడం ఒక విపరిణామం. అన్నిటికీ మించి పథకాలను ఏకపక్షంగా ప్రకటించేయడం (ఇలాంటి ప్రతి ప్రకటనా సహకార సమాఖ్య నిర్మాణంపై ఓ క్షిపణి ప్రయోగంలాంటిదే), వాటిని రాష్ట్రాలమీద రుద్దడం అతిపెద్ద సమస్య. ఈ సమస్యలన్నిటినీ ఎలా పరిష్కరిస్తారన్నదే ప్రధానం.

ప్రపంచం మొత్తంమీద కేంద్రీకృత ఆర్థిక వ్యవహారాలు నడిచే దేశం భారత్. మన దేశంతో పోలిస్తే చివరకు ఏకీకృత ప్రభుత్వం ఉన్న కమ్యూనిస్టు దేశం చైనాలో కూడా విస్తృత వికేంద్రీకరణ కనిపిస్తుంది. చారిత్రక వారసత్వ బదిలీ ఏర్పాట్లనుబట్టి చూస్తే దేశంలో ఎగువనుంచి దిగువకు, సమాంతరంగా నెలకొన్న అసమతౌల్యాన్ని ప్రగతిశీలంగా పరిష్కరించే భారాన్ని కేంద్ర ఆర్థిక సంఘం భుజాలపైన మాత్రమే మోపడం సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది. ఏదిఏమైనా ఇన్నేళ్లుగా దేశం ఏకముఖ ప్రగతిపథంలో పయనిస్తున్నదా? భిన్నమార్గాలు పట్టిందా అన్న అంశాన్ని మూలంనుంచీ మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా అధ్యయనం ప్రారంభించే బాధ్యత నీతి ఆయోగ్ కొత్త ఉపాధ్యక్షుడుగా నియమితులైన అరవింద్ పనగడియాపైనే ఉంది. మేధోవర్గాలు సంభావ్యతలపై ఆధారపడి పనిచేయవన్నది వాస్తవం. స్వాతంత్ర్యం సిద్ధించిన 68 ఏళ్ల తర్వాత కూడా దేశ ప్రధాని ఓ పెద్ద చీపురుపట్టుకుని స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా వీధులూడ్చాల్సి రావడం ఇన్నేళ్ల మన అధ్వాన అభివృద్ధి వ్యూహం సాగిన తీరును ఎండగట్టే అంశమే. ఏళ్ల తరబడి ఎవరి ప్రాథమ్యాలు ఈ దేశ గమ్యాన్ని నిర్దేశించాయన్న నిగూఢ సమస్యపై సమగ్ర పరిశీలన అవసరం. పంచాయతీలను బలోపేతం చేయాలన్న ప్రాథమిక సూత్రంలో భాగంగా – పౌరులు ఏ ప్రాంతంలో నివసిస్తున్నారన్నదానితో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికీ పారిశుధ్యం, తాగునీరు, పక్కా ఇల్లు, విద్యుత్, అనుసంధానం (రోడ్లు, ఇంటర్నెట్)వంటి మౌలిక సదుపాయాలు, ఇతర ప్రభుత్వ సేవలు తప్పక అందుబాటులో ఉండాలి. ఈ మేరకు 73, 74 రాజ్యాంగ సవరణల్లో నిర్దేశించిన ప్రతి అక్షరం అమలయ్యేలా తక్షణ శ్రద్ధ చూపడం ప్రస్తుత అవసరం. ప్రతి స్థానిక ప్రభుత్వం తన సొంత ఆదాయ వనరులను సంఘటితం చేసుకునే దిశగా ప్రోత్సహించడం చాలా ముఖ్యం. కానీ, మన దేశంలో పంజాబ్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలు ఆస్తిపన్నును రద్దు చేశాయి. ప్రపంచంలోని 80 శాతం దేశాల్లో స్థానిక ప్రభుత్వాలకు కీలక ఆదాయ వనరు ఇదే కావడం గమనార్హం. ఇలాంటి తిరోగమన చర్యలు తీవ్ర ఆందోళన కలిగించేవే. ఇవన్నీ ఎలా ఉన్నా స్థానిక ప్రభుత్వాల ఆర్థిక సామర్థ్యాన్ని పెంచే బదిలీ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేయడం కూడా ముఖ్యమే. తద్వారా తగు ఆదాయ ప్రణాళికతో దేశ రాజధాని ఢిల్లీవాసులతో సరిపోల్చదగిన విధంగా మారుమూల ప్రాంతాల గిరిజనులుసహా పౌరులందరికీ ప్రభుత్వ సేవలను అందించడానికి ప్రయత్నించాలి. పనితీరు ఆధారిత ప్రోత్సాహక నిధులివ్వాలన్న 13వ ఆర్థిక సంఘం సిఫారసు ఓ గొప్ప ముందడుగే. ఇది "సమానీకరణ" నిధి కాకపోయినప్పటికీ సామాన్యుల జీవన ప్రమాణాల మెరుగుకు దోహదపడుతుంది. అయితే, ఈ కృషిని ప్రగతిశీలంగా పర్యవేక్షించడం అవసరం. భారత్‌తో పోల్చితే కెనడా, ఆస్ట్రేలియా వంటి సమాఖ్య దేశాల్లో సమాంతర అసమతౌల్యం చాలా తక్కువ. ఎందుకంటే సమతౌల్య సాధనకు వీలుగా ఆ దేశాల్లో సమానీకరణ నిధులు మంజూరు చేస్తారు. నీతి ఆయోగ్‌తోపాటు రానున్న కాలంలో ఏర్పడబోయే కేంద్ర ఆర్థిక సంఘాలు ఈ అంశంపై కసరత్తును దృష్టిలో పెట్టుకోవడం అవశ్యం. సామాన్య పౌరుల మౌలిక అవసరాలు తీర్చకపోయినా "ఆర్థిక క్రమశిక్షణ–బడ్జెట్ నిర్వహణ చట్టా"నికి కట్టుబడి ఉన్న రాష్ట్రాలకు ప్రోత్సాహకాలివ్వడం సహేతుకం కాదుకదా... రాజ్యాంగ విరుద్ధం కూడా.

**సారాంశం**

భారత దేశం ఒక విశిష్ట సహకార సమాఖ్య. స్థానిక స్వపరిపాలన సంస్థలు ఇప్పుడు దేశంలో ఓ సమగ్ర భాగం మాత్రమే కాదు.. దిగువనుంచి ప్రణాళికల రూపకల్పనకు అసాధారణ సామర్థ్యం ఉన్నవే. నిర్దేశిత విధానాల ఎంపిక, మద్దతు చర్యలు చేపట్టడంద్వారా ప్రగతి ప్రణాళికలలో వాటిని సముచిత భాగం చేసుకోకపోతే లక్షిత పురోగమనం అసాధ్యం. ఆర్థిక సంస్కరణల ఒరవడిలో ఈ అంశం మరుగునపడే ప్రమాదం ఉంది. అందివచ్చిన సువర్ణావకాశానికి సరైన దిశను నిర్దేశించడం ప్రజాస్వామ్య ప్రభుత్వ కర్తవ్యం. బడుగు, బలహీనవర్గాలకు తగురీతిన ఇందులో ప్రాతినిధ్యం లభించినప్పుడు మాత్రమే సామాజిక సమ్మేళనమనేదానికి అర్థం ఉంటుంది. ఇదే విశిష్ట ధర్మం... స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే ఆ ధర్మ సాధన లక్ష్యం చేరడానికి ఉత్తమ మార్గం. ■

ప్రత్యేక వ్యాసం

# నూతన మార్కెట్లు అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు

రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం అమెరికా లోని బ్రెట్టన్ వుడ్స్ లో ఒక అంతర్జాతీయ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఒక ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ఆధారంగా ఇప్పుడు బహుళ ప్రచారంలో ఉన్న ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఆవిర్భవించాయి. అందుకే ఈ అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు బ్రెట్టన్ వుడ్స్ (బీడబ్ల్యుఐ) సంస్థలుగానూ పేరొందాయి. యుద్ధం సృష్టించిన విధ్వంసం నుంచి ఐరోపా పునర్నిర్మాణానికి అమెరికా నిధులను పంపే ఒక మార్గంగా, అదే ప్రధాన లక్ష్యంగా ప్రపంచ బ్యాంకు ఆవిర్భవించింది. అలాగే స్వర్ణ ఆధారిత ద్రవ్య విలువ విచ్ఛిత్తి అనంతరం 1930 లో సంభవించిన మహా సంక్షోభం సృష్టించిన భీతావహ పరిస్థితుల నుంచి ప్రపంచ ద్రవ్య విధానాన్ని స్థిరీకరించేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ(ఐ ఏక ఎఫ్ ) ఏర్పడింది.

అమెరికాబంగారం ఆధారిత చలామణి ద్రవ్య విలువను వదిలిన అనంతరం 1971నుంచి ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక అవసరాలను తీర్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టాయి. అప్పటికే, యూరప్ పునర్నిర్మాణం వేగంగా సాగింది. ప్రధాన రిజర్వు కరెన్సీ లు ఒక దానితో ఒకటిపోటీ పడడం మొదలైంది. ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలను తీవ్ర పెట్టు బడుల కొరత, వ్యవస్థాగత లోపాలు వెంటాడుతూ వచ్చాయి. అందులో మొదటిది, కరెంటు ఎకౌంటు లోటు, రెండవది సేవింగ్ లోటుతో ముడి పడిన ద్రవ్య లోటు. కరెంటు ఎకౌంటు లోటుతో ఆ దేశాల విదేశీ ద్రవ్యనిల్వలు అడుగంటాయి. దీనికి తోడు ఆయా దేశాల ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేయడంతో అవి ద్రవ్యలోటు ఊబిలో కూరుకు పోయాయి. ద్రవ్య లోటు తరచూ గీత దాటి కరెంటు ఎకౌంటు లోకి ప్రవేశించడంతో దానిపైనా ప్రభావం పడింది. ఈ జంట కొరతలు, జాతీయ ఆదాయం పైన పెట్టుబడులపైన, ప్రజల ఆదాయాలపైన ప్రభావం చూపాయి. ఒక్కముక్కలో చెప్పుకోవాలంటే ఒక దాని ప్రభావం మరొక ఒకదాని మీద ప్రసరించి అభివృద్ధికి అవరోధంగా మారాయి.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెట్టుబడులు పరిమితంగా మాత్రమే వస్తాయి. నష్ట భయం వెంటాడుతూ ఉండడం వల్ల పెట్టుబడి దారులు అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెట్టుబడులు పెట్టేందుకు అంతగా ముందుకురారు. ఈ పరిస్థితులలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆదాయ – పెట్టుబడి లోటును భర్తీ చేసుకునేందుకు ప్రపంచ బ్యాంకు నుంచి లేదా ఏడీబీ, ఏఐడీబీ, ఏఎఫ్డీబీ వంటి దాని అనుబంధ అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థలనుంచి సులభంగా ద్వైపాక్షిక, బహుముఖ సహాయంపై ఆధారపడతాయి. ఇది పైకి ఎంత సులభంగా కనిపిస్తుందో, లోపల అంతగా కట్టిపడేస్తుంది. ప్రపంచ బ్యాంకు మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సహాయం అందిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక అవసరాలు సాధారణంగా స్థానిక కరెన్సీ లోనే ఉన్నా, ప్రపంచ బ్యాంకు నగదు రూపంలో ఇచ్చే నిధులు మారక ద్రవ్య విలువతో కలిసి తడిసి మోపెడంత అయినా సరే, చెల్లింపు మిగులు (బీవోపీ)వ్యత్యాసాలను తగ్గించుకునేందుకు, ఈ దేశాలు దేశీయంగా రుణాలు సమకూర్చుకునేందుకన్నా ప్రపంచ బ్యాంకు దాని అనుబంధ సంస్థలనుంచి నిధులు సమకూర్చు కేనేందుకే మొగ్గు చూపుతు వచ్చాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పెట్టుబడుల ప్రవాహానికి ఒక్కసారిగా అడ్డు కట్టలు ఏర్పడే, అంటే పెట్టుబడులు ఆగిపోయే ప్రమాదం పొంచి ఉంటుంది. ఇలాంటిపరిస్థితులలో అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అత్యవసర బీవోపీ మద్దతుతో ఈ దేశాలను ఆదుకుంటుంది. 1991 గల్ఫ్ యుద్ధం అనంతరం మన దేశంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఒక్క సారిగా కుదేలై పోయాయి. కేవలం ఒక బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దీంతో అంతర్జాతీయంగా మన దేశం తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించగలదన్న విశ్వాసం సన్నగిల్లింది. దాంతో , చెల్లింపు మిగుళ్ళ (బీవోపీ) సంక్షోభం ఏర్పడింది. రూపాయి మారకపు విలువ పడిపోయింది. ఈ పరిస్థితులలో మన దేశం ఐఎంఎఫ్‌తో ఆర్థిక ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు ఐఎంఎఫ్ విధించిన కఠిన షరతులకు తలొగ్గింది. ఆర్థిక విధానాలను సమూలంగా మార్చుకుంటూ

**అలోక్‌షీల్,** ఐ.ఎ.ఎస్. అధికారి

సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేసేందుకు, అందుకు తగిన విధంగా ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మించేందుకు మన దేశం అంగీకరించింది.

ఆ సమయంలో, ఆర్థిక వ్యవహారాల శాఖ, విదేశీ ఆర్థిక సహాయ విభాగం (డీఈఏ) దృష్టంతా అత్యల్పంగా ఉన్నవిదేశీ మారక ద్రవ్య నిల్వలను ద్వైపాక్షిక, బహుముఖ మార్గాల ద్వారా ప్రోది చేసుకోవడం, ఉన్నవాటిని సక్రమంగా వినియోగించుకోవడం పైనే కేంద్రీకృతం అయింది. అలాగే, విదేశీ వాణిజ్య రుణాలను సాధ్యమైన మేరకు తగ్గించుకోవడం ద్వారా పరిమితంగా ఉన్న అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్‌లో ప్రవేశఅర్హతని పరిరక్షించుకోవడం పైనే కేంద్రీకృతం అయింది. ఇందుకోసంగా, ప్రత్యేకంగా విదేశీ మారక ద్రవ్య బడ్జెట్ రూపొందించి దాని ద్వారా విదేశీ మారక ద్రవ్య బడ్జెట్‌కు వినిమయానికి ప్రాధాన్యతాక్రమాన్ని నిర్దేశించారు. అదే విధంగా విదేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకునేందుకు విదేశీ మారక ద్రవ్య అవసరాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఆర్థిక వ్యవహారాల శాఖ, విదేశీ ఆర్థిక సహాయ విభాగం (డీఈఏ) లో పెట్రోలియం ఆయిల్ లూబ్రికంట్స్ (పీవోఎల్) విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

అదే విధంగా విదేశీ వాణిజ్య విభాగం దృష్టి కూడా విదేశీ మారక ద్రవ్యాన్ని అదాచేయడం పైనే కేంద్రీకృతం అయింది. ఈ మొత్తం వ్యవహారంలో అత్యంత కీలక భూమికను పోషించింది విదేశీ ఆర్థిక సహాయ విభాగంలోని మరో విభాగం ఫండ్ బ్యాంకు (ఎఫ్ బీ). ఇది ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, ఐఎంఎఫ్‌ల నుంచి నగదు రుణాలను సాధించేందుకు విశేషంగా కృషి చేసింది. అలాగే, అభివృద్ధి చెందిన దేశాల నుంచి వ్యక్తి గత స్థాయిలో ఆర్థిక సహాయం అందిచేందుకు ముందుకొచ్చిన అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ, ద్వైపాక్షిక సహాయ విభాగం ద్వారా కూడా నిధులు సమకూర్చు కునేందుకు, విదేశీ వాణిజ్య రుణాలను (ఈసిబీ) సమకూర్చుకునేందుకు అనుకూల విధానాలను రూపొందించడంలో ఏడీబీ ఎంతో కీలక పాత్రను పోషించింది. పెట్టుబడి మార్కెట్లు మూతపడిన నేపథ్యంలో విదేశీ పెట్టుబడులనేవే లేకుండా పోయాయి. ఇదిలా ఉంటే, 1991 బీవోపీ సంక్షోభం నేపథ్యంగా సరళీకృత ఆర్థిక విధానాలు, దేశీయ మార్కెట్ల లోకి విదేశీ పెట్టుబడులను అనుమతించడంతో విదేశీ మారక కొరత సమస్య తీరిపోయింది. మునుపటిలా ఇప్పుడది ఒక అపురూప వనరు ఎంత మాత్రం కాదు. ఎప్పుడైతే విదేశీ మారక ద్రవ్యం అపురూప హోదాను కోల్పోయిందో అప్పుడే, విదేశీ మారక ద్రవ్య ప్రత్యేక బడ్జెట్, పీవోఎల్ బడ్జెట్ చరిత్రలో కలిసి పోయాయి. లేదా చరిత్రగా మిగిలి పోయాయి. అదేవిధంగా, వాణిజ్య విభాగం వరల్డ్ ట్రేడ్ ఆర్గనై జేషన్ (డబ్ల్యుటీవో) తో సంప్రదింపులు జరపడంతో విదేశీ వాణిజ్య విభాగం కూడా ప్రాధాన్యతను కోల్పోయింది. విదేశీ వాణిజ్య రుణాల యాజమాన్యం, నిర్వహణ బాధ్యతలను కేంద్రీయ బ్యాంకు ( రిజర్వు బ్యాంకు)కు బదలాయించారు. అయితే, ద్వైపాక్షిక, బహుముఖ విభాగాలుగా మాత్రం అవి ఇంకా కొనసాగుతున్నాయి. అయితే, అవి కూడా గత వైభవాన్ని కోల్పోయాయి. ఇప్పుడు మారిన కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అవి కూడా మారవలసిన ఆవసరం ఏర్పడింది.

ఈ మార్పులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం ఎమర్జింగ్ మార్కెట్స్ గా పిలవ బడుతున్న అభివృద్ధి చెందుతున్న దేశాలు విదేశీ పెట్టుబడులకు స్వాగతం పలుకుతూ ఆర్థిక వ్యవస్థ తలుపులు బార్లా తీయడం, తమ అభివృద్ధికి విదేశీ డిమాండ్ ను చోదక శక్తిగామలుచుకోవడంతో, ఆ దేశాలలో గత శతాబ్ది అంతం నుంచి అభివృద్ధి వేగం పుంజుకుంది. అదే సమయంలో కరెంటు ఎకౌంటు లో పెద్ద ఎత్తున మిగులు వచ్చి చేరుతోంది. దీంతో, ఒక విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాల పెట్టుబడి రంగంలో దిగుమతులకంటే ఎగుమతులు పెరిగి, చివరాఖరుకు ఆదాయం వచ్చింది. దీంతో విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెద్ద ఎత్తున పోగయ్యాయి. మన దేశం సహా ఎమర్జింగ్ మార్కెట్స్ లోకి కూడా పెట్టుబడులు ప్రవాహంలా వచ్చి చేరాయి. కొన్ని సందర్భాలలో అవసరాలకు మించి, హరాయించుకోలేనంతగా పెట్టుబడులు వచ్చాయి. దీంతో అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థకు ప్రధాన ఖాతాదారులు లేకుండా పోయారు.

ఈనేపథ్యంలో ప్రపంచ బ్యాంకు మౌలిక సదుపాయాల కల్పన నుంచి నేరుగా సామాజిక, జీవనోపాధి పథకాల వైపుకు దృష్టి మరల్చింది. అయితే ఈ మార్పుకు హేతువు ఏమిటన్నది ఇంకా స్పష్టం కాలేదు. అయితే, బ్యాంకు ఓరల్ హిస్టరీ ప్రాజెక్టుకు 1970లలో ప్రపంచ బ్యాంకు పాలసీ ప్లానింగ్ డిపార్టుమెంటు డైరెక్టర్ గా ఉన్న మానవ అభివృద్ధి నివేదిక స్థాపకుడు మహబూబ్ ఉల్ హక్, 1982లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన అంశాలను బట్టిచూస్తే అభివృద్ధి చెందుతున్న దేశాలలో అభివృద్ధి ఫలాలు క్రింది వరకు చేరడం లేదన్న విషయం స్పష్టమైన నేపథ్యలోనే ప్రపంచ బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంటుంది. సామాజిక, జీవనోపాధి పథకాల అమలులో నేరుగా జోక్యం చేసుకోవడం ద్వారా పేదల ఉత్పాదకతను, అదాయాలను పెంచడం అవసరమని బ్యాంకు గుర్తించింది. మన దేశంలో గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక విధానాలు అభివృద్ధి మూలం నుంచి, సామాజిక భద్రత సంపద పునర్విభజన దిశగా అడుగులు వేసిన అంశం కూడా ఇదే విషయాన్నినొక్కి చెపుతున్నది. ఇప్పటికీ ఇదే విధానం కొనసాగుతోంది.

పేదరికం అనేది అల్ప ఉత్పాదకతకు మరో పేరు, అందుకే ప్రపంచ బ్యాంకు ఉత్పాదక సామర్థ్యం పెంచడం ద్వారా పేదరికాన్ని తగ్గించ వచ్చుననే అభిప్రాయానికి వచ్చింది. అయితే, ఇప్పుడు మన దేశంలో గమనించిన విధంగా మౌలిక సదుపాయాల కల్పనలో లోటు పెట్టుబడుల కొరతకు, సామాజిక మౌలిక సదుపాయాల రంగంలో లోటు కార్మికుల ఉత్పాదకతలో లోటుకు దారి తీస్తాయన్న విషయం తేలిపోయింది. జీవనోపాధి కలిపించేందుకు ఉద్దేశించిన పథకాలు, సమర్థవంతంగా సామాజిక భద్రతను కలిపించ వచ్చును, కానీ, పేదరిక

నిర్మూలనకు దీర్ఘ కాలం పాటు కొనసాగే మన్నికైన సాధనంగా మాత్రం అవి పనిచేయవు. ఈ పథకాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన, ప్రపంచీకరణ లతో పోటీని తట్టుకుని నిలిచే పరిస్థితి ఉండదు. ఈ యుద్ధం పారిశ్రామిక విప్లవంతోనే పరాజయం పాలైంది. మన దేశంలో ఇటీవల కాలంలో అభివృద్ధి రేటు పడిపోయింది. ఇందుకు పెట్టుబడులు గణనీయంగా పడిపోవడం కారణం కాదు. మౌలిక సదుపాయాల రంగంలో, పరిపాలనా విధానంలో ఏర్పడిన అవరోధాల కారణంగా ఉత్పాదకత పడిపోవడం వలన అభివృద్ధి రేటు పడిపోయింది. బ్రెట్టన్ ఉడ్ సంస్థలు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు వనరులను కూర్చే పని నత్తనడకన సాగుతోంది. ఈ ఆర్థిక వ్యవస్థలు ద్రవ్య లోటును ఎదుర్కుంటున్నాయి. దీంతో బీడబ్ల్యూఇ వనరుల కొరత మరింత తీవ్ర తరం అయింది. ఫలితంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు బీ డబ్ల్యూఇకి నిధులను సమకూర్చలేకపోతున్నాయి లేదా అధిక నిధులను సమకూర్చడం వలన వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు చేరుతాయన్న ఉద్దేశంతో ఉద్దేశ పూర్వకంగానే వనరుల విస్తరణకు సిద్ధంగా లేవు. మన దేశం విషయానికి వస్తే అనేక పథకాలు రూపకల్పనలో ఉంటాయి. అయితే, ప్రపంచ బ్యాంకు మన అవసరాలను పూర్తిగా సంతృప్తి పరిచే పరిస్థితి లేదు. అయితే, బీ డబ్ల్యూఇ వనరులు తీవ్ర సంక్షోభాలను ఎదుర్కుంటున్న దేశాల అవసరాలను తీర్చేందుకు తగినంతగా ఉన్నాయి. అందులో సందేహం లేదు.

ఇటీవల ప్రపంచ సంక్షోభానికి జీ 20 ఇచ్చిన స్పందనతో, ఐఎంఎఫ్, వనరుల సమీకరణను ఒక్క సారిగా విస్తరించిది. పెట్టు బడుల ప్రవాహం పెద్ద ఎత్తున, చంచలంగా సాగుతున్న ప్రపంచంలో ఐ ఎం ఎఫ్ వనరులను, బీవోపీ సంక్షోభ పరిష్కారానికి సైనిక ఖజానాను నింపేందుకు భయపడుతున్నాయి. మరో వంక అత్యంత వేగంగా దూసుకొస్తున్న ఆర్థిక వ్యవస్థలు పెద్ద ఎత్తున నిధులను సమకూర్చుకుంటున్నాయి. దీంతో ఆ దేశాలకు ఉపశమన అవసరాలు లేకుండా పోయాయి. మరో వంక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు, ముఖ్యంగా పరాధీయ యూరప్ దేశాలకు పెద్ద ఎత్తున నిధులు అవసరం అవుతున్నాయి. నిజానికి ఇప్పుడు వేగంగా అభివృద్ధి పథంలో దూసుకొస్తున్న అర్థిక వ్యవస్థలు ఐఎంఎఫ్‌కు వనరులను సమకూర్చే ఆర్థిక వ్యవస్థలుగా మారాయి. అంతర్జాతీయ రిజర్వు కరెన్సీ– డాలర్‌ను ముద్రించే అమెరికా బయటపడే దారులకోసం ఎదురుచూస్తోంది. మరో వంక వేగంగా దూసుకొస్తున్న ఆర్థిక వ్యవస్థలు, ముఖ్యంగా చైనా ఐఎంఎఫ్ కంటే ఎక్కువగా విదేశి మారక ద్రవ్య నిల్వలను ప్రోది చేసుకున్నాయి.

సంక్షోభ సమయంలో తాత్కాలికంగా ఉపసంహరించుకున్న ప్రైవేటు పెటుబడుల (దేశీయ, అంతర్జాతీయ ) ఖాళీని పాక్షికంగా భర్తీ చేసేందుకు ప్రపచంచ బ్యాంకు కూడా రుణ పరిధిని స్వల్పంగా, తాత్కాలికంగా కొంత విస్తరించింది. అయితే , పునర్ పెట్టుబడుల ద్వారా, ప్రపంచ బ్యాంకు రుణ పరిధిని విస్తరించేందుకు వచ్చిన అవకాశాన్ని జీ 20 జార విడుచుకుంది. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం నేపథ్యంగా కుదేలైన ఆర్థికవృద్ధి రేటును పెంచుకునేందుకు ఇది చక్కని చోదక శక్తి అయ్యేది.కానీ, జీ 20 ఈ అవకాశాన్ని జార విడుచుకుంది. ఈ కారణంగా, మౌలిక సదుపాయాల దిశగా ప్రపంచ బ్యాంకు పునర్ ఉత్తేజాన్ని స్వాగతించవలసిన పరిణామమే అయినా, జీ 20 సమర్థవంతంగా ఈ అవకాశాన్ని ప్రపంచ బ్యాంకు కు ఇవ్వలేదు.

**బ్రెట్టన్ వుడ్స్ సంస్థలకు సంబంధించి అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రస్తుత పరిస్థితి ఏమిటి?**

ప్రపంచ బ్యాంకు విషయంగా చూస్తే, మన దేశం సహా చాలావరకు అభివృద్ధి చెందుతున్న దేశాలు, వాటికున్న అభివృద్ధి, మరీ ముఖ్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరాల దృష్ట్యా రుణగ్రస్త దేశాలుగానే ఉంటాయి. అయితే, తమ ఖజానాలో పెద్ద ఎత్తున విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నా, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థల నుంచి ఎందుకు రుణాలు తీసుకుంటారో మాత్రం అంతుచిక్కని అంశం గానే ఉంది. అంతర్జాతీయ సంస్థలనుంచి రుణాలు తీసుకోవడం వలన దేశీయ నగదు నిల్వలు తరిగి పోతాయి. విదేశీ రుణాలు పెరిగిన కొద్దీ అంతర్జాతీయ పరిణామాల ప్రభావం దేశీయ ఆర్థిక వ్యవస్థపై పెరుగుతుంది. సహజంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రైవేటు రంగం నుంచి ఎక్కువగా పెట్టుబడులు సమకూరుతాయి. అయినా, చాలా వరకు అభివృద్ధి చెందుతున్న దేశాలు / ప్రభుత్వాలు మౌలిక అభివృద్ధి, సామాజిక రంగంలో పెట్టుబడుల కొరతను ఎదుర్కొంటు న్నాయి. అయితే, ఈ దేశాలు తమ అభివృద్ధి లక్ష్యాలను దేశీయ రుణాల ద్వారా నెరవేర్చుకునే అవకాశం ఉంది. అలా దేశీయంగా రుణాలు సమకూర్చు కొనగలిగితే అంతర్జాతీయ పరిణామాల ప్రభావం దేశీయ ఆర్థిక వ్యవస్థపై అంతగా ఉండదు. అదే జరిగినప్పటికీ అంతర్జాతీయ సంస్థలు, ఇరుగు పొరుగు దేశాల మధ్య అవసరమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో పాక్షికంగా పెట్టుబడులు పెట్టడం ద్వారా ఇరు దేశాల మధ్య గల శత్రుత్వాన్ని శత్రు భావనను తొలిగింది పరస్పర విశ్వాసాన్ని ప్రోది చేయవచ్చును.

ఏది ఏమైనప్పటికీ, అభివృద్ధి చెందుతున్నప్రధాన దేశాలలో దేశీయ రుణ సమీకరణలతో పోల్చి చూస్తే ప్రపంచ బ్యాంకు నుంచి పొందే రుణాలు ఉపాంతం (స్వల్పం)గానే ఉంటాయని భావించ వచ్చును. ఎందుకంటే, జీ 20 ఐఎంఎఫ్ స్థాయిలో ప్రపంచ బ్యాంకు నుంచి రుణాలు పొందేందుకు మొగ్గు చూపడం లేదు. ప్రపంచ బ్యాంకు నిధులు చాలా వరకు వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకే చేరుకుంటాయి కానీ సంప్రదాయ ఆర్థిక వ్యవస్థలకు చేరవనే భావన జీ 20 దేశాలలో ఉంది. ఇదిలా ఉంటే, మన దేశం సహా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు ప్రపంచ బ్యాంకు నిధుల సమీకరణలో పెద్దగా చొరవ చూపే పరిస్థితి లేదు. ఎందుకంటే ఈ దేశాలు తమ సొంత అభివృద్ధికే చాలా పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేయవలసి ఉంటుంది. మరో వంక ప్రపంచ బ్యాంకుకు పెద్దఎత్తున నిధులు సమకూర్చే విషయంలో అభివృద్ధి చెందుతున్నదేశాలలో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా

సామాజిక స్థితి గతులు మెరుగు పరుచుకునేందుకు, భౌతిక మౌలిక వసతుల కల్పనకు నిధులు అవసరమున్న పరిస్థితులలో ప్రపంచ బ్యాంకు కు నిధులు సమకూర్చడం ఎందుకన్న ప్రజల ప్రశ్నకు సమాధానం చెప్పి ఒప్పించడం ఆ ప్రభుత్వాలకు తలకు మించిన భారం అవుతుంది. అందుకే, అభివృద్ధి చెందుతున్నదేశాలు ప్రపంచ బ్యాంకు నిధుల సమీకరణలో భాగం పంచుకునే పరిస్థితులు లేవు.

నిజానికి ఐఎమ్ఎఫ్ వనరులకు కూడా ఇదే వాదన వర్తిస్తుంది. ముఖ్యంగా ఐఎంఎఫ్ వనరులు అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే అభివృద్ధి చెందిన యూరో జోన్ దేశాలను సమస్యల నుంచి గట్టెక్కించేందుకు ఉపయోగ పడుతున్నందున ఐఎంఎఫ్ నిధుల సమీకరణలోనూ అభివృద్ధి చెందుతున్న దేశాలు చురుకైన పాత్రను పోషించడం లేదు. మన దేశం గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కావచ్చు, 90 దశకం ప్రారంభంలోఎదురైన బీవోపీ సమస్య పునరావృతం కాకుండా ఉండేందుకు విదేశీ మారక ద్రవ్య నిల్వలను పెంచుకుంది. ఫలితంగా దీర్ఘ కాలంలో మన దేశంలోకి వచ్చే పెట్టుబడులు కరెంటు ఎకౌంటులోటును భర్తీ చేయవచ్చునని భావిస్తున్నారు. ( కీలక సమతుల్య అంశంగా కొలిచే చమురు ధరలు కొరత- మిగులు మధ్య సమతుల్యతను సాధిస్తున్న నేపధ్యలో కరెంటు ఎకౌంటు లోటు భర్తీ అవుతుందని భావిస్తున్నారు). ఇటీవల కాలంలో మన దేశం విదేశీ పెట్టుబడులను గణనీయంగా ఆకర్షిస్తోంది. ఇక ముందు కాలంలో కూడా ఇదే వరవడి కొనసాగవచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం మన దేశం వద్ద ఉన్నవిదేశీ మారక ద్రవ్య నిల్వలను పరిగణనలోకి తీసుకుంటే భవిష్యత్ లో ఐఎంఎఫ్ నుంచి మన దేశం తీసుకునే ఆర్థిక వనరుల కంటే మన దేశం ఐఎంఎఫ్ కు సమకూర్చే వనరులు ఎక్కువగా ఉండే అవకాశాలు ప్రస్ఫుటమవుతున్నాయి. ఇప్పటికే మన దేశం ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో కలిసి ఐఎంఎఫ్ కు వనరులు సమకూర్చేందుకు సంసిద్దత వ్యక్త పరిచింది.

ఈ నేపధ్యంలో రెండు బీడబ్ల్యూఐ లలో భారత దేశం సహా చాలా వరకు అభివృద్ధి చెందుతున్న దేశాలు విభిన్నమైన పాత్రను పోషించేవీలుంది. వోటింగ్ హక్కుల్లో, సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవుల విషయంలో సమానత్వంవంటి పరిపాలన పరమైన విషయాల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యత పెరుగు తుంది.అలాగే ఇంతవరకు పుచ్చుకునే (రుణ గ్రహీతలు) వరుసలో ముందున్న అభివృద్ధిచెందుతున్న దేశాలు వనరులు సమకూర్చే దేశాల సరసన సమానస్థాయిలో నిలుస్తాయి. ఈ నేపధ్యంలో అభివృద్ధి చెందుతున్న దేశాల విశ్వాసం చూరగొనే విధంగా ఆ దేశాలకు సమాన హోదా కల్పించే పరిపాలన సంస్కరణలను ఐఎంఎఫ్ చేపట్టవలసిన అవసరం ఉంది. ఆ సమయం ఆసన్నమైంది కూడా.

ప్రపంచ బ్యాంకు విషయానికి వస్తే, చాలా వరకు అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ దేశ ప్రత్యేక అవసరాలు లేదా ద్వైపాక్షిక అవసరాలపై దృష్టిని కేంద్రీకరిస్తాయి. అలాంటి ప్రాజెక్టుల మంజూరు, వితరణ, ప్రాజెక్ట్ యాజమాన్యాల పై దృష్టిని నిలుపుతాయి. ఐఎంఎఫ్ విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు బహుముఖ వ్యాపకాలను నిర్వర్తించవలసి ఉంటుంది. వనరులను సమకూర్చే సాధనాల దిశగా ఈ దేశాలు దృష్టిని మరల్చ వలసిన అవసరం ఏర్పడుతుంది. ఈ వనరులు సమర్ధవంతంగా, సురక్షితంగా ఉండేందుకు ప్రపంచ నిఘా, పరిపాలన కోసంగా వనరులను వినియోగించవలసి ఉంటుంది. ఇంత వరకు బీడబ్ల్యూఐ నిఘా, విధాన నిర్ణయాలు, స్వరూప స్వభావాలు ప్రధాన రుణ గ్రస్తులైన అభివృద్ధి చెందుతున్న దేశాల పై కేంద్రీకృతమైంది. ఇప్పుడు అధికంగా యురోపియన్ దేశాలు ఐఎంఎఫ్ నుంచి రుణాలు పొందుతున్న నేపధ్యలో ఇప్పుడు ఈ పరిస్థితి మారవలసిన అవసరం ఏర్పడింది. నిలిచిపోయిన అభివృద్ధి, విదేశీ చెల్లింపుల సమస్యలు, ద్రవ్య లోటు, అస్థిర రుణ నియంత్రణ వంటి కొలమానాలను అభివృద్ధి చెందుతున్న దేశాలతో పాటుగా అభివృద్ధి చెందిన దేశాలకు కూడా వర్తింప చేయవలసిన అవసరం ఏర్పడింది. ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల ఆధిపత్యంలో ఉన్న బీడబ్ల్యూ ఐ పరిపాలన స్వరూప స్వభాలు, నిర్మాణంలో ఈ మార్పులు చేర్పులు, సంస్కరణలు అయ్యే పని కాదు. మన దేశం సహా ఇతర బ్రిక్ దేశాలు ఈ అంశాన్ని జీ 20 లో ప్రస్తావించాయి.

మొత్తంగా చూస్తే, అత్యంత వేగంగా మారుతున్నప్రపంచ ఆర్థిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మారని నేపధ్యలోబ్రెట్టన్ వుడ్స్ సంస్థలు ఘనీభవించినట్లు కనిపిస్తోంది. యురోపియన్ ప్రాజెక్ట్ పూర్తయిన అనంతరం అర్ధ వంతమైన వనరులు పెరుగుదల ఆగిపోయింది. ఆర్థిక శక్తిగా అభివృద్ధి చెందుతున్న బ్రిక్స్ దేశాల ఓటింగ్ భాగస్వామ్యం మార్కెట్ ధరల అంతర్జాతీయ జీడీపీలో వాటి వాటాలో సగం మాత్రమే ఉన్నది. కొనుగోలు శక్తి సాదరంగా చూస్తే మూడో వంతు మాత్రమే ఉంది. "అభివృద్దిలో ఆర్థిక సహకార సంస్థ" (ఓఈసిడీ- ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో- ఆపరేషన్) దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలతో యాజమాన్య హక్కులను పంచుకునేందుకు సిద్దంగా లేవు. మరో వంక ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా తమ వనరుల స్థాయిని విస్తరించేందుకు కుడా ఆ దేశాలు సిద్ధంగా లేవు.

ఓ వంక బ్రెట్టన్ వుడ్స్ ద్వయం విచ్చుకుంటుంటే మరో వంక అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు తమ అదనపు వనరుల వారధి నిర్మాణ ప్రయత్నాలలో భాగంగా చియాంగ్ మై శ్రీకారం, ఆసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, న్యూ డెవలప్మెంట్ బ్యాంకు, బ్రిక్స్ ఆకస్మిక నిధి ఏర్పాటు వంటి ప్రత్యామ్నాయ సంస్థలను ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలలో ఉన్నాయి. ఈ నూతన సంస్థలు ఐఎంఎఫ్ ( చియాంగ్ మై అండ్ ఆకస్మిక నిధి ఒప్పందం) ప్రపంచ బ్యాంకు ( న్యూ డెవలప్మెంట్ బ్యాంకు, ఆసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు) లకు ప్రతి రూపాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. అయితే, గతంలో ప్రపంచ యుద్ధ అనతర కాలంలో అమెరికా, యూరప్ మధ్య గల భౌగోళిక, రాజకీయ సహకారాన్ని ఇవి సాధించా గలవా? లేదా? అన్నది చూడవలసి ఉన్నది. ■

# నీతి ఆయోగ్ - భారతీయ విత్త సమాఖ్యవాదం

మే 2014 లో పదవీ స్వీకారం చేసిన భారతదేశ కొత్త కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘాన్ని రద్దు చేయాలనే ఒక శక్తివంతమైన చిరస్మరణీయ నిర్ణయం తీసుకుంది. ఇందులో ప్రధాన ఉద్దేశ్యం ఆర్థిక అభివృద్ధి ప్రక్రియలో రాష్ట్రాల పాత్రను బలోపేతం చేయాలనే ఒక సంకల్పం కనిపిస్తోంది. గత ప్రణాళిక సంఘం కంటే ఈ నీతి ఆయోగ్‌లో రాష్ట్రాలకు భాగస్వామ్యం కల్పించడంలో శక్తివంతమైనది. అయితే నిజమైన మార్పు మూలం తెలిసేది కేంద్రం రాష్ట్రాలకు బదిలీలు చేసినప్పుడే.. ఈ రాష్ట్రాల అవశ్యత మరియు నియంత్రణ పెంచే విధాలుగా ఉంది, కానీ అదే సమయంలో వాటి జవాబుదారీతనం పెంచుతుంది. సరళత, సమయపాలన, పారదర్శకత మరియు పర్యవేక్షణ, కేంద్ర- రాష్ట్ర బదిలీల మూల్యాంకనం సమగ్ర అభివృద్ధికి అవసరం. ఈ ప్రాథమిక మార్పులు, కొత్త యోచనలు, లేదా సహకార సమాఖ్య యొక్క వాదనలు లేకుండా భారతదేశం ఆర్థిక అభివృద్ధిలో వైవిధ్యం చూపలేదు.

ఒక సమాఖ్య వ్యవస్థ నిలువు బదిలీలు (vertical transfers) కలిగి ఉండడం సర్వ సాధారణం. రాష్ట్రాలు మరియు స్థానిక ప్రభుత్వాలు అనేక ప్రజా వస్తువులు మరియు సేవల కోసం వ్యయం చేస్తుండగా, కేంద్ర ప్రభుత్వం పన్నులు ద్వారా నిధులను సేకరింస్తోంది. భారతదేశ పన్ను వ్యవస్థ సామర్థ్యము మెరుగుపడి, గణనీయమైన పురోగతి కొనసాగుతుంది, కానీ వ్యయాలు మరియు అంతర్గత బదిలీల్లో ఇప్పటికీ ముఖ్యమైన సంస్కరణల అవసరం ఎంతయినా ఉంది. బదిలీలకు సంబంధించి సబ్సిడీల వ్యత్యాసం, ఉప-జాతీయ వ్యయం ఒక సాధారణ సమీకృత సమస్యగా ఉన్నాయి. ఖాళీ పూరక బదిలీలు ఈ అసమర్థ విధానానికి ఉదాహరణగా ఉన్నాయి. మరోవైపు, గ్రహీత ప్రభుత్వాల ఖర్చును బదిలీలు వక్రీకరించకూడదు. ఉప-జాతీయ విత్త సామర్థ్యం పెంచడానికి ఉన్న లక్ష్యం , ఉప-జాతీయ ప్రయోజనాల మధ్య బేధం మరువకూడదు. అలాగే జాతీయ, ఉప-జాతీయ ప్రయోజనాల మధ్య బేధం ఉంది. ఉదాహరణకు రాష్ట్ర స్థాయిలో పెట్టే వ్యయం రాష్ట్ర సరిహద్దులు అంతటా ఉపాంతబదిలీ వ్యయంగాఉండాలి.

బార్రివింగస్ట్ మరియు సహ రచయితలు అభివృద్ధి చెందుతున్న దేశాల ముఖ్యమైన సమస్యలను అధిగమించేందుకు ప్రయత్నించారు. వీటిలో రెవిన్యూ వ్యవస్థను నడుపుతున్న సమాఖ్య విధానంలో వృద్ధి ప్రభావం మరియు భాగస్వామ్యం. సరళీకరణ ప్రమాదంలో ఈ క్రింది విధంగా రెండు సెట్ల ప్రశ్నల తేడా మనం చూడవచ్చు. స్టాండర్డ్ పబ్లిక్ ఫైనాన్స్ ప్రశ్న ప్రకారం ఉపజాతీయ అధికార పరిధిలో ఆదాయం పనులు వాటి బదిలీలు ప్రోత్సాహకం. వృద్ధి కోణం (పబ్లిక్ లేదా ప్రైవేట్ పెట్టుబడి ద్వారా ) ఆదాయం పెంచడానికి ప్రోత్సాహకాలు పన్ను మరియు బదిలీ వ్యవస్థ యొక్క ప్రభావాలు పరిశీలిస్తుంది.

కారేగా (Careaga) వింగస్ట్ (2001) ఒక నమూనా వినియోగిస్తారు. ఇందులో ప్రభుత్వ నిర్ణేతలు పరిమితులు నిర్ణయిస్తారు. లేదా వారి అధికార పరిధి యొక్క ఆదాయం పెరుగుతుంది. దీనిలో పన్ను పరిధి ఉంటుంది. ఈ దృక్కోణం నుండి ఉప-జాతీయ పన్ను వాస్తవికత విధించిన పన్నులు ఉపాంత ఉప-జాతీయ రిటెన్షన్ రేటు లోనికి వస్తుంది. ఈ విధానం ప్రకారం, అభివృద్ధి చెందుతున్న సమాఖ్య వ్యవస్థలు అధిక ఉప-జాతీయ ఉపాంత ఆదాయాలు పొందుతున్నాయి. ఈ తర్కం భారత్ విషయంలో కూడా ఫైనాన్స్ కమిషన్ బదిలీ సూత్రం సవరించుట, వివిధస్థాయిల్లో ప్రభుత్వం పన్ను అధికారులను నియమించడం ద్వారా నిలువు బదిలీల యొక్క పరిమాణం తగ్గించడానికి ప్రయత్నం చేయవచ్చు. ఇది భారతదేశంలో ఇతర బదిలీ

---

**నిర్వికార్ సింగ్,** సభ్యుడు, సలహా సంఘం, కేంద్ర ఆర్థికా శాఖ, భారత ప్రభుత్వం

వ్యవస్థలపాత్ర మరియు యంత్రాంగాలపై పునరాలోచనను సూచిస్తుంది. సింగ్ మరియు శ్రీనివాసన్ (2013) ఒక భారతీయ ఆర్థిక సమాఖ్య యొక్క తాజా ఆలోచన గురించి తెలియజేస్తున్నారు. ఇందులో ఫైనాన్స్ కమిషన్, ప్రణాళిక సంఘం (ఇప్పుడు నీతి ఆయోగ్) ద్వారా కేంద్రం రాష్ట్రాలకు బదిలీలు చేయగా, మంత్రిత్వ శాఖలు ఒక ఏకీకృత ప్రణాళికపై దృష్టి సారించాయి. పలు వివరాలు విస్మరించడం మరియు చాలా బదిలీలు సులభతరం చేయడం ముఖ్యంగా మూడు రకాలుగా ఉన్నాయి. ఫైనాన్స్ కమిషన్ ద్వారా నిర్ణయించబడిన ప్రస్తుత ఆదాయం నుంచి పెట్టుబడి బదిలీలు ఫైనాన్సింగ్ ఇన్వెస్ట్ కోసం,( ప్రణాళిక సంఘం వ్యవస్థ), రెండోవది, ఒక రాష్ట్రం యొక్క విత్త కార్యక్రమాలు మొత్తం ఇతర రాష్ట్రాలు మరియు దేశం యొక్క ఆర్థిక వ్యవస్థతో కలిసి ఉండవచ్చు( కేంద్ర ప్రాయోజిత పథకాలు).

సింగ్, శ్రీనివాసన్ (2013) ప్రకారం ఇది ఒక సమర్థ వాదన...(1) దేశవ్యాప్తంగా ప్రణాళికల పెట్టుబడి, నిర్వహణ కార్చు కేంద్రమే భరించాలి. వాటిని ఏ సంస్థ (రాష్ట్ర, కేంద్ర) నిర్వహిస్తున్న సరే.. కేంద్రం ప్రాజెక్ట్ పెట్టుబడి ఖర్చు మరియు ఒక పరిమిత కాలానికి కార్యాచరణ వ్యయం కోసం పాక్షిక నిధులు అందిస్తుంది. కేంద్రం ప్రాయోజిత పథకాలను ప్రారంభించి, నిర్వహిస్తోంది. అయితే ప్రాజెక్టులు పూర్తి అయిన తరువాత రాష్ట్రాలు వాటిని నిర్వహించడంలేదు. ఎందుకంటే వాటి నిర్వహణ ఖర్చులు రాష్ట్రాలు భరించలేక పోవడమే. ఇప్పుడు కేంద్రమే పూర్తి ఆర్థిక బాధ్యత వహిస్తే వృథా ఉండదు. (ii) నీతి ఆయోగ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా పెట్టుబడి నిధిగా వ్యవహరిస్తుంది.(ఎఫ్.పిఐ).కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీని వాటాదారులుగా ఉంటారు. ఈ నిధి బహుముఖ అభివృద్ధి బ్యాంకు వంటిది. దేశీయ మరియు విదేశీ మూలాల మరియు పెట్టుబడి బదిలీలు నుండి అప్పు, సాధ్యత మరియు కేంద్ర లేక రాష్ట్రం యొక్క సొంత వనరులను నుండి ప్రతిపాదిత ప్రాజెక్టులకు నిధులు అందజేస్తుంది. ఆలాగే వాటి నిర్వహణ రాష్ట్రాల ఒక సామాజిక బాధ్యతగా గుర్తిస్తుంది. అయితే, నీతి ఆయోగ్ భారత సమాఖ్య యొక్క అనేక ఇతర ఆంశాలను పరిగణలోకి తీసుకొని దాని స్వంత పాత్రను, ఆలోచిస్తోంది. వింగస్ట్ (Weingast) మార్కెట్ ప్రిసర్వింగ్ ఫెడరలిజం (MPF) ఆలోచన పరిచయం చేశారు. ఇందులో ఐదు అంశాలుంటాయి. (1) ఒక సోపానక్రమంలో ఉన్న ప్రభుత్వాల ఆధికారస్వామ్యం, (2)ఉపజాతీయ ప్రభుత్వాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థల పై ప్రాథమిక అధికారం (3) జాతీయ ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక సాధారణ జాతీయ మార్కెట్ (4) కఠిన పరిమితుల ఉపజాతీయ ప్రభుత్వం బడ్జెట్ (5) సంస్థాగతమైన రాజకీయ కేటాయింపులు. గతంలో సహకార సమాఖ్య యొక్క ఆలోచన (Wheare, 1953) లో నియమిత పని విధానంలో వివిధ ఉపజాతీయ పరిధిలో మరియు జాతీయ ప్రభుత్వాలు నుండి ఉభయుల ప్రయోజనాలను ఉద్ఘాటించారు. అదేవిధంగా, రికెర్స్ (1964) భద్రత మరియు స్థిరత్వం మెరుగు పర్చడానికే సమాఖ్య వ్యవస్థ ఒక ప్రత్యామ్నాయ విధానం అని చెప్పాడు. మరియు జాతీయ మరియు ఉపజాతీయ ప్రభుత్వాల మధ్య, ఉపజాతీయ యూనిట్లు మధ్య పోటీ ప్రయోజనాలు ఉద్ఘాటించారు. ఈ పోటీ రాజకీయ నాయకుల్లో ప్రోత్సాహం మెరుగుపరచడం ద్వారా సామర్థ్యాన్ని పెంచుతుంది . బ్రేటోన్ కూడా ప్రభుత్వాల మధ్య పోటీ అస్థిరంగా ఉంటుంది లేదా అసమాన ఫలితాలకు దారితీయవచ్చని తెలిపాడు. ఎంఆర్‌పి పోటీ సమాఖ్య యొక్క ముఖ్య అంశాలను కలిగి ఉంటుంది.

భారతదేశం వంటి సమాఖ్య వ్యవస్థల్లో ప్రభుత్వాల యొక్క పరిపాలన నాణ్యత సాధారణ సమస్యలు ప్రభుత్వమ యొక్కఆధిపత్యంతో ముడిపడి ఉంటున్నాయి. MPF మనుగడ, ముఖ్యంగా మార్కెట్ లో అసమర్థ ప్రభుత్వం జోక్యం అడ్డుకోవడంలోనే ఉంది. దీన్ని సాధించడానికి సమర్థ సమాఖ్య వ్యవస్థలు అవసరం. పరిపాలన వికేంద్రీకరణ ద్వారాప్రభుత్వ మరియు మార్కెట్ మధ్య సరిహద్దు పునర్నిర్వచించాలి. భారతదేశం యొక్క కేంద్రీకృత జవాబుదారీతనం కలిగిన యంత్రాంగం, క్రమానుగత రాజకీయ మరియు అధికార నియంత్రణ ఒక సమస్యగా ఉంది. జవాబుదారీతనం రాజకీయ, అధికార నియంత్రణ, పర్యవేక్షణపై ఆధారపడి ఉంది. ముఖ్యంగా సమాఖ్య నిర్మాణం, ఉప-జాతీయ స్థాయిలో రాజకీయ జవాబుదారీతనం పరిపాలన సామర్థ్యం పెంచడానికి అవసరం. ఇది పాలన సామర్థ్యాన్ని పెంచే మార్గంగా పరిగణలోకి తీసుకోవడం ముఖ్యం. అదే సమయంలో, MPF కోణం పరస్పర మార్కెట్‌పై ఉప-జాతీయ ప్రభుత్వాల తగిన ఆంక్షల ప్రాముఖ్యాన్ని తెలియజేస్తుంది.

ప్రభుత్వం వికేంద్రీకరణ ద్వారా సామర్థ్యాన్ని పెంచేందుకు ఉన్నత స్థాయి ప్రభుత్వ పర్యవేక్షణ తొలగించనవసరం లేదు.. కొన్ని వ్యక్తిగత హక్కుల విషయంలో అయితే పరవలేదు, అయితే, జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష లేదా పరోక్ష జోక్యం కావల్సిన సందర్భంలో దాన్ని నిర్ధారించడానికి ఉప-జాతీయ సదుపాయం ద్వారా విశ్లేషించవచ్చు. ఈ కేంద్రంతో పోల్చితే స్థానిక ప్రజా వస్తువుల మీద ప్రాథమిక వ్యయ నియంత్రణ చాలా భిన్నంగా ఉంటుంది. అందుకే స్వాతంత్ర్యం అనంతరం కూడా భయం వెంటాడుతుంది. కొన్ని ప్రభుత్వ అధికారాలు వికేంద్రీకరణ స్థానిక దోపిడీకి, స్వలాభార్జనకు దారితీయవచ్చు. సంక్షిప్తంగా, కొత్త నీతి ఆయోగ్ జాగ్రత్తగా దాని స్వంత పాత్ర నిర్వచించాల్సి ఉంది. కానీ అదే సమయంలో భారత ఆర్థిక వ్యవస్థలో దాని ప్రత్యక్ష జోక్యం పరిమితం చేసుకోవాలి. ఇది పన్ను అధికారుల్లో పునరాలోచన కల్పించడం ద్వారా ఉప-జాతీయ ప్రభుత్వాల్లో అన్ని స్థాయిలలో ప్రభుత్వ సామర్థ్యం మెరుగుపరచడం, సాధ్యమైన వికేంద్రీకరణ, మరియు అంతర్ బదిలీల వ్యవస్థను ఒక గాడిలో పెట్టడం చేయాలి. ఈ భావనాత్మక సంస్కరణ కార్యక్రమం పరిపాలన నాణ్యతను మెరుగు పరిచి మరియు ఆర్థిక వృద్ధి సాధిస్తే అందరికీ ప్రయోజనకారిగా ఉంటుంది. ■

# ఫెడరలిజమే ఎందుకు మేలు?

ఫెడరలిజం అనేది ఆధునిక, సమకాలీన ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలో అత్యధిక జనాభాను, ప్రజాస్వామ్య సంస్థలను పాలనలోకి తీసుకు వచ్చేందుకు ఆవిర్భవించిన ఒక భావన. ఈ చర్య ఒక దానితో మరొకటి సంబంధం కలిగిన అనేక సంస్థలు, స్వరూపాల ద్వారా అమలవుతుంది. వీటి మధ్య అధికారాల విభజన తగిన స్థాయిలో ఉంటుంది.

ఈ ఆధునిక రాజకీయ ప్రక్రియలో రాజకీయ భౌగోళిక పరిధిలో అధికారాలు, బాధ్యతల విభజన జాగ్రత్తగా చేయవలసి ఉంటుంది. ప్రజాస్వామ్య రాజకీయ పాలనా పరమైన సంస్థలలో కేంద్రం నుంచి అంబాల దాకా ఉన్న సంస్థలు, స్వరూపాలలో ఇవి కేంద్ర ప్రభుత్వం నుంచి స్థానిక ప్రభుత్వాల వరకూ వ్యాపించి ఉంటాయి. కాలానుగుణంగా వీటి మధ్య అధికారాలు, విధుల విభజన సరైన క్రమంలో ఉంటుంది. ప్రయోగాత్మకంగా జరిగేదేమంటే ఎక్కువ అధికారాలు విధుల బదలాయింపు, అధికార వికేంద్రీకరణ చేయడానికి, దీనికి వ్యతిరేకంగా అధికారాలు విధులను సంస్థలు, స్వరూపాలను కేంద్రీకృతం చేయాలనే వాదం మధ్య బహుముఖ పోటీ నెలకొంది. ఫెడరల్, ఫెడరలజేషన్ విధానం ఇటువంటి పరస్పర విరుద్ధ లక్షణాలు కలిగి ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని మరింతలోతుగా నిర్వచించవలసి వస్తే మరిన్ని అధికారాలు, మరింత అధికార వికేంద్రీకరణతో కూడుకొని ఉంటుంది. ఉదాహరణకు భారతదేశంలో రాజ్యాంగాన్ని అనుసరించి అధికారాలు స్పష్టంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించబడ్డాయి. అధికార క్రమంలో రెండవ అంచె అయిన రాష్ట్ర ప్రభుత్వాల పరిధికి దిగువన స్థానిక సంస్థలైనటువంటి మున్సిపాలిటీలు, పంచాయితీలను ఏర్పరిచారు. దీని ఉద్దేశం ఏమంటే వివిధ అంచెలలోని సంస్థలు వారి వారి సామర్థ్యాల మేరకు తమపరిధిలోని సమస్యలను పరిష్కరించడం కేంద్ర ప్రభుత్వం అన్ని అంచెలలోని సంస్థలను పర్యవేక్షిస్తుంది. విస్తృత అధికారాలు కలిగి ఉంది. ప్రాంతీయ లేక రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు లేక అట్టడుగు సంస్థలు వారి వారి పరిధిలోని అంశాలను మాత్రమే పరిష్కరించేందుకు వీలుగా అధికారాలు ఇవ్వబడ్డాయి. భారత రాజ్యాంగం యధాతథంగాను వివిధ సవరణల ద్వారానూ ఈ సంస్థల పరిధులను, అధికారాలను, ఏఏ అంశాలలో చట్టాలను చేయవచ్చునో స్పష్టంగా నిర్వచించింది. అంతేకాక ఆ సంస్థల ఆదాయాలను ఏ విధంగా పొందవచ్చునో తెలిపింది. అధికారాల పరిధి, అవధుల స్పష్టమైన విభజన కూలంకషంగా పేర్కొంది. అయితే వీటిని కాలానుగుణంగా సవరించుకొనే వీలుంది. ముందు తెలిపినట్లు రాజ్యాంగం మార్పులకులోను కాలేనటువంటి, మార్పులు చేర్పులకు అవకాశం లేనటువంటి పత్రంకాదు. ఎన్నో సవరణలను దీనికి చేర్చారు. సుమారు 74 సవరణలను చేశారు. అయినప్పటికి రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలను అమలు చేయడంలో ఇబ్బందులున్నాయి. మొత్తంగానూ ఏ మేరకు అవసరమో అంత మేరకూ అధికారాల విభజనకు రాజకీయ, పాలనా ఆర్థిక పరిపాలన వికేంద్రీకరణకూ, సమకాలీన అవసరాల నేపథ్యంలో ఫెడరేల్ సంబంధాలను మెరుగుపరచుటకు సంపూర్ణమైన చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. అసంపూర్ణమైన చర్యలు కొంత మేరకే ఫలితాలివ్వడంతో పాటు, వక్రీకరణకు దారి తీసే ప్రమాదముంది. శాంతియుత పాలనలోని వివిధ అంచల మధ్య సమతుల్యతో కూడిన హక్కులు, బాధ్యతల విభజన ప్రస్తుతం చాలా అవసరం రాజ్యాంగం రాజ్యాంగ సవరణలు తెలియచేసేదేమంటే ఫెడరల్ వ్యవస్థలోని రాజకీయాలను పాలనను మెరుగుపరచడానికి, భృష్టు పట్టకుండా నిరోధించడానికి ఈ విభజన అవసరం.

---

**వినాయక్ నారాయణ్, శ్రీ వాస్తవ**

ప్రజాస్వామ్య దేశాలలో నాజాయితీ, నిబద్ధతతో వ్యవహరించే ప్రజలకు అనుగుణమైన బాధ్యతాయుతమైన ఫెడరల్ రాజకీయ వ్యవస్థ అవసరం ఎంతైనా ఉంది. సంస్థలు వాటి స్వరూపాలు ఎన్నటికీ శాశ్వతం కాదు. ఏ సమాజం చలనం లేకుండా అలాగే ఉండి పోదు. రాజకీయ వ్యవస్థకూడా అంతే రాజకీయ వ్యవస్థలు వాటి స్వరూపాలు మార్పులకు గురౌతుంటాయి. ఈ సంస్థల స్వరూపాలు సందర్భానుసారం మార్పులు సంతరించుకుంటుంటాయి. లేదా అంతరించి పోతుంటాయి. ప్రజాస్వామ్య రాజకీయాలు పరిణితి చెందినపుడే ఫెడరల్ వ్యవస్థ మరింత లోతుగా చొచ్చుకుపోవలసిన అవసరం ఉంది. అటువంటి మార్పు సంభవించినపుడు క్రమేణా తగినంత అధికార విబజన వికేంద్రీకరణ అవ్యవస్థముఖ్య లక్షణంగా ఉంటుంది. అలా జరగకపోతే అత్యధిక అధికార కేంద్రీకరణ తగుమాత్రంగా లేని అధికార కేంద్రీకరణ విచ్ఛిన్నకర పరిస్థితులకు దారి తీస్తాయి. సమకాలీన చరిత్రలో ఆద్యంతం నియంతృత్వ రాజకీయ వ్యవస్థలు వాటి బరువుకి అవే కూలిపోయాయి లేదా ముక్కలు చెక్కలైపోయాయి. ఈ క్రమంలో వచ్చిన వారసత్వ పాలనా వ్యవస్థలు అనూహ్య రాజకీయ గందరగోళానికి అంతులేని హింసకు దారితీసి ఒక సంక్షోభం నుంచి మరో సంక్షోభంలోనికి కూరుకుపోవడం మనకు తెలుసు. దీనికంతటికి కారణం అధికారం కొందరి చేతులలోనే, లేదా కొన్ని సంస్థల చేతులలోనే కేంద్రీకృతమై రాజకీయ వ్యవస్థలు బయటికి అధికారాల బదలాయింపు జరిగినట్లు కనిపించినా , నిజానికి జరిగింది మాత్రం శూన్యం. చాలా కేంద్రీకృత వ్యవస్థల, రాజకీయ వ్యవస్థలు, బరువుకు అవే కూలిపోయాయి. ఫలితంగా ఆదేశాలు ముక్కలు చెక్కలైనాయి. చాలా ప్రజాస్వామ్య దేశ్యాలలో రాజకీయ వ్యవస్థలు ఇతర ప్రాంతాలకు అధికార బదలాయింపునకు అయిష్టత వ్యక్తం చేస్తుంటాయి. తద్వారా తిరుగుబాట్లు విభజనకు దారితీస్తుంటాయి. ప్రజాస్వామ్య రాజకీయాలు సంబంధిత ప్రజాస్వామ్య రాజకీయ సంస్థలలో మాత్రమే సమంజసంగా అమలౌతాయి. అధికారాలు బాధ్యతల బదలాయింపు పరిపాలన అనేది ప్రజాస్వామ్య దేశాలలో కూడా కంఏద్రీకృతంకారాదు. సుస్థిర ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థకు, ఫెడరల్ వ్యవస్థ, వ్యవస్థలో వివిధ ప్రాంతాలను స్వయం పరిపాలనా అధికారాలు ద్వారా నిర్వహణ ముఖ్యం. అలాకాని పక్షంలో ఉపజాతులు, భాషా ప్రాంతాలు, ఉప ప్రాంతాలు, మతంపేరిట విభజన తప్పదు.

ప్రజాస్వామ్య ఖ్యాశీనియంతృత్వ రాజకీయ వ్యవస్థలలో మనం కేంద్రీకథ ప్రజాస్వామ్య వ్యవస్థలను చూడవచ్చు. నియంతృత్వ రాజకీయ వ్యవస్థలు పూర్తిగా అధికారులను తమ చేతిలోనికి తీసుకుంటాయి. ఈ రాజకీయ వ్యవస్థలలో విచ్ఛిన్నకర ఏర్పాటు వాద లక్షణాలు వెళ్ళూనుకునే అవకాశం ఉన్నది. ఇవి ఎప్పటికైనా అధికారులు అయిష్టంగానైనా సరే కొంతవరకు బదలాయింపు చేయతప్పదు. తద్వారా దేశం ముక్కలయ్యే ప్రమాదం నుంచి రక్షించి తద్వారా రాజకీయ, దేశ సమైఖ్యతను కాపాడాలి.

21వ శతాబ్దంలో సమకాలీన రెండవ ప్రపంచ యుద్ధానికి సమాజంలో వివిధ దేశాలలో వారి రాజకీయ వ్యవస్థలను అధికారాలు బదలాయింపుద్వారా తగినంతగా ఫెడరలిజంను అమలు చేయకపోవడం వలన అనేక సమస్యలు తెలత్తుతున్నాయి. అన్నిరాజకీయ వ్యవస్తలలో, జాతి, భాష, మతాలకు అతీతంగా ప్రజలు పాలనలో భాగస్వామ్యం వహించాలని వారిని వారే పరిపాలించుకోవాలని భావిస్తారు. ఈస్వయం పాలనకోరిక కొంత మేర ప్రాంతీయత్వం కోణం ఉన్నప్పటికీ, ఈ కోరిక వారి సమస్యలను వారే పరిష్కరించుకోవడంలో కీలకపాత్ర వహించాలనే అభిలాషను తెలియచేస్తుంది. ఇటువంటి ప్రజాస్వామ్యపరంగా సమంజసమైన కోరికను అణచివేయారాదు. ఉపేక్షించతగదు. దీనిపట్ల స్పందనా రాహిత్యంగా వ్యవహరించడం తగదు. ఈకోరికను ప్రజాస్వామ్య బద్ధంగా మన్నించి అధికారుల బదలాయింపు, వికేంద్రీకరణ చేయాలి. ఈ విషయంలో పూర్తి శ్రద్దతో వ్యవహరించని ఎడల పూర్తి వ్యతిరేక ఫలితాలు వస్తాయి. ఫెడరల్ విధానం అమలు తగుమాత్రంగా ఉండాలి. పూర్తి ప్రజాస్వామ్య విధానం, దాదాపు ప్రజాస్వామ్య విధానం లేదా షరతులతో కూడిన ప్రజాస్వామ్య విధానం కన్నా మంచి విధానం. ప్రజాస్వామ్యాన్ని అడ్డుకునే స్వార్ధపరశక్తులు సమస్యను జఠిలం చేసి ప్రజాస్వామ్యాన్ని సుదీర్ఘకాలంలోకూడా నిరోధించే ప్రమాదం ఉంది.

ప్రాంతాలకు అధికారుల బదలాయింపు అంశం ప్రజలలో ప్రజాస్వామ్యం పట్ల చైతన్య స్థాయిని పెంచితే మరింత బలంగా వెళ్లూనుకుంటుంది.

ప్రజలు వారి వారి సామాజిక సాంస్కృతిక గుర్తింపును బలంగా డిమాండ్ చేయడంలో విస్తృతమైన ప్రజాస్వామ్యపు స్వేచ్ఛ, బాధ్యతల పట్ల గల కోరికను వెల్లడిస్తారు. అటువంటి బలమైనటువంటి కోరికలు వెల్లడిచేయడం వలన కలిగేదుష్ఫలితాలు రాజకీయ నాయకులు, వ్యవస్థలు విజ్ఞతతో అంచనావేయాలి. దీనికి చెక్ పెట్టడానికి అధికారుల బదలాయింపు, స్వయం ప్రతిపత్తి స్థాయి కలిగిచండం, వికేంద్రీకరణలను అమలు వంటివి చేయాలి. ఏవైనా అధికారుల బదలాయింపు, స్వయం ప్రతిపత్తి స్థాయి కలిగించడానికి అధికారులు, బాధ్యతలను సరిగా విభజరించాలి. అసంబద్ధ విభజన విచ్ఛిన్నానికి దారి తీసి నియంతృత్వ పోకడలు తలెత్తే ప్రమాదం ఉంది. ఇటీవల చరిత్రలో అటువంటి లక్షణాలు కనిపించాయి. వివిధ దేశాలు జాతి, ఉపజాతి, భాష, మతం ఆధారంగా ముక్కలైనాయి. అన్ని విషయాలను పరిగణనలోనికి తీసుకొని, స్థిరమైన పరిణితితో కూడిన తగుమాత్రం స్వయం ప్రతిపత్తితో, తగినంత మేరకే అధికారులు బదలాయించి వికేంద్రీకరించుట వలన ఇటువంటి దుస్థితి రాదు. అటువంటి అమరికలో కేంద్రం ప్రముఖమైన పాత్ర వహిస్తే అధికారులు, బాధ్యతల విభజన తగుమాత్రంగా ఉంటుంది. రాజకీయ వ్యవస్తలో వత్తిడి నివారణకు కాలానుగుణంగా సమీక్షలు అవసరం. అలాకాకుంటే ఒత్తిడికి గురై రాజకీయ వ్యవస్త బద్దలయ్యే ప్రమాదం ఉంది. తద్వారా హింస ప్రజ్వరిల్లడానికి అవకాశం ఉంది. ఇదిగందరగోళానికి

దారితీస్తుంది. అందువలన కాలానుగుణంగా సమీక్షించి సంస్థాగత స్వరూపాలకు సంబంధించి సంస్కరించాలి. ప్రభుత్వ జడత్వంకారణంగా స్వార్థశక్తుల ఒత్తిడి వలన, పరిణితి లేని రాజకీయ శక్తులు ప్రభుత్వంపై అధికారం చలాయించే అవకాశం ఉన్నది. ప్రభుత్వాలు వీటిపట్ల నిర్లక్ష్యం వహిస్తే దీర్ఘకాలిక సమస్యలు తలెత్తుతాయి. లిబరలిజం, సామ్యవాదం, కమ్యూనిజం వంటి అధునాతన సిద్ధాంతాలు అనేకరూపాలలో 19వ 20వ శతాబ్దపు రాజకీయ వ్యవస్థలను ప్రభావితం చేశాయి. వీటి వలన ఏర్పడిన రాజకీయ వ్యవస్థలు అధికార కేంద్రీకృత వ్యవస్థలు కొంతమేర ఫ్యూడలిజంతో పోలిస్తే ఇవి ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాయి. అధునాతన సిద్ధాంతాలు సక్యులర్ ఇండస్ట్రియల్ ఎకనామిక్ ఆర్డర్ ఫలితంగా రూపొందించబడినాయి. ఈ వ్యవస్థ మనుగకు విభిన్నమైన మరీ కానటువంటి ఆర్థిక, రాజకీయ సామాజిక వ్యవస్థ మనుగకు, సాంస్కృతిక పరమైన వ్యవస్థ అవసరమైంది.

ఒక రాజకీయ వ్యవస్థలో అంతర్గతంగా ఏర్పడిన రాజకీయ, ఇతర సంస్థలు ప్రాథమికంగా కేంద్రీకృవ్యవస్థలు రాజకీయ, సామాజిక సంస్థలు నిజానికి శూన్యం నుంచి ఏర్పడవు. ఇతి గతకాలపు రాజకీయ, సామాజిక పోకడలు కలిగి ఉంటాయి,. అధునాతన సంస్థలు, తద్వారా ఉత్పన్నమయ్యే రాజకీయ, సామాజిక సంస్కృతులు ఫ్యూడలిస్టిక్, సెమిఫ్యూడలిస్టిక్ నియంతృత్వ లేక కాశీనియంతృత్వ పోకడలు కలిగి ఉంటాయి. ముందు పేర్కొన్నట్లు, సంస్థలు శూన్యంలో నుంచి పుట్టవు. సంస్కరణలను నిరోధించే పాత పోకడలను అవి తమతోపాటే మోసుకువస్తాయి. రాజీకయ సామాజిక సంస్కృతులు స్థానే లౌకిక, అధునాతన ప్రజాస్వామ్య పరమైన సంస్కృతుల ఏర్పాటు చేయడం వంటి మార్పులు చోటు చేసుకోవాలంటే దీర్ఘకాలం పడుతుంది. కొన్ని తరాలు కాలం ఈ మార్పులు రావాలంటే పడుతుంది. ఎంతో కాలం నుంచి మనుగడ సాగిస్తున్న ప్రామాణిక ప్రజాస్వామ్యాలు కూడా కేంద్రీకృత నియంతృత్వ అలవాట్లను విడిచి పెట్టడానికి ఎంతోకాలం తీసుకున్నాయి. ఎక్కడ చూసినా ఫెడరలైజేషన్, ఫెడరలిజం విసుగు కలిగించే సుదీర్ఘ విధానం భారతదేశం విషయంలో కూడా ఇది నిజమని తేలింది. అయితే ప్రజాసామవ్యంలో నుంచి వేరు చేయలేని భాగం ఫెడరలిజం, ఫెడరలైజేషన్ ఈ విధానం అంత సజావుగా ఎటువంటి అడ్డంకి లేకుండా కొనసాగదు. ప్రాంతాలకు స్వయంప్రతిపత్తి హక్కుల బదలాయింపు చేస్తే రాజకీయ ఆర్థిక వ్యవస్థలు మెరుగైన సామర్థ్యంతో పనిచేస్తాయనే నిజాన్ని గ్రహించలేని కేంద్రీకృత విధానాన్ని సమర్థించే వారు ఈ మార్పులను అడ్డుకుంటూ ఉంటారు.

అధికార వికేంద్రీకరణకు స్వార్థపరులు అడ్డంకులు సృష్టిస్తుంటారు. సక్రమమైన ఫెడరల్ వ్యవస్థ లేకపోతే, ఉండాల్సినటువంటి సంస్థలు, స్వరూపాలు ఏర్పాటు కాకపోతే, ఏర్పాటైతే సరిగా పనిచేయకపోతే కేంద్రీకృత సంస్థలు ఎముకల గూడులా మిగిలిపోతాయి. ఎన్నికలు వంటి కొన్ని ప్రజాస్వామ్య విధానాలు అమలైనప్పటికీ, ప్రజలు పాలనలో భాగస్వామ్యం కోల్పోయి అసంతృప్తికి గురౌతారు.

ప్రజల కోరిక మేరకు స్పందించలేని ఫెడరల్ వ్యవస్థలపట్ల అసంతృప్తిని ప్రభుత్వాన్ని అస్థిరం చేసే శక్తులు అవకాశం తీసుకొని ఉగ్రవాద చర్యలకు పాల్పడే అవకాశం ఉంది. రాజకీయ చైతన్యం కలిగించడం ఒక సమర్థనీయమైన కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక, రాజకీయ సంస్కృతిక వాస్తవాలను వెల్లడిచేసేవీలుంటుంది. రాజకీయ వ్యవస్థపట్ల తీవ్రమైన అసంతృప్తితో ఉన్న వారికి ఇటువంటి కార్యక్రమాలు ప్రజల సహేతుకమైన సమస్యలకు పరిష్కారం చూపడానికి బదులు దేశ రాజకీయ వ్యవస్థ సమైక్యతను దెబ్బతీసేవిగా తోస్తాయి. ఇతర ప్రాంతాలను ప్రాంతాల ప్రజలనుకూడా ప్రజాస్వామ్య సంస్థల కార్యకలాపాలలో పాల్గొనేలా చేస్తూ ప్రజలను ప్రజలే పాలించుకొనే విధానంలో పాల్గొన్నామన్న తృప్తి వారికి కలుగుతుంది. వ్యవస్థనుంచి ప్రజలు ఆశించే దేమిటో, అధునాతన సమాజంలో సమస్యలు తీవ్రత వారికి అవగతమౌతుంది. ఫెడరలిజం, అందులోని సంస్థలు సమాజాన్ని రాజకీయ వ్యవస్థని బలోపేతం చేసేవిగాని బలహీనపరిచేవికాదు. ఇవి పాలనలో విధానాల రూపకల్పనలో రాజకీయ వ్యవస్థ పాల్గొనేలా చేస్తుంది.

రాజకీయ ప్రజాస్వామ్యం అంటే వ్యవస్థలోని సంస్థల సమూహాన్ని అస్తవ్యస్థపరిస్థితి గురికాకుండా చూసి పాలనలో, ప్రజా సమస్యల పరిష్కాంలో అధిక సంఖ్యలో భాగం పంచేలా చేసిది అని చెప్పవచ్చు. ఫెడరల్ విధానం ఒకస్థాయికి మించి అభివృద్ధి లేదా మార్పులు తీసుకురాలేని నెమ్మదిగా పయనించే విధానం. బలమైన ఆర్థిక వ్యవస్థలు కేంద్రీకృత రాజకీయ వ్యవస్థలవైపే మొగ్గు చూపుతాయి. ఇతర వ్యవస్థలోని వైరుధ్యాలు, వివిధ అంచాల సంస్థాగత అమరికలు ఆర్థిక ప్రగతి సజావుగా కొనసాగడానికి అడ్డంకి అని ఆ వ్యవస్థలు భావిస్తాయి.

కేంద్రీకృత రాజకీయ వ్యవస్థ ద్వారా ఆర్థిక ప్రగతి అనుకూలంగా ఉంటుంది. ఈ వ్యవస్థలో రాజకీయ స్థిరత్వం, అధికారగణం ద్వారా ఒకే విధమైన విధానాలు అమలు, స్థానిక మార్కెట్లపై ఆధిపత్యం ఈ వ్యవస్థపట్ల మొగ్గు చూపడానికి గల కారణాలు. స్థానిక మార్కెట్లు అంత ఫెడరలిజం అమలుకాని దేశాలలో స్థానిక రాజకీయ వ్యవస్థపై సంస్థలపై అంతగా ప్రభావం చూపలేవు. ఈ కారణంగా ఆర్థిక వ్యవస్థ, ఆర్థికవ్యవస్థలోపేరుపొందిన సంస్థలు, ఆర్థికమపరమైన అవసారలు ఫెడరలిజానికి ప్రధాన అడ్డంకి.

రాజనైతిక భౌగోళిక హద్దులను పునర్ నిర్వచించడం ఎప్పటినుండో జరుగుతున్నదే. యుద్ధాలు తిరుగుబాట్లు దీనికి కారణం. ఆధునిక కాలంలో అయితే జాతులు, భాషలు, మతాలు, వర్గాల మధ్య పోరాటాలు దేనికి కారణమవుతున్నాయి. ఒకిన్న ప్రాంతాలలో అయితే ఇలాంటి భావనలు మారుతున్నాయి. కొన్ని కొన్ని సందర్భాలలో అయితే కొన్ని వర్గాలు స్థానిక ఆధిపత్యధోరణితో మనము అన్న భావననే మరచి కొన్ని వర్గాల ప్రజలను బానిసలుగా చూడటం కూడా కద్దు. అనేక సమాజ......... ఇంకా పరిణామక్రమంలోనే ఉన్నాయి. మందు చెప్పుకున్నట్లు ఏదేశంలోనైనా ఫెడరలిజం అంటే అధికారాల వికేంద్రీకరణే. ■

# దర్పణం

### చరవాణి-అంతర్జాలం



మనదేశంలో చౌక స్మార్ట్ ఫోన్లు విరివిగా లభించడం వల్ల దేశవ్యాప్తంగా మొబైల్ అంతర్జాల వినియోగదారుల సంఖ్య వచ్చే జూన్ నాటికి 213 మిలియన్లకు చేరుతుందని అంచనా! ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి సర్వే 2014 ప్రకారం డిసెంబర్ 2014 చివరికి వీరి సంఖ్య 173 మిలియన్లుగా ఉండేది. వచ్చే మార్చి నాటికి కేవలం గ్రామీణ ప్రాంతాలలోనే మొబైల్ అంతర్జాల వినియోగదారుల సంఖ్య 49 మిలియన్లకు చేరుతుందట. సగటున మొబైల్ బిల్ కూడా 13 శాతం పెరిగి నెలకు రూ. 439/- లకు చేరిందని సర్వే చెపుతున్నది.

### బయోమెట్రిక్ ప్రభావం



నూతన సంవత్సర ప్రారంభం మోదీగారికి శుభ సూచకంగానే ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగం పనితనంపై ఆయన ప్రవేశ పెట్టిన బయోమెట్రిక్ హాజరు విధానం మంచి ప్రభావాన్నేచూపింది. దాదాపు 56 శాతానికి పైగా ప్రభుత్వ సిబ్బంది ఉదయం 9-10 గంటల లోపే కార్యాలయాలకు చేరుతున్నారు. ముఖ్యమైన పాలన సంస్కరణల్లో భాగంగా ఎన్డిఏ ప్రభుత్వం సెప్టెంబర్ 2014 లో ప్రవేశ పెట్టిన బయోమెట్రిక్ హాజరు విధానం 47 వేల మంది ప్రభుత్వ సిబ్బంది ఆఫీసులకు ఎన్ని గంటలకు వస్తున్నారో అంతర్జాలంలో ప్రదర్శిస్తుంది. కొన్ని వర్గాల నుండి కొద్దిపాటి వ్యతిరేకత ఎదురైనప్పటికీ, మొత్తమ్మీద ప్రభుత్వ సిబ్బంది ఈ విధానాన్ని ఆహ్వానించారు. దీనివల్ల పనితీరు కూడా మెరుగు పడింది. ఈ విధానం ప్రవేశపెట్టిన తర్వాత ఉద్యోగుల సగటు కార్యాలయాల్లో అందుబాటు రోజుకు 20 నిమిషాలు పెరిగింది. అంటే సగటున ప్రతి 1900 ల మంది ఉద్యోగులకు 16 వేల పని గంటలు అన్నమాట! రానున్న కాలంలో ఈ సిబ్బంది అందుబాటు మరో 15 నుండి 20 నిమిషాలు అదనంగా పెరగగలదని ప్రభుత్వ అంచనా!

### ప్లానింగ్ కమిషన్ ఇకపై నీతి ఆయోగ్

కేంద్ర ప్రభుత్వం ప్రణాళికా సంఘాన్ని జాతీయ పరివర్తనా సంస్థ నీతి ఆయోగ్‌గా పునర్నిర్వచించింది. దీనికి అనుగుణంగా ప్రణాళికా సంఘం వెబ్‌సైట్‌ను కూడా నీతి ఆయోగ్ వెబ్‌సైట్‌లో అనుసంధానించారు. ఈ నూతన సంస్థ ప్రధాన మంత్రితోసహా కేంద్ర మంత్రులందరికీ, విభాగాలకూ ఒక వేదిక అవుతుంది. నూతన సంవత్సర ప్రారంభ దినాన్నే ఈ నూతన సంస్థ ఉనికిలోనికి వచ్చింది. యథావిధిగా ప్రధాన మంత్రి అధ్యక్షునిగా వ్యవహరించే ఈ సంస్థ అన్నీ కేంద్ర మంత్రిత్వ శాఖలకు సలహాదారుగా పనిచేస్తుంది. ఇక పై ప్రణాళికా సంఘం వెబ్ సైట్ లోకి వెళ్లాలంటే ఎన్ఐటిఐ వెబ్ సైట్ లోని ఒక లింక్ ద్వారా మాత్రమే సాధ్యం. ప్రస్తుతం కొలంబియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న 67 సంవత్సరాల అరవింద్ పనగరియ ఈ నూతన నీతి సంస్థకు ఉపాధ్యక్షునిగా ఉంటారు.




సోవియెట్ రష్యా పద్ధతిలో పంచవర్ష ప్రణాళికల అమలుతో మొదలైన ప్రణాళికా సంఘం 1990 లలో వచ్చిన సరళీకరణ, ఆర్థిక సంస్కరణల ఝుంజామారుతాన్ని తట్టుకొని నెహ్రూ తరహా విధానాలకి రూపం ఇచ్చింది. మార్కెట్ ఎకానమీ కి అధిక ప్రాధాన్యమిచ్చే పనగరియ పేదల కొనుగోలు శక్తిని పెంచే విధానాలకు పెద్ద పీట వేయనున్నారు. ఆర్థిక మంత్రిగా అరుణ్ జైట్లీ గారి మొదటి బడ్జెట్ ను విమర్శించిన పనగరియ మరో ఆర్థిక నిపుణుడు అరవింద్ సుబ్రమణియన్ తో కలిసి రానున్న ఎన్డిఏ పూర్తి బడ్జెట్ ను ఏ విధంగా రూపకల్పన చేయనున్నారో చూడవలసి వున్నది.


### డిజిటల్ ఇండియా పరిధిలోకి విశ్వవిద్యాలయాలు




దేశంలోని అన్నీ విశ్వవిద్యాలయాలనూ కేంద్ర యునివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ డిజిటలైజ్ చేయనున్నది. దీనికోసం తగిన సూచనలను, సలహాలను అందించమని యూజిసి కార్యదర్శి జస్పాల్ సంధు అన్నీ విశ్వవిద్యాలయాలకు లేఖలు రాశారు. ప్రధాన మంత్రి కార్యాలయం నేతృత్వంలో ముందుగా అన్ని విశ్వవిద్యాలయాలకూ ఆప్టికల్ ఫైబర్, లోకల్ ఏరియా నెట్‌వర్క్, నిస్తంత్రి విశ్వసనీయత (Wi-Fi) సౌకర్యాలను ఏర్పాటు చేస్తుంది.

### సిఎన్‌జి రైలు

భారత దేశపు మొట్టమొదటి సహజ వాయువుతో నడిచే రైలు ఉత్తర భారత రైల్వే జోన్ లోని రేవాడి-రోహ్తక్ (హర్యానా)ల మధ్య ప్రారంభమైంది. భారతీయ రైల్వేలలో నవశకానికి నాంది పలుకుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి సురేశ్ ప్రభు జనవరి 13న హర్యానా లోని



రేవారి లో ఈ రైలుకు పచ్చ జెండా ఊపారు. హరిత వాయువుల విడుదలను తగ్గించే ఈ రైలు ఇంజిన్ 1400 అశ్వశక్తి తో డీజిల్ మరియు సహజ వాయువులతో నడుస్తుంది. రేవాడి నుండి రోహ్తక్ వరకు 81 కిలోమీటర్ల దూరాన్ని ఈ రైలు రెండు గంటలలో అధిగమిస్తుంది.

### ప్రతి గ్రామానికీ అంతర్జాల సౌకర్యం



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఫైబర్ గ్రిడ్ ప్రణాళిక ద్వారా ప్రతి గ్రామానికీ అంతర్జాల సౌకర్యాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రతి గ్రామానికీ, రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ అంతర్జాల సౌకర్యాన్ని ఏర్పాటుచేసిన మొదటి రాష్ట్రంగా నిలవాలనే ఆశయంతో ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాలలో కూడా కమ్యూనికేషన్ సౌకర్యాలను కల్పించడం, ప్రతి ఇంటిలోనూ కంప్యూటర్ అక్షరాస్యతను అందించడం తమ లక్ష్యమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన డిజిటల్ ఇండియా ప్రాజెక్ట్ లో కేవలం ప్రతి గ్రామానికీ మాత్రమే హై స్పీడ్ ఆప్టికల్ ఫైబర్ కనెక్షన్ కల్పిస్తారు. రాష్ట్రంలోని 1.2 కోట్ల కుటుంబాలకూ ఈ పథకం క్రింద 10–15 ఎంబిపిఎస్ వేగంతో అంతర్జాల సౌకర్యాన్ని కల్పిస్తారు. మొదటి విడతగా ఈ పథకానికి ప్రభుత్వం పది కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ అంతర్జాల గ్రిడ్ లాగానే గ్యాస్ గ్రిడ్, వాటర్ గ్రిడ్, పవర్ గ్రిడ్ మరియు రోడ్ నెట్‌వర్క్ లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. గూగుల్ ఇండియా సహకారంతో అమలుచేస్తున్న ఈ పథకంలో ప్రతి కుటుంబం నుండి నెలకు కేవలం 150 రూపాయలు మాత్రమే వసూలు చేస్తారు.


### మీకు తెలుసా?



ఇకనుండి ప్రతి సంవత్సరం జనవరి 07 వ తేదీని డ్రగ్ డి–అడిక్షన్ దే గా జరుపుతారు. ఈ మహమ్మారి నుండి విముక్తి కోరుకునే వారు జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 1800–11–0031 నుండి సూచనలు, సలహాలు పొందవచ్చు.

### గెలుపు ఎవరిది?

మందులకు లొంగని మహమ్మారి వ్యాధులను కూడా లొంగదీసే ఒక నూతన తరహా యాంటీబయటిక్ మందులను శాస్త్రవేత్తలు రూపొందిస్తున్నారు. తెక్సోబాక్టిన్ (teixobactin) అనే ఈ కొత్త మందులు ప్రయోగశాల స్థాయిలో విజయవంతం అయ్యాయి. ఈ తరహా మందులు కేవలం మందులకు లొంగని సూక్ష్మ జీవులపై మాత్రమే పనిచేస్తాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 50 వేల మందికి పైగా ఈ మందులకు లొంగని మొండి వ్యాధులబారిన బడి మరణిస్తున్నారు. అయితే దీనికి ప్రతిచర్యగా రోగాలను వ్యాప్తి చేసే సూక్ష్మ జీవులు కూడా మహా మొండి మహమ్మారులుగా మారుతున్నాయి. పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశంలో ఇటీవల శాస్త్రవేత్తలు ప్రపంచంలో అందుబాటులోనున్న ఏ మందులకూ లొంగని కొత్త తరహా మలేరియా దోమ తెగ ఒకదానిని కనుగొన్నారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల పరిశోధనలో గ్రిగొరి లాంజారో అనే ఒక సరికొత్త మలేరియా దోమను కనుగొన్నారు. అనోఫిలిస్ మరియు ఆ. కొలుజీ అనే రెండు జాతుల సంకరం ఫలితంగా ఈ నూతన దోమ పుట్టుకువస్తున్నట్లు కనుగొన్నారు. తమ పరిశోధనల్లో మొదటి దశలో దోమతెరలపై చిలకరించే ఎటువంటి దోమనివారణ మందునైనా ఈ దోమలు తట్టుకుంటున్నట్లు వారు గుర్తించారు. "మానవ చర్యల ఫలితంగా వాతావరణంలో వస్తున్న మార్పులు ఈ దోమల వ్యాప్తికి దోహదం చేస్తున్నదనేది దీనికి కొసమెరుపు"!



### మల్టీప్లీడర్ గుమస్తాలు



త్వరలో అందరూ న్యాయమూర్తులకూ మల్టీ ప్లీడర్ గుమస్తాలను/ సహాయ పరిశోధకులను (Law Clerks-cum- Research Assistants) నియమించుకోవడానికి సుప్రీం కోర్ట్ అనుమతించింది. అయితే ప్రతి సంవత్సరమూ వారి నియామకాలను ధ్రువీకరించే విధానంలో ఇకపై దేశంలోని ఎక్కడినుండైనా పాసైన న్యాయ పట్టభద్రులు ఈ నియమకాలకు అర్హులు. గతంలో కేవలం కొన్ని జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన సంస్థలనుండి పాసైన వారు మాత్రమే అర్హులు. ఇకపై ప్రతి సంవత్సరం వీరి ఎంపికకు ప్రకటన జనవరి నెలలో వస్తుంది. Ms. Phaguni Nilesh Lal కేసులో మధ్యంతర తీర్పునిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకున్నది.

### బహిరంగ దురలవాటు



మీకు తెలుసా మన దేశంలో బహిరంగ మలవిసర్జన చేసేవారి సంఖ్య 597 మిలియన్లు! అధిక శాతం రోగాలకు అపారిశుధ్యానికీ మూలమవుతున్న ఈ దురలవాటును నిర్మూలించేందుకు ఐక్యరాజ్య సమితి వారు సమాజంలోని పెద్దలు, విద్యావంతులు పూనుకోవాలని పిలుపు నిచ్చారు. చీకట్లో చిరుదీపంలాగా కర్నాటకలోని బెకినకేరి అనే గ్రామంలో మహిళా సర్పంచ్ ప్రారంభించిన ఒక సృజనాత్మక పథకంతో ఆ గ్రామం పూర్తిగా ఈ దూరాలవాటునుండి ముక్తి పొందింది. ఆమె ప్రయోగించిన ట్రిక్ ఏమంటే, పొద్దున్నే చెంబు పట్టుకుని బయటకు వచ్చిన ప్రతివారినీ గుడ్ మార్నింగ్ అంటూ వ్యంగంగా పలకరించడమే! దీనితో విసుగెత్తిపోయిన గ్రామస్తులు తమ ఇళ్ళలో మరుగుదొడ్లు కట్టించుకొని పూర్తిగా బహిరంగ మలవిసర్జనను విరమించారు. బాగుంది కదూ! ఈ విషయాన్ని మనమందరం వీలయినంత ఎక్కువగా ప్రచారం చేద్దాం.

*యోజన సంపాదకవర్గం*



# విజ్ఞాన విపంచి

**ప్రాతూరి పోతయ్యశర్మ**

1. 2005 సంవత్సరం కన్నా ముందు జారీచేసిన కరెన్సీ నోట్లను మార్చుకునే ఆఖరు తేదీ ఎప్పటివరకు పొడిగించారు?
(ఎ) 30.6.2015 (బి) 31-5-2015
(సి) 30-4-2015 (డి) 28-2-2015
2. ఎం.ఎస్. థోని టెస్ట్ మ్యాచ్‌ల నుండి రిటైర్ అయ్యాడు? వేటిమీదదృష్టి కేంద్రీకరించటానికి?
(ఎ) ఫుట్‌బాల్ (బి) ఐడిఐ & ట్వంటీ 20
(సి) టెన్నిస్ (డి) వాలీబాల్
3. ఎపి కాపిటల్ రీజియన్ డెవలప్ అథారిటీ యాక్ట్, 2014 వివరాలేవి?
(ఎ) 7068 చదరపు కిలోమీటర్ల ఏరియాను ఎపి ప్రభుత్వం నోటిఫై చేసింది. 122 చదరపు కిలో మీటర్లలో కాపిటల్ సిటి నిర్మిస్తుంది. (బి) 30-12-2014నుండి ఇది అమలులోకి వచ్చింది. (సి) సిఆర్‌డిఎలో 27 స్పెషల్ లాండ్ పూలింగ్స్ ఉంటాయి (డి) పైవన్నీ
4. టీ తోటలలో మొక్కలకు సంబంధించిన పిపిఎఫ్ (ప్లాంట్‌ప్రొటెక్షన్ కోడ్) కోడ్ వివరాలేవి?
(ఎ) ఇది 1.1.2015 అమలులోకి వచ్చింది. (బి) దీనిలో ఇన్‌సెక్టిసైడ్స్, ఫంగిసైడ్స్, హెర్బిసైడ్స్, బయోపెస్టిసైడ్స్ ఉన్నాయి. (సి) ఇది కోడ్ ఆలిమెంటారిస్ ప్రాతిపదికమీద ఆధారపడి రూపొందించారు (డి) పైవన్నీ
5. ఉత్తరాఖండ్ క్రొత్త గవర్నర్ ఎవరు?
(ఎ) అజీజ్ కురేషి (బి) కె.కె. పాల్
(సి) కె. రోశయ్య(డి) సిహెచ్. విద్యాసాగర్‌రావు
6. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ రేట్లు 2014లో 49శాతం పడిపోవటానికి కారణం ఏది?
(ఎ) సప్లయ్‌గ్లట్ (కారణం : యుఎస్ షేల్ బాగా దొరకడం & ఒపిఇసి దేశాలు ఉత్పత్తి తగ్గించకపోవడం (బి) కిరోసిన్ వాడడం
(సి) సిఎన్‌జి వాడటం (డి) ఇవేవి కావు
7. ఇటీవల దేనికి సంబంధించిన ఆర్డినెన్స్‌లు జారీ చేశారు?
(ఎ) ఇన్సూరెన్స్ సెక్టార్‌లో ఎఫ్‌డిఐ లిమిట్‌ని 49శాతానికి పెంచడం (బి) కోల్ బ్లాక్‌లను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించడం (సి) ఓనర్ల పూర్తి ఆమోదం లేకుండా భూమిని సేకరించడం (డి) పైవన్నీ
8. ప్రధానమంత్రి క్రిషిసంభాయి యోజన (పిఎంకెఎస్‌వై) వివరాలేమిటి?
(ఎ) రూ. 1000కోట్ల రూపాయల పథకం.
(బి) ఈ పథకం క్రింద సాయిల్ హెల్త్‌కార్డ్ (మట్టి ఆరోగ్యకార్డ్) ఇస్తారు. (సి) వర్షాధారిత వ్యవసాయ రైతులకు ఈపథకం సాయపడుతుంది (డి) పైవన్నీ
9. నేషనల్ యాక్షన్ ప్లాన్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ (ఎన్‌ఎపిసిసి)క్రింద ఉన్న నేషనల్ వాటర్‌మిషన్ (ఎన్‌డబ్ల్యుఎం) వివరాలేమిటి?
(ఎ) భారతదేశంలో ఉన్న 20 ప్రధాన నదుల బేసిన్‌లు అధ్యయనం చేస్తారు. (బి) వాటర్ రిసోర్సెస్ ఇన్ఫర్మేషన్ సిస్టం ప్రారంభించారు. (సి) బుర్హి గండక్ బేసిన్ (బీహార్‌లో) బ్రాహ్మణి (ఒడిషాలో) అధ్యయనం పైలట్ ప్రాజెక్ట్‌ల క్రింద చేపట్టారు (డి) పైవన్నీ
10. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశాలు, భారత రాజ్యాంగంలోని ఎన్నవ ఆర్టికల్ ప్రకారం నిర్వహించవచ్చును?
(ఎ) 72 (బి) 108 (సి) 75 (డి) 80
11. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశం ద్వారా ఆమోదించిన బిల్లులు ఏవి?
(ఎ) వరకట్న నిషేధ చట్టం 1961 (6-5-1961న ఆమోదించారు) (బి) బ్యాంకింగ్ సర్వీస్ కమిషన్ రెపీల్ బిల్ (మే 16,1978 నాడు ఆమోదించారు) (సి) ప్రివెన్షన్ ఆఫ్ టెర్రరిజం యాక్ట్ (మార్చ్ 26,2002 నాడు ఆమోదించారు) (డి)పైవన్నీ
12. చంపాబోతినది ఎక్కడ ప్రవహిస్తోంది?
(ఎ) ఛారాంగ్ జిల్లా (అస్సాం) (బి)మేఘాలయ
(సి) మిజోరాం (డి) త్రిపుర
13. నీతి ఆయోగ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా) వివరాలేమిటి?
(ఎ) ప్లానింగ్ కమిషన్ స్థానంలో ఇది పనిచేస్తుంది (బి) దీని ఛైర్‌పర్సన్ : ప్రధానమంత్రి (సి) గవర్నింగ్ కౌన్సిల్, రీజినల్ కౌన్సిల్స్, వైస్ ఛైర్మన్, ఎక్స్ - అఫిషియో మెంబర్స్, పిఎం నియమించిన సిఇఓ (చీఫ్‌ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) (డి) పైవన్నీ
14. నీతిఆయోగ్ వైస్ ఛైర్మన్ ఎవరు?
(ఎ) అరుణ్‌జైట్లీ (బి) అరవింద్ పనగారియా
(సి) మనోహర్ పరిక్కర్ (డి) జె.పి.నడ్డ
15. జనతాపరివార్‌లో చేరిన పార్టీలు ఏవి?
(ఎ) సమాజ్‌వాది పార్టీ, జనతాదళ్ - యునైటెడ్
(బి) రాష్ట్రీయ జనతాదళ్
(సి) జనతాదళ్ (ఎస్), ఇండియన్‌లోక్‌దళ్, సమాజ్‌వాదీ జనతాపార్టీ (డి) పైవన్నీ
16. 'డోంగ్రియాఖోండ్( ఆదివాసీల, నియాంగిరి ప్రాంతపు వివరాలేమిటి?
(ఎ) ఒడిషాలో నైరుతి భాగాన నివశిస్తున్నారు (బి) కుయ్ వీరి భాష, వీరిది నాన్ మానిట్రైజ్‌డ్ ఆర్థిక వ్యవస్థ (డబ్బుతో ముడిపడని ఆర్థికవ్యవస్థ) (సి) నియాంరాజా అనే ఆధ్యాత్మిక దేవుడి పేరుమీద భూములు, ఆస్తులు, అడువులు, నదులు ఉంటాయి. వ్యక్తిపేరు మీద ఆస్థులు ఉండటం చాలా తక్కువ (అందరూ కల్సి పనిచేస్తారు. పంటలు అందరూ పంచుకుంటారు) (డి) పైవన్నీ
17. వర్జీనియస్ గ్జాగ్జా దేనికి ఛైర్మన్?
(ఎ) హైలెవల్ కమిటి ఆన్‌సోషియో - ఎకనామిక్ హెల్త్ & ఎడ్యుకేషనల్ స్టేటస్ ఆఫ్ ట్రైబల్ కమ్యూనిటీస్ ఆఫ్ ఇండియా
(బి)సిఐఐ (సి) ఎఫ్ఐసిసిఐ(డి) నాస్కాం
18. ఒడిషా, ఛత్తీస్‌ఘర్, జార్ఖండ్‌లలో ఏఏ నిక్షేపాలు కలవు?
(ఎ) భారతదేశ బొగ్గు గనులలో 70శాతం
(బి) భారతదేశ ఉత్తమ గ్రేడ్ ఇనుములో 80%
(సి) భారతదేశ బాక్సైట్‌లో 60శాతం మరియు క్రోమైట్‌లో దాదాపు 100శాతం (డి) పైవన్నీ
19. టెలికాం స్పెక్ట్రం వేలంపాట ద్వారా కేంద్ర ప్రభుత్వం ఎంత ఆదాయం వస్తుందని ఆశిస్తోంది (కోట్ల రూపాయలలో)
(ఎ) 64,840 (బి)50,000
(సి) 40,000 (డి) 30,000
20. ఇండియాస్ ట్రిస్ట్ విత్ డెస్టినీ" అనే పుస్తకాన్ని రాసింది ఎవరు?
(ఎ) పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ
(బి) డా. అరవింద్ పనగారియా & జగదీష్
(సి) డా. బాబూ రాజేంద్రప్రసాద్
(డి) డా. సర్వేపల్లి రాధాకృష్ణన్
21. భారతదేశంలోగల ఎన్‌జిఓ (నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్) వివరాలేవి?
(ఎ) 20 రాష్ట్రాలలో 22, 39,971 ఎన్‌జిఓలున్నాయి (బి) 6 కేంద్రపాలిత ప్రాంతాలలో 5,684 ఎన్‌జిఓలు ఉన్నాయి ఈశాన్య రాష్ట్రాలలోగల ఎన్‌జిఓల వివరాలు ఇంకా తెలియాలి) (సి) సుప్రీంకోర్టు ఈ అంశాన్ని పిఐఎల్ ఆధారంగా పరిశీలిస్తోంది. (డి) పైవన్నీ
22. 2జి స్పెక్ట్రంలో 380.75 అమ్మదల్చుకుంది కేంద్ర ప్రభుత్వం . 2జిలో ఎన్ని రకాలున్నాయి?
(ఎ) 800 MHz (బి) 900 MHz
(సి) 1800 MHz (డి) పైవన్నీ

23. 102 ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు ఎక్కడ నిర్వహించారు?
(ఎ) న్యూఢిల్లీ (బి) ముంబయ్
(సి) హైదరాబాద్ (డి) కోల్‌కతా

24. 800 బిసిఇ (క్రీస్తు పూర్వం) బోధాయన్ రాసిన సుల్బ సూత్రాలు గ్రంథం దేనికి సంబంధించినది?
(ఎ) గణితశాస్త్రం (జామెట్రిక్ ఫార్ములాలు)
(బి) వ్యవసాయం (సి) పరిశ్రమలు
(డి) ఇవేవి కావు

25. 'బృహత్ విమాన సంహిత' ఎవరు రాశారు?
(ఎ) అగస్త్యుడు (బి) మహర్షి భరద్వాజ్
(సి) వేదవ్యాసుడు (డి) వాల్మీకి

26. శ్రీలంక ఉత్తర భాగపు ప్రొవిన్స్ (రాష్ట్రాలు / ప్రాంతాలు) ఏవి?
(ఎ) జాఫ్నా, కిల్లినోఖి, ముల్లై తీవ
(బి) మన్నార్ (సి) వామనియా జిల్లా (డి) పై ఏడు ప్రాంతాలు (ఇక్కడ 7 లక్షల ఓటర్లున్నారు)

27. నేషనల్ మిషన్ ఫర్ సస్టైయినబుల్ అగ్రికల్చర్ లో గల పథకాలేవి?
(ఎ) ఎస్ఆర్ఐ : సిస్టం ఆఫ్ రైస్ ఇన్‌టెన్సిఫికేషన్
(బి) మైక్రోఇరిగేషన్ (సి) పాడి పశువుల బ్రీడ్ ఇంప్రూవ్‌మెంట్ (డి) పైవన్నీ

28. నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్ చైర్మన్ ఎవరు?
(ఎ) డా. ప్రణోబ్ సేన్ (బి) మన్మోహన్‌సింగ్
(సి) మాంటేకసింగ్ ఆహ్లు వాలియా
(డి) వీరెవరూ కాదు

29. శ్రీలంక నూతన అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన ఎన్ని ఓట్లతో గెలిచారు?
(ఎ) 40శాతం (బి) 51.28శాతం
(సి) 30శాతం (డి) 70శాతం

30. శ్రీలంక ప్రధానమంత్రిగా ఎవరు పనిచేశారు?
(ఎ) రానిల్ విక్రమసింఘే(బి) చంద్రికారణతుంగే
(సి) మహీంద్రా రాజపక్షే (డి) వీరెవరూ కాదు

31. జమ్మూ & కాశ్మీర్ గవర్నర్ ఎన్.ఎన్.వోరా జె & కె రాజ్యాంగం సెక్షన్ 92 ప్రకారం విధించిన గవర్నర్ పరిపాలన ఎప్పటి నుండి అమలులోకి వచ్చింది?
(ఎ) 08-01-2015(బి) 01-01-2015
(సి) 31-12-2014 (డి) 26-12-2014

32. జావా సముద్రం ఏ దేశంలో ఉంది?
(ఎ) ఇండోనేషియా (బి) ఫిలిప్పైయిన్స్
(సి) జపాన్ (డి) వియత్నాం

33. 2015భారతీయ ప్రవాసీదివస్ ఎక్కడ నిర్వహించారు?
(ఎ) గాంధీనగర్, గుజరాత్ (బి) ముంబాయ్
(సి) చెన్నయ్ (డి) న్యూఢిల్లీ

34. "జ్ఞానసంగం" అనే బ్యాంక్ రిట్రీట్ ఇటీల ఎక్కడ నిర్వహించారు?
(ఎ) త్రివేండ్రం (బి) పూణే
(సి) మధురై (డి) ఆగ్రా

35. గోరుమార నేషనల్ పార్క్ ఎక్కడ ఉంది?
(ఎ) పశ్చిమ బెంగాల్ (బి) ఒడిషా
(సి) ఛత్తీస్‌ఘర్ (డి) జార్ఖండ్

36. లూయిస్ బ్రెయిలీ జన్మదినం ఎప్పుడు?
(ఎ) జనవరి 9 (బి) జనవరి 4,1809
(సి) ఫిబ్రవరి 28 (డి) మార్చి 21

37. ఛార్లీ హెబ్‌డో ఏమిటి?
(ఎ) పారిస్‌లో విడుదలయ్యే సెటైరికల్ (వ్యంగ) న్యూస్‌పేపర్ (బి) సినిమాపేరు
(సి) పెన్ను పేరు (డి) ఇవేవికావు

38. 2015లో ఎన్ఆర్ఐ ఉత్సవాలలో ప్రవాసీభారతీయ సమ్మాన్ ఎవరికి ఇచ్చారు?
(ఎ) మాలామెహతా (బి) డొనాల్డ్ రబీంద్రనాథ్ రామోతర్ (సి) డా. రాజారాం సంజయ్
(డి) పైవారు అందరూ

39. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) డోనాల్డ్ రామోటర్ ప్రెసిడెంట్, గయానా
(బి) మైటెనకోనీమషాబనే : దక్షిణ్ఆఫ్రికా మంత్రి
(సి) షోకుటాలీసూధున్ : మారిషస్ వైస్ ప్రైమ్ మినిస్టార్ (డి) పైవన్నీ

40. 2015 ఐసిసి వరల్డ్ కప్ కాప్టెన్ ఎవరు?
(ఎ) ఎం.ఎస్. ధోని (బి) శిఖర్ ధావన్
(సి) రోహిత్‌శర్మ (డి) విరాట్ కోహ్లి

41. జనవరి 7, 2015 నాడు బాంబే స్టాక్ మార్కెట్‌లో సెన్సెక్స్ 855 పాయింట్లు పడిపోవటానికి గల కారణాలేమిటి?
(ఎ) గ్రీస్ దేశం యూరోజోన్ నుండి బయటకు వెళ్లిపోతుందనే గాలివార్త & ఆయిల్ ధరలు ఒక బారెల్‌కి 50 డాలరల్లకు పడిపోవడం
(బి) అరబ్ దేశాలలో వచ్చిన అరబ్ స్ప్రింగ్"
(సి) జాస్మిన్ రివల్యూషన్ (డి) ఇవేవికావు

42. 'పోలోనియం' మూలకాన్ని కనుగొన్నదెవరు?
(ఎ) మేడం క్యూరీ & పియరీక్యూరీ (1898లో కనుగొన్నారు) (బి) రాంట్ జెన్ (సి) రాబర్ట్ బ్రౌన్ (డి) డాల్టన్

43. 'మిషన్ ఇంద్ర ధనుష్' ఎందుకోసం?
(ఎ) వ్యవసాయం (బి) 201 హైపోకస్ జిల్లాలు, టీకామందుల డ్రైవ్ కోసం పిల్లలకోసం గుర్తించారు (సి) చేపల పెంపకం
(డి) తేనేటీగల పెంపకం

44. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్ -7 వివరాలు ఏమిటి?
(ఎ) 800 ఎండబ్ల్యు సామర్థ్యంగల యూనిట్ ఒకటి ఉంటుంది (బి) 5548రూపాయల కోట్లు ఖర్చు అంచనా (సి) బిహెచ్ఇఎల్‌కి రూ. 3810 కోట్లు ఇచ్చారు (డి) పైవన్నీ

45. కామన్ వెల్త్ బే ఎక్కడుంది? వివరాలేమిటి?
(ఎ) ఈస్ట్ అంటార్కిటికాలో ఉంది
(బి) స్కువాస్, కెల్ప్‌లు ఇక్కడ జీవిస్తాయి
(సి) భయంకర కాటా బాటిక్ గాలులు వీస్తుంటాయి (డి) పైవన్నీ

46. గడ్లస్ మాసన్ ఎవరు?
(ఎ) 1911లో ఆస్ట్రేలియా నుండి అంటార్కిటికా సాహసయాత్ర నడిపించాడు (బి) చంద్రుడిమీద కాలుపెట్టిన వ్యక్తి (సి) అంతరిక్ష యాత్రికుడు
(డి) ఇవేవికావు

47. భారతదేశంలో ఉన్న 121 మిలియన్ వ్యవసాయ భూములున్న వ్యవసాయ దారుల్లో ఎంతమంది స్మాల్ & మార్జినల్ ఫార్మర్స్ ఉన్నారు?
(ఎ) 120 (బి) 99 (సి) 40 (డి) ఇవేవీకావు

48. స్మాల్ & మార్జినల్ వ్యవసాయదారుల కష్టాలు తీర్చడం కోసం ప్రవేశపెట్టిన పథకాలేవి?
(ఎ) స్మాల్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజన్సీ (1971) (బి) ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (1980)
(సి) స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజనా (1999) (డి) పైవన్నీ

49. సమగ్ర జిల్లా వ్యవసాయ ప్రణాళిక తయారీ & అమలుకోసం రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన (2011) నుండి ప్రతి జిల్లా కోసం ఎని లక్ష లరూపాయలు కేటాయించారు?
(ఎ) 10 (బి) 50 (సి) 40 (డి) 30

50. శీతాకాలంలో గడ్డకట్టుకుపోయే భగన్ సరస్సు ఏ దేశంలో ఉంది?
(ఎ) చైనా (బి) మలేషియా
(సి) సింగపూర్ (డి) ఇండోనేషియా

51. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) గాంధీ ఎట్ ఫస్ట్ సైట్ : థామస్ వెబర్
(బి) నెహ్రూ ఉటోపియన్ & ఆర్ ఎస్టేట్స్ మాన్' : ఎన్‌జి రాజూర్‌కర్ (సి) డిస్కవరీ ఆఫ్ ఇండియా : జవహర్‌లాల్ నెహ్రూ (డి) పైవన్నీ

52. సాగర్ ఐలాండ్ (దీవి)పశ్చిమబెంగాల్‌లో ఏ నదీ సాగర సంఘమస్థలం వద్ద ఉంది?
(ఎ) హుగ్లీనది & బంగళాఖాతం
(బి) బ్రహ్మపుత్రనాది & బంగాళాతం
(సి) మహానది & బంగాళాఖాతం
(డి) ఇవేవీకావు

53. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) బ్లాక్ బాక్స్ : (ఫ్లైట్ డేటారికార్డర్) : ఇది ఎయిర్ స్పీడ్, హెడింగ్, రికార్డ్ చేస్తుంది
(బి) కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ : ఇది రేడియో ట్రాన్స్‌మిషన్స్, కాక్‌పిట్‌లోశబ్దాలు రికార్డ్ చేస్తుంది (సి) పైవి రెండు నీళ్ళల్లో పడినా చాలాకాలం చెడిపోవు (డి) పైవి విమానంలో ఏర్పాటు చేస్తారు

54. మిసెస్‌గ్రాబర్ - కిటరోవిక్ ఏ దేశ తొలి మహిళా అధ్యక్షురాలు?
(ఎ) జెక్ (బి) క్రోషియా
(సి) పోలాండ్ (డి) స్విట్జర్లాండ్

55. ఏఏ నదులు అనుసంధానం చేయదల్చుకున్నారు?
(ఎ) శారద (మహాకాళి) - యమునానది
(బి) దామన్ గంగా - పింజాల్
(సి) కెన్ - బెట్వా (డి) పైవన్నీ

56. స్వైన్‌ఫ్లూ వైరస్ ఏది?
(ఎ) హెచ్ఐవి (బి) ఎ (హెచ్1, ఎన్1)
(సి) పోలియో వైరస్ (డి) బోలా

57. వారణాసి - క్యోటో ఒప్పందం క్రింద గుర్తించిన అంశాలేవి?
(ఎ) ఘన - ద్రవ రూప వ్యర్థ పదార్థాల యాజమాన్యం (బి) రవాణా యాజమానం & వారణాసి చుట్టూ బౌద్ధయాత్రల సర్క్యూట్

అభివృద్ధి (సి) నగరంలో సాంస్కృతిక కార్యక్రమాలప్రోత్సాహం కోసం సమావేశాల కేంద్రం ఏర్పాటు (డి) పైవన్నీ

58. "మాఘ బీహూ"ఏ రాష్ట్రంలో జరుపుకునే పండుగ?
(ఏ) అస్సాం (బి) తమిళనాడు
(సి) కేరళ (డి) గోవా

59. స్వచ్ఛభారత్ స్కీంకి ఎవరెవరు సహాయ సహకారాలు అందించనున్నారు? వివరాలేమిటి?
(ఏ) యుఎస్ ఏజన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (బి) బిల్ & మిలిండాగేట్స్ ఫౌండేషన్ (సి) యుఎస్ఎఐడి, 500 నగరాలు & పట్టణాలలో నీరు & శానిటేషన్ సర్వీసులకు సంబంధించి సాంకేతిక సమాచారం అందిస్తుంది (డి) పైవన్నీ

60. సెక్షన్ 66 ఎ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 దేనికి సంబంధించినది?
(ఏ) సోషల్ మీడియాపై 'అఫెన్సివ్' కామెంట్స్ పోస్ట్ చేయడం గురించి (బి) కంప్యూటర్ వైరస్ (సి) కంప్యూటర్ బగ్‌లు (డి) ఇవేవి కావు

61. భారత రాష్ట్రపతి భారత రాజ్యాంగంలోని ఎన్నవ ఆర్టికల్ ప్రకారం ఆర్డినెన్స్‌లు జారీ చేయవచ్చును?
(ఏ) ఆర్టికల్ 123 (బి) ఆర్టికల్ 356
(సి) ఆర్టికల్ 359 (డి) ఆర్టికల్ 370

62. 2015 జూన్ నాటికి భారతదేశంలో ఎంతమంది మొబైల్ ఇంటర్నెట్ వినియోగ దారులుంటారని అంచనా?
(ఏ) 213 (బి) 173
(సి) 137 (డి) 278

63. గత ఏడాది భారతదేశానికి చైనాతోగల వాణిజ్య లోటు ఎంత? (బిలియన్ డాలర్లలో)
(ఏ) 37.8 (బి) 54.2 (సి) 16.4 (డి) 17.04

64. బ్రెంట్ & డబ్ల్యుటిఐ క్రూడాయిల్ ధరలు, జూన్ 2014 నుండి 60శాతం పడిపోయాయి. దీనికి ప్రధాన కారణం ఏది?
(ఏ) యుఎస్ఏ షేల్ ఆయిల్ ఉత్పత్తి
(బి) ఓపిఇసి దేశాలు క్రూడాయిల్ ఉత్పత్తి తగ్గించకపోవడం (సి) యూరప్ & ఆసియా దేశాలలో అనుకున్న దానికన్నా బలహీనమైన డిమాండ్ క్రూడాయిల్‌కి ఉండటం (డి) పైవన్నీ

65. భారతదేశ తేయాకు వాణిజ్యంలో ఏఏ దేశాలు పోటీ ఇస్తున్నాయి?
(ఏ) శ్రీలంక (బి) చైనా
(సి) కీన్యా (డి) పై మూడు

66. ఐసిసి క్రికెట్ వరల్డ్‌కప్ 2015 ఎక్కడ ఆడతారు?
(ఏ) ఆస్ట్రేలియా & న్యూజిలాండ్
(బి) బంగ్లాదేశ్ (సి) శ్రీలంక (డి) దక్షిణాఫ్రికా

67. తాజ్‌మహల్ సమీపంలో ఆగ్రా నగరంలో వేటి వాడకం నిషేధించారు?
(ఏ) ఆవుపేడ పిడకలు వంటకోసం వాడటం & బొగ్గుని మండించడం (బి) ట్రక్కులు, టెంపోలు డీజిల్ వాడటం (సి) సిఎన్‌జి
(డి) ఇవేవీ కావు

68. తాజ్‌మహల్ పాలరాతికి ఏవి హాని కలిగిస్తున్నాయి?
(ఏ) పొగలోని కార్బన్ పార్టికల్స్ (నల్లని బొగ్గుమసి) (బి) ఆమ్లవర్షం
(సి) విద్యుత్‌శక్తి దీపాలు (డి) ఆయిల్ దీపాలు

69. సిగరెట్స్ & అదర్ టొబాకో ప్రొడక్ట్స్ ప్రొహిబిషన్ ఆఫ్ అడ్వర్టయిజ్‌మెంట్ & రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్ & కామర్స్, ప్రొడక్షన్, సప్లయ్ & డిస్ట్రిబ్యూషన్) అమెండ్‌మెంట్) బిల్ , 2015 వివరాలేమిటి?
(ఏ) ఆన్‌సైట్ పొగాకు ప్రకటనలు నిలిపివేస్తుంది
(బి) డెజిగ్నేటెడ్ స్మోకింగ్ ఏరియాలుండవు
(సి) నిషేధిత స్థలంలో స్మోకింగ్ చేస్తే జరిమానా రూ. 1000/- (డి) పైవన్నీ

70. ఇస్రో వారి మార్స్ ఆర్బిటర్‌మిషన్ టీంకి ఇచ్చిన అవార్డు ఏమిటి?
(ఏ) 2015 స్పేస్ పయొనీర్ అవార్డ్ (దీన్ని యుఎస్ స్పేస్ సొసైటీ వాషింగ్‌టన్ ఇస్తుంది)
(బి) ఇందిరాగాంధి నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డ్
(సి) యుఎన్ఓ బహుమతి (డి) ఇవేవికాదు

71. ప్రెసిడెంట్ ఎవరు?
(ఏ) ఆర్. చంద్రశేఖర్ (బి) జ్యోత్స్న సూరి
(సి) చందాకొచ్చర్ (డి) ఇంద్రనూయి

72. డిసెంబర్ 2014లో రిటైల్ ఇన్‌ఫ్లేషన్ 5శాతానికి వచ్చింది. రిటైల్ ఇన్‌ఫ్లేషన్‌లోగల అంశాలేవి?
(ఏ) సెరియల్ & ప్రొడక్ట్స్
(బి) ఫుడ్ & బేవరేజెస్ (సి) ఫ్యూయెల్ & లైట్, క్లాతింగ్, బెడ్డింగ్ & ఫుట్‌వేర్ (డి) పైవన్నీ

73. 2015 సంవత్సరంలో ఇచ్చిన 72వ గోల్డెన్ గ్లోబ్ అవార్డ్ ఎవరెవరికిచ్చారు?
(ఏ) బెస్ట్‌ఫిల్మ్ (డ్రామా) : బాయ్ హుడ్
(బి) బెస్ట్ డైరెక్టర్ (డ్రామా) : రిఛార్డ్ లింక్‌లేటర్
(సి) ఉత్తమ నటి (మ్యూజికల్ లేక కామెడి) : ఆమీ ఆడమ్స్ (బిగ్‌ఐస్) (డి) పైవన్నీ

74. ఢిల్లీ అసెంబ్లీలో ఎన్ని సీట్లు ఉన్నాయి?
(ఏ) 87 (బి) 70 (సి) 81(డి) 243

75. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఏ) ఎన్ ఆర్ ఐ డే : జనవరి 9
(బి) నేషనల్ యూత్ డే : జనవరి 12
(సి) నేషనల్ ఆర్మీడే : జనవరి 15 (డి) పైవన్నీ

76. బొగ్గు సెక్టార్‌కి సంబంధించిన అంశాలేవి?
(ఏ) ప్రపంచంలో నాలుగోవంతు బొగ్గు నిక్షేపాలు భారత్‌లో ఉన్నాయి. కాని భారత అధికంగా బొగ్గు దిగుమతి చేసుకున్న దేశాలలో మూడవది (బి) పోయిన ఆర్థిక సంవత్సరంలో భారత్, యుఎస్ 17 బిలియన్లు డాలర్లు బొగ్గు దిగుమతికోసం ఖర్చు పెట్టింది (సి) బొగ్గు ఉత్పత్తి భారతదేశంలో 6శాతం చొప్పున పెరుగుతూ వచ్చింది. (డి) పైవన్నీ

77. 2014 సాహిత్య అకాడమీ అవార్డు సంస్కృత భాషలో ఎవరికి ఇచ్చారు? వివరాలేమిటి?
(ఏ) కనకలోచన ః పుస్తకం రాసిన ప్రభునాథ్ ద్వివేది అందుకుంటారు (బి) రూ. లక్ష బహుమతి ఇస్తారు (సి) తామ్రఫలకం శాలువ ఇస్తారు (డి) పైవనీ&

78. 2015 నుండి యూరో కరెన్సీ అమలు చేస్తున్న ఐరోపాదేశం ఏది?
(ఏ) లిథువానియా (బి) రొమేనియా
(సి) బ్రిటన్ (డి) డెన్మార్క్

79. నాటో, యూరోపియన్ యూనియన్, యూరోజోన్‌లలో చేరిన గతకాలపు యుఎస్ఎస్ఆర్ బాల్టిక్ ప్రాంత దేశములో ఏవి?
(ఏ) ఎస్టోనియా, లాట్‌లియా, లిథువానియా
(బి) ఈజిప్టు (సి) గ్రీసు (డి) స్పెయిన్

80. రిప్రజెంటేషన్ ఆఫ్ ది పీపుల్ (సవరణ) చట్టం 2010 ప్రకారం ( సెక్షన్ 20ఎ చేర్చటం వలన) ఎవరు ఓటు వేయ్యవచ్చును, పోస్టల్ బాలెట్‌పద్ధతిలో?
(ఏ) విదేశాలలో నివశిస్తున్న ఎన్ఆర్ఐలు
(బి) బాలలు (18 ఏళ్ళలోపు) (సి) బాలికలు (18 ఏళ్ళలోపు) (డి) వీరెవరూకాదు

81. లిథువానియా దేశ పాత కరెన్సీ ఏది?
(ఏ) లీరా (బి) లిటాస్ (సి) మార్క్ (డి) ఫ్రాంక్

82. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఏ) కీవ్ : ఉక్రెయిన్ (బి) విల్నియుస్ : లిథువానియా (సి) మాస్కో : రష్యా (డి) పైవన్నీ

83. బీహార్ అసెంబ్లీలో ఎన్ని సీట్లు ఉన్నాయి?
(ఏ) 243(బి) 185 (సి) 117 (డి) 293

84. వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్ ప్రకారం భారతదేశం చైనా దేశ ఆర్థికాభివృద్ధి రేటుని ఎప్పుడు అందుకుంటుంది?
(ఏ) 2020 (బి) 2016-17
(సి) 2022 (డి) ఇవేవీ కావు

85. వరల్డ్ బ్యాంకు రిపోర్ట్ ప్రకారం 2014లో ప్రపంచ ఆర్థిక అభివృద్ధి రేటు ఎంత?
(ఏ) 2.6 (బి) 3.3 (సి) 3.2 (డి) 4.4

86. వరల్డ్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ & వైస్ ప్రెసిడెంట్ ఎవరు?
(ఏ) కేషిక్ బసు (బి) జంయాంగ్‌కిం
(సి) క్రిస్టినాలాగార్డే (డి) మార్గరేట్ ఛాన్

**జవాబులు (ఫిబ్రవరి 2015)**

| | | | |
|---|---|---|---|
| 1 - ఎ | 23 - బి | 45 - డి | 66 - ఎ |
| 2 - బి | 24 - ఎ | 46 - ఎ | 67 - వి |
| 3 - డి | 25 - బి | 47 - బి | 68 - ఎ |
| 4 - డి | 26 - డి | 48 - డి | 69 - డి |
| 5 - బి | 27 - డి | 49 - ఎ | 70 - ఎ |
| 6 - ఎ | 28 - ఎ | 50 - ఎ | 71 - బి |
| 7 - డి | 29 - బి | 51 - డి | 72 - డి |
| 8 - డి | 30 - ఎ | 52 - ఎ | 73 - డి |
| 9 - డి | 31 - ఎ | 53 - డి | 74 - బి |
| 10 - బి | 32 - ఎ | 54 - బి | 75 - డి |
| 11 - డి | 33 - ఎ | 55 - డి | 76 - డి |
| 12 - ఎ | 34 - బి | 56 - బి | 77 - డి |
| 13 - డి | 35 - ఎ | 57 - డి | 78 - ఎ |
| 14 - బి | 36 - బి | 58 - ఎ | 79 - ఎ |
| 15 - డి | 37 - ఎ | 59 - డి | 80 - ఎ |
| 16 - డి | 38 - డి | 60 - ఎ | 81 - బి |
| 17 - ఎ | 39 - డి | 61 - ఎ | 82 - డి |
| 18 - డి | 40 - ఎ | 62 - ఎ | 83 - ఎ |
| 19 - ఎ | 41 - ఎ | 63 - ఎ | 84 - బి |
| 20 - బి | 42 - ఎ | 64 - డి | 85 - ఎ |
| 21 - డి | 43 - బి | 65 - డి | 86 - ఎ |
| 22 - డి | 44 - డి | | |

# భారతీయ తరహా సమాఖ్యవాద ప్రయోగం

### సమాఖ్య తరహా కేంద్ర ప్రభుత్వం

సాహిత్యం, అభ్యాసం అంశాలో రెండు విభిన్నమైన ఫెడరల్ (సమాఖ్య) వ్యవహారాలు మనకు కనిపిస్తాయి. రాష్ట్ర హక్కులకు సంబంధించిన సహజసిద్ధమైన క్లాసికల్ ఫెడరల్ సంప్రదాయం ఒకటి. కరెన్సీ, కమ్యూనికేషన్లు, విదేశీ వ్యవహారాలు, రక్షణ సంబంధిత అంశాల్లో ఫెడరల్ ప్రభుత్వ పాత్ర రిజర్వు చేయబడి ఉంటుంది. సార్వభౌమత్వానికి సంబంధించిన విభజన, వాటాలు చట్టపరమైన విధానాలకు లోబడి ఉంటాయి. సిద్ధాంతపరంగా ద్వంద సమాఖ్య రూపంలో ఉంటుంది. రెండవది పోస్ట్ క్లాసికల్ ట్రెడిషన్. ఈ సంప్రదాయం ఎక్కువగా భారత్, కెనడా దేశాల్లో కనిపిస్తుంది. సిద్ధాంతపరంగా ఫెడరలిజంను పరిగణనలోకి తీసుకుంటే 1) ఫెడరల్ యూనియన్, ఫెడరల్ నేషన్ ఏర్పాటుకు లక్ష్యంగా జాతి నిర్మాణం కోసం ఆచరణీయమైన రాజ్యాంగ విధానాలు, రాష్ట్రాల నిర్మాణం. ఒకవైపు రాష్ట్రాలు, సంఘాల మధ్య సంబంధాలను కొనసాగిస్తూ, మరో వైపు రాష్ట్రాల మధ్య సమన్వయం చేపడుతూ వివిధ అంశాల్లో ప్రభుత్వం గరిష్టస్థాయిలో సేవలందించడంతోపాటు స్వతంత్రం, ఐక్యంగా ఫెడరల్ ప్రభుత్వం ఏర్పాటు దిశగా తోడ్పాటునందించడం. 2) సమాఖ్య కేంద్రం, సమాఖ్య దేశం........ సంకీర్ణ విధానం, వర్గాల భాగస్వామ్యంతో అధికార క్రమం, ఆధీనత లేకుండా కేంద్రీకృత, వికేంద్రికృత ప్రభుత్వాల ఏర్పాటు. 3) సంక్షేమం, సాధికారత దిశగా రాష్ట్రాలను సక్రమ నడిపించడం కోసం విశ్వవ్యాప్తంగా సమ్మతి ఉండేలా జీవించే హక్కు, సమానత్వం, న్యాయం అందించే విధంగా ఉంటూ అభివృద్ధి విధానాలకు కట్టుబడి ఉండేలా చేయడం. 4) దేశానికి, రాజకీయాలకు, ప్రజలకు సమాఖ్య హక్కులను ప్రసాదించడం. స్వయం పాలన హక్కు, అభివృద్ధి హక్కు, గుర్తింపు హక్కులాంటి వాటిని చట్టపరమైన హక్కులుగా ప్రజలకు అందించడం ఫెడరల్ సూత్రాల ముఖ్య లక్ష్యం. స్వయంప్రతిపత్తి, చట్టపరిధిలో స్వతంత్ర కోసం రాజ్యాంగ పరమైన సమాఖ్య హక్కులు, ఫెడరల్ యూనిట్లకు ఉన్నాయి. ఫెడరల్ వ్యవస్థ గురించి ముర్రే ఫోర్సిత్ రాస్తూ.. రాజ్యంగం ప్రసాదించిన హక్కులను మూడు రకాలుగా విభజించవచ్చని అన్నారు. ఆస్థిత్వపు హక్కు, స్వయం ప్రతిపత్తి హక్కు, కేంద్ర స్థాయిలో రాజకీయ వ్యవహారాల్లో భాగం పంచుకునే హక్కు. ఈ హక్కు మాత్రమే రాజ్యాంగపరంగా గ్యారెంటీ ఇస్తుంది. అస్థిత్వపు, స్వయం ప్రతిపత్తి హక్కులు ఫెడరల్ వ్యవస్థకు, కేంద్రానికి సంబంధం లేకుండా కనిపిస్తాయి. కానీ కేంద్రంతో నిరంతరం కొనసాగుతునే ఉంటాయి. మూడవ స్థాయిలో సమాఖ్యదేశం సమాఖ్యపరిపాలన కొన్ని ప్రత్యేకతలున్నాయి. ఏ) సమైక్యత హక్కు బి) పాలన సంబంధిత హక్కు సి) స్వయంప్రతిపత్తి, ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయ హక్కు డి) సమిష్టి ప్రయోజనాల కోసం రాజ్యాంగ, రాజకీయ, సామాజిక చర్చల ద్వారా శాంతి స్థాపన, సమస్యల పరిష్కారం. ఫెడరలిజాన్ని రాజ్యాంగ సర్వోన్నతి, అధికార వర్గీకరణ, మధ్యవర్తిత్వానికి స్వయంప్రతిపత్తి, సమస్యల పరిష్కారం యంత్రాగంగా అభివర్ణిస్తారు. సమాఖ్యవాదం ఏదో ఒక సిద్ధాంతానికి పరిమితమై ఉండకుండా సిద్ధాంతపరంగా ఏకత్వం, ఏకకేంద్రీకృత లక్షణాలు కలిగి ఉంటుంది. 1987లో డేనియల్ జే ఎలాజర్ తన రచన ఎక్స్ప్లోరింగ్ సమాఖ్యలో నిర్వచించినట్లు స్వయం పాలన, భాగస్వామ్య పరిపాలన అనే విధానంలో సహజీవనం సాగించడం అనే లక్షణాలను కలిగి ఉంటుంది. సమాఖ్య కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంది. 1) అధికారంలో భాగస్వామ్యాన్ని కల్పించడం 2) సౌరభౌమత్వ సమస్యలు కుదించడం 3) సజీవంగా ఉన్న సంబంధాలను తగ్గించకుండా, మార్పులు లేకుండా అనుబంధంగా పటిష్టం చేస్తుంది.

**అజయ్‌కుమార్ సింగ్,** హెడ్, యూజిసి, సెంటర్ ఫర్ ఫెడరల్ స్టడీస్, జామీయా హందర్ద్, న్యూఢిల్లీ

విధానపరంగా చెప్పాలంటే ఫెడరలిజం ఎప్పుడూ ఏక నిబంధనతో ఉండే సాధారణ సిద్ధాంతం కంటే ఓ ప్రత్యేక నమూనాను కలిగి ఉంటుంది. స్వతంత్ర న్యాయవ్యవస్థ ద్వారా రాజ్యాంగ పరంగా, చట్టపరంగా ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి విభాగానికి పరిరక్షించే విధంగా ద్వంద సమాఖ్య ఉంది. అందుచేతనే భారత సమాఖ్య యొక్క యూనియన్ మోడల్ కు ప్రత్యేక గుర్తింపు లభించింది. న్యాయవ్యవస్థ సార్వభౌమత్వం గురించి చర్చిస్తే ..భారత పార్లమెంటరీ వ్యవస్థలో ఎలాంటి మార్పులు చేయకుండా భారతీయ రాజ్యాంగాన్ని అంగీకరించేలా ఉంటుంది. పాలన, రాజకీయపరంగా చర్చలు జరుపుతూ ప్రభుత్వ పాలనను సహకార, అధీకృత సమాఖ్య కోసం పాటుపడుతున్నది. వివాదాలను చర్చలు, సంస్థల సహకారం ద్వారా అవసరమైన విధానాలు అమలు చేస్తూ సమాఖ్య రాజ్యాంగ లక్షణాల ద్వారా భారత రాజ్యాంగం పనిచేస్తున్నది. భారత రాజ్యాంగానికి రాజకీయ, పార్లమెంటరీ వ్యవస్థల సంపూర్ణ సహకారం ఉంది. 3) ప్రభుత్వ విభాగాల స్వయం ప్రతిపత్తి, అధికార పర్యవేక్షణ, న్యాయపరిధికి భంగం కలుగకుండా పరస్పర అధారితను ప్రోత్సహిస్తూ ఆర్గానిక్ ఫెడరలిజంపై ఆధారపడి ఉంటుంది. ఆర్థిక సహాయం కోసం, మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడి ఉంటాయి. అలాగే కేవలం పన్నుల వసూలుకే కాకుండా సమాఖ్య ప్రణాళికల కార్యక్రమాలను అమలు చేయడానికి రాష్ట్రాలపై కేంద్రం ఆధారపడి ఉంటుంది.

కేంద్రం-ప్రాంతీయం కేంద్రీకరణ-వికేంద్రీకరణ, స్వయంప్రతిపత్తి-సమైకత అంశాలతో ఇతర ఫెడరేషన్స్ భిన్నంగా ఫెడరల్ యూనియన్ మోడల్ ఉంది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, బహుళసాంస్కృతికత మరియు జాతీయవాదం ప్రధాన విలువలను భావజాల వ్యాప్తి ద్వారా రాజ్యాంగం ఉద్దేశపూర్వకంగానే రాజకీయ ఐక్యత, బహుళత్వాన్ని ప్రోత్సహిస్తుంది.ఫలితంగా, స్వేచ్ఛ, న్యాయాన్ని పరిరక్షించుటకు భారతదేశంలో ఫెడరలిజం గొప్ప సిద్ధాంతంగా అవతరించింది. ఫెడరలిజం ఒక్కోసారి సంఘటిత చేస్తుంది. మరియు బహుళత్వాన్ని ప్రసాదించడంలోనూ కీలక పాత్రను పోషిస్తుంది. ఫెడరలిజం ఆది అంతాలను గుర్తించే శక్తి రాజ్యాంగానికి ఉంది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం మరియు బహుళసాంస్కృతిని ఫెడరలిజం ప్రోత్సహించాలి. చివరికి రాజ్యాంగంలోని ఆర్టికల్స్, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉండేలా సవరణలకు, మార్పులు మార్పులు చేయకుండా కట్టుదిట్టమైన నిర్మాణక్రమాన్ని చేపట్టాలి. వాస్తవంగా భారత రాజ్యాంగం మెటా థియరీ, ఫెడరలిజం విధానాలను ప్రయోజనాత్మకంగా మార్చుతుంది.

మెటా థీయరీ ప్రకారం భారత ఫెడరలిజం జోహాన్నెస్ అల్తూసియస్ యొక్క ప్రిన్సిపుల్స్ ఆఫ్ అసోసియేషన్ అండ్ సింబాయిసిస్ వేర్ సింబాయటెస్ కమ్యూనికేల్స్ కు సంబంధముంటుంది. ప్రతి ఒక్క సహజీవి అవసరాలకు అనుగుణంగా (1) విషయాలు, (2) సేవలు, మరియు (3) ప్రాథమిక హక్కులకు (A~Œ) ఉంటాయి. వ్యక్తిగత అవసరాలు పూర్తిఅవ్వడం, పరస్పర జీవితం స్వయం సమృద్ధి సాధించేలా మానవ సమాజం చర్యలు తీసుకుంటుంది. ప్రజాస్వామ్యం, సార్వభౌమత్వం, అధికారం, అథారిటీలపై రాజ్యాంగ జాతీయాలు మరియు ఉపన్యాసాలను జాగ్రత్తగా అధ్యయనం చేసిన తర్వాత భారత ఫెడరలిజం నిర్వాహణ సూత్రాలను ఈ క్రింది తెలిపిన విధంగా నిర్ధారణకు వస్తారు. (1) పబ్లిక్ గుడ్ అనే విధంగా ఫెడరలిజం (2) స్వేచ్ఛ, జవాబుదారీతనంను ధ్రువీకరించేలా ఫెడరలిజం స్వతంత్ర మరియు పరస్పర ఆధారిత పాలన సూత్రాలు తమ వంతు పాత్రను పోషిస్తాయి. (3)వైవిధ్యం సదుపాయాలు మరియు సంప్రదాయకమైన స్వీయ పాలన సూత్రాలకు అనుగుణంగాఫెడరలిజం (4), సామాజికంగా కలిసి ఉండటం, ఆర్థికంగా తోడ్పాటునందించడం, రాజకీయంగా అనుబంధంగా ఉండటం, తటస్థ ఉంటూ పౌర-ప్రాదేశిక జాతీయవాదాన్ని ప్రమోట్ చేయడమే ఫెడరలిజం ప్రధాన సూత్రం. ఫెడరల్ జాతీయవాదానికి అంతిమ లక్ష్యం "భిన్నత్వంలో ఏకత్వం" సాధించడమే.

బహుశా భారత ఫెడరలిజంపై తక్కువ పరిశోధన జరిగి ఉండవచ్చనే భావన నెలకొన్నది. కానీ దురదృష్టవశాత్తు రాజ్యాంగ సూత్రాలు పెద్ద మొత్తంలో అపార్ధానికి గురయ్యాయి. యూనిటేరియన్ ను యూనియన్ గా తప్పుగా నిర్మాణంగా, మరియు బలహీనమైన తులనాత్మక పరిశీలన చేయడం, "కేంద్ర, రాష్ట్ర సంబంధాల"గా ఫెడరలిజంను బహుశా పూర్తిగా అధ్యయనం చేయకపోవడం వల్ల జరిగిఉండవచ్చు. బలహీనమైన పరిశోధన పద్ధతి అసంబద్ధ ప్రతిపాదనలకు దారి తీసి ఉండి ఉంటుంది. (1) రాజ్యాంగపరంగా యూనిటరీగా ప్రకటించకపోవడం వల్ల భారతదేశం సమాఖ్య వ్యవస్థగా రూపుదిద్దుకున్నది. (2) భారతదేశం యూనిటరీ ఎందుకంటే ఫెడరల్ అనే పదం రాజ్యంగపరంగా ఎక్కడ కనిపించకపోవడం. కేంద్రీకరణ, వికేంద్రీకరణ బలమైన కేంద్ర వ్యవస్థకు దారి తీసింది. (3) అధికారాలు పంపిణీ ద్వంద్వ మరియు సహకార ఫెడరలిజం గుణాలు ఉండటంతో ఇది పాక్షిక సమాఖ్యగా కనిపిస్తుంది. (4) ఇది కేంద్రీకృత ఫెడరలిజం ఎందుకంటే యూనియన్ అనే పదం రాజ్యాంగంపై తీవ్ర ప్రభావం చూపడం (5) రాజ్యాంగ పదాల, జాతీయాలు, కధనాలు ఇంగ్లీష్ రాజ్యాంగానికి దగ్గరగా.. యూరో అమెరికన్ సంప్రదాయలకు సమీపంగా ఉంటడం వలన ఇది పార్లమెంటరీ ఫెడరలిజం కనిపిస్తుంది. (6) ఎస్ఆర్ బొమ్మై కేసు (1984)లో భారతదేశ సుప్రీంకోర్ట్ సిద్ధాంతీకరించిన ప్రకారం "రాష్ట్ర రాజ్యాంగాన్ని రాష్ట్రం ఫెడరల్ వ్యక్తం చేయడం, యూనియన్, రాష్ట్రాలు క్వాసీ ఫెడరల్ వ్యక్తం చేయడం

ఏది ఏమైనా జస్టిస్ కే రామస్వామి తీర్పు ప్రకారం ఫెడరల్ స్టేట్ గా పేర్కొన్నారు. రాజకీయ సౌలభ్యం కోసం జాతీయ ఐక్యత, సమైక్యత, అధికారంను సర్దుబాటు చేశారు. జాతీని భారత ప్రభుత్వం నియంత్రణలోకి తీసుకురావడమే భారతీయ ఫెడరలిజం ముఖ్య ఉద్దేశం.

అయితే రాష్ట్రాలు తమ సార్వభౌమ అధికారాన్ని లెజిస్లేటివ్ పరిధిలో వినియోగించుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ బలహీన సిద్ధాంతపరమైన సూత్రీకరణలు యూనియన్ రాజ్యాంగవాదము స్థాపకులు "దృష్టి (జ్ఞానం యొక్క ప్రపంచానికి భారతదేశం యొక్క అసలు రచనలు ఒకటి) మరియు దాని ఫెడరలిజానికి విరుద్ధం. ఈ సందర్భంలో, వ్యవస్థాపక మార్గదర్శకులు ఉద్దేశపూర్వకంగానే ఓ సిద్ధాంతానికి కట్టుబడి ఉండకూడదని నిర్ణయించుకున్నారని చెప్పవచ్చు. అందుకు బదులుగా నూతన రూపంలో ఉన్న ఫెడరలిజానికి కొత్త తరహాలో రూపం కల్పించారు. ఫెడరలిజానికి కొత్త ఫిలాసఫీని, వనరుల పంపిణి, అధికార సంబంధాలు ఫ్రేంవర్క్‌ను రూపొందించారు. రాజ్యాంగ "భారత సమాఖ్య పథకం, ఇంకా పటిమను న్యాయవ్యవస్థ దాని సాధారణ బలహీనతలను కొన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తుంది. న్యాయ వ్యవస్థలో బలహీనతలు, కఠినత్వాన్ని తగ్గించుకోవడం, ఫెడరల్ నిర్మాణ ప్రయోజనాలు కలుపుకోవడంపై రాజ్యాంగ నిపుణులు ఎంపీ జైన్ వ్యాఖ్యలు చేశారు. సంప్రదాయ, శాస్త్రీయ ఫెడరల్ విధానం అనుసరించడానికి వీలుగా లేదు. ఇతర ఫెడరేషన్లు అభివృద్ధి చేయడానికి కొత్త సాంకేతికత స్వీకరించారు. కొన్ని నియమాలను ఇతర ఫెడరల్ దేశాలతో పోల్చి చూసుకోవచ్చు. ఫెడరల్ లక్షణాలు కలిగివున్నా.. లేక ఫెడరల్ లక్షణాలు లేకపోయినా.. ఫెడరల్ విశిష్టత మాత్రం ఉంటుంది. అదే రాజ్యాంగంలో కేంద్రీకరణకు సూచకంగా తెలుపుతున్నది.

**రాజ్యాంగపరమైన నిర్వచనం - ఫెడరలిజం**

సిద్ధాంతం ప్రకారం, మూడు పత్రాల గురించి స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. (1) డిసెంబర్ 26, 1946 నాటి రాజేంద్ర ప్రసాద్ నుండి కేటీ షాకు రాసిన ఉత్తరం (2) ఏప్రిల్ 17, 1947 నాటి యూనియన్ పవర్స్ కమిటీ నివేదిక (3) జూలై 5, 1947 తేదీన రాజ్యాంగ సభ అధ్యక్షుడు ఇచ్చిన యూనియన్ పవర్స్ కమిటీ రెండో నివేదికపై జవహర్ లాల్ నెహ్రూ లేఖ. ఇంతకుముందు తెలిపిన లేఖపై జవహర్ లాల్ నెహ్రూ స్పష్టమైన వైఖరిని ఈ పత్రాల్లో వెల్లడించారు. "ఇప్పుడు విభజన తప్పనసరి. అయితే దేశానికి నష్టం కలిగిస్తుందని మేము భావిస్తున్నాం. బలహీనమైన కేంద్ర అథారిటీని ఏర్పాటు చేయడం ద్వారా అంతర్జాతీయ రంగంలో కొన్ని కీలక అంశాల్లో శాంతి, సహకారం అంశాలకు భంగం వాటిల్లుతుంది. అదే సమయంలో, మేము రాజకీయంగా పాలనాపరంగా యూనిటరీ స్టేట్ ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించడానికి చాలా విషయాలను స్పష్టంగా దృష్టిలో పెట్టుకున్నాం. "ఒక బలమైన కేంద్రంతో ఫెడరేషన్ గా బలంగా మన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయాలనే నిర్ధారణకు వచ్చాం"బలమైన కేంద్రమంటే అర్థం ఏమిటి? బలమైన లేదా బలహీనమైన కేంద్రం గురించి వివరించే కొన్ని అధికారాలను కలిగి ఉంటుంది. అయితే బాధ్యతలేకుండా అలాంటి అధికారాన్ని పాటించలేం. అందుచేత, ఓ రాజ్యంగ సభ సభ్యుడు చెప్పిన ప్రకారం బలమైన కేంద్ర లక్షణాలు దేశాన్ని పరిపూర్ణంగా ఉండటానికి ఓ ఆలోచన, ప్రణాళికను రూపొందించాలి. ప్రతికూల సమయాల్లో రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారాలను సమన్వయం చేయడానికి ఓ అధికార వ్యవస్థ ఉండాలి. అంతేకాకుండా దేశ అభివృద్ధికి రాష్ట్రాలకు మార్గదర్శకాలు ఇచ్చే అధికారాన్ని కలిగి ఉండాలి. రెండవ లక్షణం ప్రకారం అవసరాలకు అనుగుణంగా రాష్ట్రాలు ఉత్తమ పరిపాలన అందించడానికి బలమైన కేంద్రం అవసరం ఉంటుంది. మూడవ లక్షణం దేశప్రయోజనాల దృష్ట్యా ఒత్తిడి సమయాల్లో రాష్ట్రాలు పారిశ్రామిక, ఆర్థిక రంగాల అంశాలపై నియంత్రించడానికి కేంద్రం సరియైన ఆదేశాలు జారీ హక్కు కలిగి ఉండాలి. నాలుగో లక్షణం విదేశాల నుంచి ముప్పు ఏర్పడినా, యుద్ధ సమయాల్లో దేశానికి రక్షించడానికి కేంద్రానికి తగినన్ని అధికారాలు కలిగి ఉండాలి. ... ఐదవ గుణం అంతర్జాతీయ వేదికలపై దేశం మొత్తానికి బలమైన, శక్తివంతమైన ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉండాలి.

అయితే, ప్రాంతీయ స్వయంప్రతిపత్తి అనే ఆలోచనను బలమైన కేంద్రం కొనసాగించలేదని ఆరోపణలు, అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే జాతీయ, అంతర్జాతీయ ఏజెన్సీలతో కేంద్రం బలమైన ఒప్పందాలుంటాయి కనుక. సాధారణ సమయాల్లో స్థానిక స్వయం ప్రభుత్వాలు, ఫెడరల్ ప్రజాస్వామ్యాన్ని ప్రమోట్ చేయడానికి స్థానిక స్వయం ప్రతిపత్తిని కేంద్రం గౌరవించాల్సి ఉంటుంది., భారతదేశ రాజ్యాంగ విధానంలో సామాజిక రాజకీయ, ఆర్థిక యూనియన్ కోసం యూనియన్ అనే భావనలో కేంద్రం మరియు రాష్ట్రాలు అవినాభావ సంబంధాలుండాలి. జాతీయ, ప్రాంతీయ మరియు స్థానిక లక్ష్యాలను సాధించడానికి రాజ్యాంగానికి రాష్ట్రాలు, కేంద్రం స్వతంత్రంగా కాని, మరో విధంగా కాని కట్టుబడి ఉండాలి. ఇదే అంశాన్ని బొమ్మై కేసులో కోర్టు స్పష్టం చేసింది.

"భారత రాజ్యాంగం ఆర్టికల్ 1 ప్రకారం ప్రాదేశిక పరిధిలో భారత యూనియన్ ది శ్వాశ్వతమైన స్థానమని ఫెడరలిజం యోచించింది. రాష్ట్రాల ఏర్పాటు గురించి భారత రాజ్యంగంలోని ఆర్టికల్ 2 నుంచి 4లో పేర్కొన్నారు. కానీ పార్లమెంట్ చట్టం ద్వారా సరిహద్దుల మార్పుచేయడానికి శాశ్వత అస్తిత్వం కలిగిఉంది. రాజ్యాంగం షెడ్యూల్ VII లోని లిస్ట్ I, IIలో శాసనాల లెజ్లిస్టేటివ్ ప్రాముఖ్యత పేర్కొన్నది. యూనిటరీ రాజ్యాంగంలో ఆర్థిక నియంత్రణపై నిర్ణయాల గురించి వెల్లడించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 నుంచి 254 వరకు రాజ్యాంగ అధికారాలను గుర్తించవచ్చు లెజిస్లేటివ్ అధికారాలను ఉపయోగించుకోవడాఇకి రాజ్యాంగం ఫెడరల్ గానూ, స్వతంత్రంగా వ్యవహరిస్తుంది. రాజ్యాంగం ద్వారా ఏర్పాటైన రాష్ట్రాలకు సార్వభౌమత్వాన్ని ప్రకటించుకోవడానికి హక్కులేదు. సెక్యులరిజం, రాజ్యాంగ లక్ష్యాలను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్రాలు సమన్వయంతో తమ అధికారాలకు సర్దుబాటు చేసుకుంటూ, స్థానం కల్పిస్తూ రాజకీయ, ఆర్థిక, న్యాయాన్ని ప్రజలకు అందించాలి.

ఫెడరలిజం సిద్ధాంతాన్ని రాజ్యాంగ సభ చట్టపరిధిలో ఉండే ఫెడరలిజంగా పేర్కొంది. కేంద్ర యంత్రాంగ సిద్ధాంతం ప్రకారం అధికార విభజన, చర్చలు, అధికార బదిలీ, స్వీకరణ, పరస్పరాధారిత విధానంలో ఫెడరల్ పరిపాలన ఉంటుంది. కేంద్ర యంత్రాంగం అధికార విభజన విధానం, అధికార బదిలీ, చర్చలు, అంతః ఆధారిత ఫెడరల్ పరిపాలన విధానాలు సిద్ధాంతపరంగా అమలు చేస్తూ ఉండే చట్టపరిధిలో ఫెడరలిజం ఉంటుందని రాజ్యాంగ సభ ఫెడరలిజం సిద్ధాంతంలో పేర్కొంది. భారత రాజకీయాలు ఒప్పందం పూరితం కావు కాబట్టి రాష్ట్రాలు విడిపోవడానికి హక్కు లేదని యూనియన్ ను ఫెడరల్ నిర్వచించింది.

యూనియన్ మోడల్ అధిక మోతాదులో కేంద్రీకరించటం తరచుగా విమర్శలకు గురువుతున్నది. ఏది ఏమైనప్పటికీ, సందర్భానుసారంగా సంక్షేమం కోసం రాజ్యాంగ నిర్వహణలో భాగంగా వ్యవస్థాపకులు రూపొందించిన కేంద్రీకృత రాజ్యాంగ సిద్ధాంతాలను తాత్కాలికమనే కాకుండా స్వల్పకాలానికి మాత్రమే పరిమితమని చెప్పడంలో సఫలమయ్యాము.రాజ్యాంగ నిర్వహణ, సంక్షేమ సిద్ధాంతాలు, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సాధారణ పరిస్థితుల్లో కాకుండా కొన్ని కీలక సమయాల్లో ఫెడరలిజాన్ని విశ్లేసిస్తున్నారు. జాతీయ ఐక్యత, సమగ్రత రక్షించడానికి, జాతీయత, జాతీయ పరిపాలన ప్రమోట్ చేయడానికి మాత్రమే కేంద్రీకరణను విశ్లేషించారు. ఫెడరలిజం యూనిటేరియన్ లక్షణాలు కలిగి ఉంది. కేంద్రీకరణను రెండు రకాలుగా విభజించవచ్చును.(నేను) కారణాలతో రాజ్యాంగం నిర్వహించడానికి, మరియు దాని భాగాలు సహా భారతదేశం యొక్క జాతీయ ఐక్యత మరియు భద్రత, రక్షించడానికి కోసం కేంద్రీకరించటం, (1) రాజ్యాంగాన్ని కొనసాగించడం, భారత జాతీయ ఐక్యత, భద్రతను కాపాడటానికి కేంద్రీకరణ విధానాన్ని ఎంచుకున్నారు. జాతీయ, ప్రజా ప్రయోజనాలను పరిరక్షించడం కోసం కేంద్రీకరించారు. తొలి కేటగిరిలో పరిస్థితులకు అనుగుణంగా కేంద్రీకరణ, భావపూరితంగా కేంద్రీకరణ, అంగీకారయోగ్యమైన కేంద్రీకరణ రూపొందించారు. ప్రధానంగా రాజ్యాంగం అత్యవసర నిబంధనలకు అనుగుణంగా పరిస్థితులకు అనువైన కేంద్రీకరణ ఉంటుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు, అంతర్గత సంక్షోభ, విదేశీ దాడుల పరిస్థితులు ఎదురైనప్పుడు ఫెడరేషన్ విభాగాలను రక్షించుకొనుటకు యూనియన్‌కు బాధ్యత అప్పగిస్తారు.

రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ప్రతి రాష్ట్ర ప్రభుత్వ తమ విధులను కొనసాగించడాన్ని రాజ్యాంగ నిర్వహణ అంటారు. ఈ నియమాల ఆవశ్యకత, రాజ్యాంగ ప్రభుత్వ పాలనపై ఆరోపణలు, ఎన్నికల ఫలితాలు అస్పష్టత వెలువడి మంత్రివర్గ సంక్షోభం ఏర్పడినా, హంగ్ అసెంబ్లీ, ప్రభుత్వ అస్థిరత కారణంగా పార్టీల వ్యవస్థ దెబ్బ తినడం, ఫిరాయింపులు చోటుచేసుకోవడం, విపత్తు, భౌతిక, రాజకీయ సంక్షోభాలు సంభవించి ప్రభుత్వం విఫలమైన సందర్భంలో రాజ్యాంగ, రాజకీయ ఆర్డర్ ను పునరుద్ధరిస్తారు. (III) భారత దేశంలోని ప్రాంతీయ సమగ్రతకు, రాష్ట్రాల రాజ్యాంగ విధానానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు వ్యవహరించినపుడు ఫెడరల్ యూనియన్, ఫెడరల్ జాతీయత ఐక్యత, సమగ్రతను పరిరక్షించాల్సిన బాధ్యత ఉంటుంది. (IV) యూనియన్, యూనిట్ల ఆర్థిక సుస్థిరత లేదా క్రెడిట్ కు భరోసా ఇవ్వడం. అత్యవసర పరిస్థితుల్లో వివిధ నిబంధనల క్రింద రాజ్యాంగం ఆర్టికల్స్, యూనియన్ పార్లమెంట్ యూనియన్, రాష్ట్రాల మధ్య సాధారణ పంపిణీకి భంగం వాటిల్లినపుడు ఫెడరలిజం నియంత్రణ అధికారాలను ఉపయోగిస్తుంది. రాష్ట్ర జాబితా, రాష్ట్ర శాసనసభ చట్టాలకు సంబంధించిన సమర్థ ఇది ఆ విషయాలపై సంబంధించి చట్టాలు చేయడానికి, గౌరవించడానికి యూనియన్ హక్కులను ప్రసాదిస్తుంది." ఏ రాష్ట్రాలకు మార్గదర్శకం వహించడానికి, ఎగ్జిక్యూటివ్ అధికారాలు అమలయేలా యూనియన్ తన అధికారాలను వినియోగిస్తుంది" ఆర్టికల్ 353 (ఏ)లో పేర్కొన్నారు. ఏ సంస్థ, అథారిటీకి సంబంధించిన రాజ్యాంగ హక్కులను పూర్తిగానూ, పాక్షికంగానూ పరిస్థితులకు అనుగుణంగా యూనియన్ రద్దు చేయవచ్చని ఆర్టికల్ 356 (C)లో తెలిపారు. ఆర్థిక రంగం విషయంలో రాష్ట్రాలకు సంబంధించిన ద్రవ్య బిల్లులను రాష్ట్రపతి పరిశీలించడానికి, ఆర్థికపరమైన ఆస్తులు, విధానాలను ఆచరణలో పెట్టాలని యూనియన్ తన ప్రత్యేక అధికారాలను కోరుతుంది. మరోవైపు, ఫెడరల్ అధికారాలను కేంద్రీకరించడం లేదా రాష్ట్రాల విధాన పరిషత్ అధికారాల ప్రాతిపదికపై రాష్ట్రాల సమితి వ్యక్తీకరించాలని సహవేదీ కేంద్రీకరణ సూచిస్తుంది.

అధికారం ఆధారంగా ఎక్స్‌ప్రెస్ అనుమతి ఆధారంగా సమాఖ్య అధికారాలను కేంద్రీకరించటం సూచిస్తుంది. పరస్పర అవగాహనతో సాధారణ విధానాల పద్ధతులు ఏర్పాటు చేయడానికి, సాధారణ చట్టాన్ని తీర్మానం చేయాలని రాష్ట్రాలు కేంద్రాన్ని అభ్యర్థించడాన్ని నిర్దిష్ట కేంద్రీకరణ అంటారు. అందువలన, ఆర్టికల్ 252 రెండు లేదా ఎక్కువ రాష్ట్రాలలో శాసన సభలు సంబంధించిన ఏ వ్యవహారంలోనైనా చట్టాలు చేయడానికి పార్లమెంట్ కు అధికారం లేకపోతే చట్టాల ద్వారా పార్లమెంట్ ద్వారా రాష్ట్రాలను నియంత్రించాలి. అలాగే రాష్ట్రాల శాసన సభ చేసిన తీర్మానాలను న్యాయపరిధిలో చట్టాలుగా పార్లమెంట్ ఆమోదించాలి. అట్టి చట్టాలను రాష్ట్రాలు అమలు చేయాల్సి ఉంటుంది. గమనించాల్సిన రెండు ముఖ్యమైన విషయాలు: (1) సంబంధిత రాష్ట్రాల శాసన పరిష్కారానికి సమ్మతి మరియు (2) బదిలీ చేయబడిన రాష్ట్ర జాబితాను అంశాలను చట్టాలుగా చేయడంపై పూర్తి స్థాయిలో కాని, పాక్షికంగా కానీ పరిమితం విధించే అధికారం పార్లమెంట్కు ఉంది. పరిధి బదిలీ భాగంలో ఉంటే, అంశాలకు సంబంధించిన మేరకు శాసనసభ తన అధికార సామర్థ్యాన్ని ఉపయోగించుకుంటుంది. తీర్మానంలో తెలిపిన విధంగా జాతీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్ చట్టాలు చేయాల్సి ఉంటుంది. అందుకు అవసరమైతే ఓటింగ్ కాని, రెండింతల్లో మూడు

వంతుల మెజార్టీ ఉందని రాష్ట్రాల శాసనసభలు తీర్మానం చేయాలి. చట్టబద్ధంగా ఉంటే అట్టి తీర్మానాన్ని పాక్షికంగా కానీ, పూర్తిగా కానీ పార్లమెంట్ చట్టాలు చేయడాన్ని భారతదేశంలో రాష్ట్రాలు గౌరవించాలి. అట్టివాటిని అమల్లోకి తీసుకురావాలి. ఈ నిబంధన చాలా పరిమితం లేదా రిజల్యూషన్ లో పేర్కొన్న విధంగా మేరకు పార్లమెంట్ పోటీ పరిమితం. తీర్మానంలో పేర్కొన్న విధంగా పార్లమెంట్ సామర్థ్యాన్ని కొంత మేరకు పరిమితం చేసే నిబంధన కూడా ఉంది. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సేవలను, భద్రత కారణాల కోసం సందర్భోచితమైన కేంద్రీకరణను రాజ్యాంగం పరిమితి విధించడానికి సూచనలను అందించడాన్ని జాగ్రత్తపరమైన నిర్మాణక్రమంగా భావిస్తారు.

**సమాఖ్య స్వయంప్రతిపత్తి**

స్వయంప్రతిపత్తి, వికేంద్రీకరణ, ప్రాంతీయతత్వం వంటి రాజ్యాంగబద్ధంగా కేంద్రీకరణ, యూనియనైజేషన్ పటిష్టం కావడానికి, భవిష్యత్ ప్రజాస్వామ్యం, పాలన వికేంద్రీకరణ కోసం, జాతి స్వీయ పాలన యొక్క ప్రమోషన్, సమాఖ్య జాతీయవాదం విషయాన్ని కనుగొనే సమర్థత, భవిష్యత్తు రాజకీయాల ఏర్పాటు కోసం ప్రాంతం, ప్రాంతీయ మరియు ప్రాంతీయతత్వాలను రాజ్యాంగబద్ధంగా స్వయంప్రతిపత్తిగా నిర్వచించారు. అదనంగా, అప్రజాస్వామికంగా, ఫెడరల్ కు వ్యతిరేకంగా రాష్ట్రాలు వ్యవహరించకుండా ఉండటానికి సామాజిక స్వయంప్రతిపత్తిని పరిరక్షిస్తుంది. స్వయం ప్రతిపత్తి సదుపాయాలతో, వివిధ ప్రయోగాలను అనుమతిస్తుంది. నిజానికి పలు రకాల నమూనాలను అనుమతిస్తూ, యూనియన్ మోడల్ కోసం వివిధ అవకాశాలను పరిశీలిస్తుంది. 370 ఆర్టికల్ నుంచి ప్రతి ఆర్టికల్, ఐదవ మరియు ఆరవ షెడ్యూల్ ప్రత్యేకమైన స్వయంప్రతిపత్తి నమూనాలు సూచిస్తుంది. అభివృద్ధి హక్కు, నిర్దిష్ట గుర్తింపు హక్కు మంజూరు మొదలుకుని స్వయంప్రతిపత్తి మేరకు ఉంటుంది. స్థానిక వ్యవహారాల నిర్వహణ, అభ్యర్థనకు కమ్యూనికేటర్ గా స్వయంప్రతిపత్తి వ్యవహరిస్తుంది. ఫెడరలిజం కేంద్రీకరణకు ఏకీకృతం చేస్తుంది. ఇది ఒక సమాఖ్యకు, ప్రజాస్వామ్యానికి మార్గంగా,వ్యవహరిస్తుంది. ఆర్టికల్ 40 యొక్క ఎసెన్స్ గ్రామీణ-పట్టణ పాలన, స్థానిక పాలనకు స్వయంప్రతిపత్తిని ఆర్టికల్ 40 తెలుపుతుంది. వికేంద్రీకరణకు, స్వయంప్రతిప్తికి వివిధ రూపాలను యూనియన్ మోడల్ అనుతిస్తుంది. భారత సమాఖ్య రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, సమాజం నుంచి వచ్చే ఒత్తిడిని తట్టుకుని, భారత ఫెడరలిజాన్ని గత ఆరు దశాబ్దాలకు పైగా పరిరక్షిస్తున్నది. బలమైన రాజ్యాంగ వ్యవస్థను రూపొందించడానికి ఫెడరల్, రాజకీయ సంస్కృతి రీ ఓరియెంట్ కావాల్సిన అవసరం ఉంది. భారత రాజ్యాంగ పరిధిలోనే సంస్థాగతమైన నిర్ణయాధికారానికి చోటు కల్పిస్తున్నది. అందుకే ఎప్పుడూ రాజ్యాంగం బలమైన శక్తిగా కనిపిస్తుంది. ■

*9వ పేజీ తరువాయి ...*

## భిన్నత్వాన్ని సమాదరించడమే భారత విజయాలకు కారణం

భిన్నత్వంలో, వైవిధ్యంలో ఇంతటి సుదీర్ఘ అనుభవం ఉన్న భారత్ ఆదర్శంగా నిలిచి ప్రపంచానికి మార్గదర్శనాన్ని అందించగలదు. అయితే దీని ఐకమత్యానికి, ఏకత్వానికి దెబ్బతగులుతున్నది మాత్రం - ఆర్థిక అసమానతలకోణంలో, మతమౌఢ్యంలో, వర్గవైషమ్యాలలో. సంస్కృతి, మతం, జాతి పేరుతో మత ఘర్షణలు జరుగుతున్నాయి.

ఆధునిక సమాజాలు క్రమేణా బహుళ సాంస్కృతికంగా మారి పోతున్నాయి. అన్ని సమాజాల్లో మెజారిటీ వర్గ ప్రవర్తన పై నిఘా పెరుగుతున్నది. లౌకికి వాదం అంటే మైనారిటీల మత మౌఢ్యానికి చట్టబద్ధత కల్పించినట్లు కాదుకదా !

భాషా వైవిధ్యంకూడా భారత్‌లో మరో ఆసక్తి రేకెత్తించేకోణం. బహుళ భాషలు, భారత జీవనంలో ఒక భాగం. ఈ దేశంలో చాలామంది రచయితలు వారు రచన చేసే భాష మాట్లాడరు. మరో విశేషం- అవసరాన్నిబట్టి, ప్రాంతాన్ని బట్టి, పరిస్థితులను బట్టి ఒక వ్యక్తి పలుభాషలు, పలు యాసలు పలుకుతుంటాడు.

ఒక దశలో భాషోద్యమంవచ్చి దాని ప్రాతిపదికగా రాష్ట్రాల విభజన అన్నప్పుడు భారత ఐక్యత, సమగ్రతలకు అది పెను సవాల్ అని ఆందోళన చెందారు. అయితే అప్పటి నాయకత్వం చూపిన అసాధారణ ప్రతిభతో, ముందుచూపుతో భాషా రాష్ట్రాలు ఏర్పడినా అన్ని ప్రధాన భాషలను జాతీయ భాషలుగా గుర్తించడంతో దూదిపింజల్లాగా ప్రమాదం తేలిపోయింది.

భారతదేశం అన్న ఆలోచన, భిన్నత్వంలో ఏకత్వం అన్న ఆలోచన,కపటం లేకుండా అందరినీ కలుపుకుని పోవడం అన్న ఆలోచన...ఇవన్నీ కాలపరీక్షకు చరిత్ర పరీక్షకు తట్టుకుని నిలబడ్డాయి. మౌలిక మానవ హక్కులు, చట్టాలకు సంబంధించి లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిధిలో ఆర్థిక ప్రగతి సాధించడంతో, సామాజిక, రాజకీయ సాధికారత పొందడంలో భారత ప్రయోగ విజయవంతమయింది. అదే సకల దేశాల సమూహంలో భారతదేశాన్ని విశిష్ట స్థానంలో నిలబెట్టింది.

బహుళ జాతుల, సంస్కృతుల, సామాజిక సహజీవనంలో అమోఘంగా భారత ప్రయోగం విజయవంతమయింది. ఐరాస నివేదికలో కూడా ఇదే కనబడుతుంది. జాతుల వైవిధ్యం ఉన్న దేశాల్లో మైనారిటీల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కీలకమని చెబుతూ ఐరాస ఇచ్చే నివేదికల్లో భారత దేశాన్ని సజీవ దృష్టాంతంగా పేర్కొంటున్నది. ■

**విశేష వ్యాసం**

# డిజిటల్ ఇండియా కార్యక్రమం: ప్రజా పరిపాలనా సంస్కరణలకు ఒక విశిష్ట చొరవ

ప్రజా పరిపాలన సంస్కరణలు.. సమాచార, సాంకేతిక పరిజ్ఞానంతో పరిపుష్టమై వివిధ వర్గాలకు అనేక ప్రయోజనాలను, అవకాశాలను సృష్టిస్తుంది . ఆలాంటి ప్రయోజనాల ఉదాహరణల్లో.. ప్రతిస్పందన, ప్రభావంతం, సామర్థ్య రూపేణా ప్రభుత్వ సంస్థలను సంస్కరించడం ద్వారా నియంతృత్వ పోకడలను తగ్గించడం, మెరుగైన సమన్వయం, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం, పౌర కేంద్రంగా ఐసీటీ ఆధారిత ప్రభుత్వ సేవలను ఎక్కడైనా, ఎప్పుడైనా అందించడం (ద్వివేది ఎట్ అల్., 2013ఏబీ).

1990ల్లో భారతదేశం ఈ-గవర్నమెంటు రూపంలో అలాంటి సంస్కరణలను భారతదేశంలో ప్రవేశపెట్టినా, 2006లో ప్రారంభించిన జాతీయ ఈ-గవర్నెన్స్ ప్రణాళికతో తదుపరి వేగం పుంజుకుంది. అయినా... ఇప్పటికీ ఈ-గవర్నమెంట్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (యూఎన్ ఈ-గవర్నెన్స్ సర్వే) ప్రకారం భారతదేశం 117 దేశాల వెనకే ఉంది. గతంలో యోజనలో వచ్చిన ద్వివేది వ్యాసం ఎట్.అల్ (2013బీ) ప్రకారం జ్ఞాన సముపార్జిత ఆర్థిక వ్యవస్థగా, సమాచార స్రవంతిలో సమానత్వం సాధించడంలో భారతదేశం చేస్తున్న ప్రయత్నాల్లోని లోపాలను, వాటి కారణాలను ఎత్తిచూపడం జరిగింది. ఈ కారణాలకు ఉదాహరణలను కింది విధంగా ఉదాహరించడం జరిగింది: జిల్లా, రాష్ట్ర, కేంద్రస్థాయిల్లో ఐసీటీ ఆధారిత వ్యవస్థల్లోని లోటుపాట్లు, వ్యవస్థను సంపూర్తిగా సమన్వయం చేయడంలో వైఫల్యం, సుదీర్ఘ ప్రయత్న లోపం, స్థానికంగా లోపభూయిష్టంగా ఏర్పాటైన సాధారణ సేవా కేంద్రాలు (సీఎస్‌సీలు), అవగాహనా రాహిత్యం, ఈ-గవర్నెన్స్ సేవల వినియోగం, అందుబాటులోని లోపాలు, డిజిటల్ సంబంధిత జ్ఞాన రాహిత్యం, ప్రాంతీయ భాషల్లో ఈ-గవర్నెన్స్ సేవలు అందుబాటులో లేకపోవడం, ఈ-గవర్నెన్స్‌లో భద్రత, ప్రయివసీకి విశ్వాసం లోపించడం (ద్వివేది ఎట్ అల్., 2012, 2013బీ, రాణా ఎట్ అల్., 2013).

దీనితో పాటు గత యోజనలోని వ్యాసం అనేక సిఫార్సులను చేసింది. వాటిలో.. ప్రస్తుతం ఉన్న వ్యవస్థల మ్యాపులు తయారు చేయడం, కొత్తగా వస్తున్న వ్యవస్థలను సమగ్రపరుస్తూ జనజీవన స్రవంతిలోకి తీసుకొని రావడం, సేవ వితరణకు మొబైల్‌ను వేదికగా చేసుకోవడం, వాయిస్ బేస్డ్ మొబైల్ అప్లికేషన్లను అభివృద్ధి చేయడం, ఐసీటీ నైపుణ్యాన్ని దేశీయ ప్రజలు అంది పుచ్చుకోవడానికి అవసరమైన విస్తారమైన శిక్షణ ఇవ్వడం, సుదూర గ్రామీణ ప్రాంతాలకు కూడా చేరే విధంగా సీఎస్‌సీల సంఖ్యను పెంచడం, ప్రాంతీయ భాషల్లో కూడా ఈ-గవర్నెన్స్ అందుబాటులో ఉండడం, భారతీయ నేపథ్యంలో ఐసీటీ ఆధారిత ప్రజా పరిపాలన సంస్కరణలపై విశ్వాసం, నమ్మకం వృద్ధి చెందడానికి  అవసరమైన ఎలక్ట్రానిక్ వాతావరణాన్ని దేశంలో సృష్టించడం (ద్వివేది., 2013బీ).

ఇక ఇటీవలే ద్వివేది ఎట్ అల్ (2013బీ) గుర్తించిన పైన పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ భారత ప్రభుత్వం సరికొత్త విశిష్టమైన చొరవకు చర్యలను ప్రకటించింది. ఇక్కడినుంచి ఈ వ్యాసం మైలురాయి వంటి డిజిటల్ ఇండియా కార్యక్రమంపై దాన్ని సమర్థవంతంగా కొనసాగిస్తే కలిగే ప్రయోజనాలపై దృష్టి పెడుతుంది. ప్రజా పరిపాలన సంస్కరణలపై, భారతదేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిపై అది కలిగించే సానుకూల ప్రభావాన్ని విశ్లేషిస్తుంది.

**రేఖా మాత్రంగా డిజిటల్ ఇండియా కార్యక్రమం**

డిజిటల్ ఇండియా కార్యక్రమం (డిఐపి) భారతదేశాన్ని డిజటల్ ఆధారిత, సమాచార సమాజాన్ని ఆవిష్కరించే, జ్ఞాన

**యోగేష్ కె. ద్వివేది, నృపేంద్ర పి. రాణా, ఆంటోనిస్ సి. సిమింటిరాస్, బనితాలాల్**


సముపార్జిత ఆర్థిక వ్యవస్థగా (డిఐ ప్రెజెంటేషన్, 2014, పీఐబీ, 2014) రూపాంతరం చెందడానికి వివిధ మంత్రిత్వశాఖల మధ్య అనుసంధానంతో కూడుకున్న ఓ బృహత్ ప్రయత్నంగా చెప్పవచ్చు. జాతీయ ఈ–గవర్నెన్స్ ప్రణాళికను మరోమారు భారీ స్థాయిలో ఆవిష్కరించే ప్రయత్నమే డిజిటల్ ఇండియా కార్యక్రమం. దీన్ని భారత ప్రభుత్వానికి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్‌మెంటు రూపొందించగా దీనికి 2014 ఆగస్టు 20వ తేదీన కేంద్ర మంత్రివర్గం వేయి కోట్లను కేటాయించింది. 2018 నాటికి నిర్దేశిత లక్ష్యాలను పరిపూర్తి చేసే విధంగా రూపకల్పన జరిగింది. ఈ అతి భారీ సంస్కరణల ప్రధాన లక్ష్యం అంతానూ ప్రభుత్వ ప్రక్రియలను సమూలంగా డిజిటల్ రూపంలో మార్చివేస్తూ అన్ని ప్రభుత్వ సేవలు ఎలక్ట్రానిక్ రూపంలో అందరికీ అందుబాటులో ఉంటూ అదే సమయంలో నూతన ఉపాధి అవకాశాలను సృష్టించడంగా ఉంది (డిఐ ప్రెజెంటేషన్, 2014, పీఐబీ, 2014).

**డీఐపీ విజన్ అంతనూ మూడు ప్రధానమైన రంగాల్లో కేంద్రీకృతమైంది.** 1. ప్రతి పౌరుడి ఉపయోగానికి వీలుగా మౌలిక సౌకర్యాల కల్పన, 2. ప్రజా కోరిక మేరకు ప్రభుత్వ సేవలు, పరిపాలన, 3. పౌరులకు డిజిటల్ ఆధారిత సాధికారతను ఇవ్వడం (డిఐ ప్రెజెంటేషన్, 2014, పిఐబి, 2014). డిజిటల్ ఇండియా కార్యక్రమంలోని ఈ మూడు రంగాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ తదుపరి పేరాల్లో విశదీకరించడం జరిగింది.

మొదటి ప్రాధాన్యత అయిన ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు ఒక ఉపయోగంగా ఉంటే అందులో.. పౌరులందరికీ డిజిటల్ ఆధారిత సాధికారత కల్పించడానికి అన్ని గ్రామ పంచాయితీలకు హై స్పీడ్ ఇంటర్నెట్‌ను అందుబాటులోకి తీసుకొని రావడం, కీలకమైన డిజిటల్ గుర్తింపు సౌకర్యాన్ని (ఉదాహరణకు యూనిక్, జీవితకాల, అధికారయుతమైన) పౌరులకు కల్పించడం, ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం బ్యాంకులు, మొబైల్ ఫోన్ వంటి సాధనాల్లో డిజిటల్ రూపంలో ఆర్థిక కార్యకలాపాలను పౌరులు సాగించేలా అవకాశాలు కల్పించడం, సీఎస్‌సీని అందుకోవడానికి వీలుగా స్థానికంగా ఉండే ఏర్పాటు చేయడం, సేవలను పౌరుల వద్దకు తీసుకెళ్లడానికి బహుళార్థక వ్యవస్థలను ఏర్పాటు చేయడం, దేశంలో సురక్షితమైన సైబర్ స్పేస్‌ను సృష్టించడం ద్వారా ఎలక్ట్రానిక్ సేవలను విస్తారంగా వినియోగించుకోవడం సాధ్యం అవుతుంది (డిఐ ప్రెజెంటేషన్, 2014, పీఐబీ, 2014)

రెండో ప్రాధాన్యత అయిన ప్రజా కోరిక మేరకు పరిపాలన, సేవలను అందించడానికి కింది వాటిని అనుసరించాల్సి ఉంటుంది: పరిపాలన పరిధులు, పరిపాలనా విభాగాల మధ్య నిరంతర సమగ్రతను సాధించడం ద్వారా అనేకానేక ప్రభుత్వ సేవలను సింగిల్ విండో విధానంలో తేలికగా వివిధ వర్గాలకు అందించడం, అలాంటి ప్రభుత్వ సేవల వాస్తవిక కాల వ్యవధిలో లభ్యం అయ్యేలా చూడడానికి ఆన్‌లైన్, మొబైల్ ప్లాట్‌ఫామ్‌లను వాడుకోవాలి. సమాచారాన్ని తేలిగ్గా అందుకోవడానికి వీలుగా ప్రజలకు సంబంధించిన అనేకానేక అంశాలను "క్లౌడ్" రూపంలో నిక్షిప్తం చేయాలి. దీంతోబాటు, వ్యవహారాలను మరింత సరళం చేయడానికి అన్ని ప్రభుత్వ సేవలను డిజిటలైజ్ చేస్తే అన్ని ఆర్థిక లావాదేవీలన్నీ ఎలక్ట్రానిక్ రూపంలోకి వచ్చేస్తాయి. చివరగా, ఎలక్ట్రానిక్ ప్రభుత్వ వ్యవస్థలను సమగ్రపరుస్తూ అభివృద్ధి, నిర్ణయాత్మక మద్దతుకు వినియోగించాలి (డిఐ ప్రెజెంటేషన్, 2014, పిఐబి, 2014).

మూడవ ప్రాధాన్యత అయిన డిజిటల్లీ ఆధారిత పౌర సాధికారత సాధించడానికి.. భారత ప్రజల్లో డిజటల్ జ్ఞానాన్ని పెంపొందించాలి, అందరికీ తేలికగా, అంతరాయాల్లేని డిజిటల్ వనరులను అందుబాటులో ఉంచాలి, అన్ని ప్రభుత్వ పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు, సేవలు క్లౌడ్‌లో లభ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలి. అన్ని రకాలైన డిజిటల్ వనరులు, డిజిటల్ వినియోగం, డిజిటల్ వినిమయం పాంతీయ భాషల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలి, సమీకృత పాలనను అభివృద్ధి చేసే క్రమంలో సంయుక్త డిజిటల్ వేదికలను సృష్టించాలి, వ్యక్తులకు సంబంధించిన అన్ని ప్రభుత్వ సమాచారాల్ని క్లౌడ్ రూపంలో అందుబాటులో ఉంచాలి (డిఐ ప్రెజెంటేషన్, 2014, పిఐబి, 2014).




**ఫిగర్ 1. డిజిటల్ ఇండియా కార్యక్రమం: మూడు ప్రాధాన్యత రంగాలు, తొమ్మిది కీలకాంశాలు.**

డీఐపీ తొమ్మిది కీలకాంశాలను గుర్తించగా అవన్నీ పైన పట్టికలో పేర్కొన్న విధంగా మూడు ప్రాధాన్యత రంగాల్లో లక్ష్యాలను సాధించేవే! ఈ తొమ్మిది కీలకాంశాలు 1. బ్రాండ్‌బాండ్ హైవేస్, 2. మొబైల్ కనెక్టివిటీ కోసం యూనివర్సల్ యాక్సెస్, 3. పబ్లిక్ ఇంటర్నెట్ యాక్సెస్ కార్యక్రమం, 4. ఈ–గవర్నెన్స్: సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రభుత్వాలను సంస్కరించడం, 5. ఈ–క్రాంతి: ఎలక్ట్రానిక్ రూపంలో సేవలను అందించడం, 6. అందరికీ సమాచారం, 7. ఎలక్ట్రానిక్స్ తయారీ, 8. ఉద్యోగ కల్పనకు ఐటీ రంగం, 9. ఎర్లీ హార్వెస్ట్ ప్రోగ్రామ్స్ (డిఐ ప్రెజెంటేషన్, 2014, పిఐబి, 2014).

జాతీయ సమాచార మౌలిక సదుపాయ కల్పన సమగ్రపరుస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్రాండ్‌బాండ్‌ను అందుబాటులోకి తీసుకొని

రావడానికి బ్రాండ్‌బాండ్ హైవేస్ ఒక కీలకాంశంగా ఉంటుంది. రెండో కీలకాంశం అంతరాయాల్లేని మొబైల్ కనెక్టివిటీని సాధించడం లక్ష్యంగా ఉంటే, మూడో కీలకాంశం 2017 మార్చి నాటికి దేశంలోని 2,50,000 గ్రామాల్లో స్థానికగా సీఎస్‌సీలను ఏర్పాటు చేయడంతో పాటు దేశంలోని 1,50,000 పోస్టాఫీసులను రానున్న రెండేళ్లలో బహుళార్థక సేవలను అందించే కేంద్రాలుగా మార్చడం. ఇక నాలుగో కీలకాంశం ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పాలనను సాంకేతిక పరిజ్ఞానం సాయంతో మార్చడం (ఉదాహరణకు ఈ-గవర్నెన్స్)తో పాటు "బిజినెస్ ప్రాసెస్ రీ-ఇంజినీరింగ్ (బీపీఆర్)ని అనుసంధానించడం ద్వారా దరఖాస్తులు సరళీకృతం అవడం, ఆన్‌లైన్ దరఖాస్తు, చేసుకున్న దరఖాస్తుల వాస్తవ స్థితిని తెలుసుకోవడం, ఆన్‌లైన్‌లోనే ప్రతిస్పందించడం, సేవలను సమగ్రీకరించడం, వేదికలను ఆధునీకరించడం, కార్యకలాపాలను స్వయం చోదకంగా చేయడం, ఆటోమేటెడ్ పబ్లిక్ గ్రీవియెన్స్ వ్యవస్థను ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయడం (డిఐ ప్రెజెంటేషన్, 2014, పిఐబి, 2014).

అయిదో కీలకాంశం ప్రభుత్వ సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొని రావడంలోని సంక్లిష్టతలను పరిష్కరిస్తుంది. ప్రభుత్వ సేవలను ఎలక్ట్రానిక్ రూపంలో ఈ-క్రాంతి వంటి వాటి ద్వారా వివిధ వర్గాలకు ఈ-విద్య, ఈ-ఆరోగ్యం లాంటివి, జీఐఎస్ ఆధారిత నిర్ణయాత్మక ప్రణాళికకు సాంకేతిక పరిజ్ఞాన సృష్టి, ఆన్‌లైన్‌లోనే వ్యవసాయ ఇన్‌పుట్‌లను ఆర్డర్ చేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని, భద్రతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఈ-విచారణ, ఈ-జైలు, ఈ-పోలీస్, ఈ-కోర్టు, మైక్రో ఏటీఎమ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా సమీకృత ఆర్థికాభివృద్ధి సాధించడం. ఆరో కీలకాంశం అందరికీ సమాచారాన్ని అందించడానికి ఆన్‌లైన్‌లో ప్రభుత్వ సమాచారాన్ని, అధికారిక పత్రాలను ఉంచుతూ సామాజిక మాధ్యమాల్లో ప్రజా ప్రతిస్పందన మేరకు తాజా సమాచారాన్నిఇస్తూ, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు ఆన్‌లైన్‌లోనే సందేశాలనుపంపాలి (ఈప్రయోజనాన్ని సాధించడానికి ఇప్పటికే పోర్టల్‌ను ప్రారంభించడం జరిగింది) (డిఐ ప్రెజెంటేషన్, 2014,పిఐబి, 2014).

ఏడవ కీలకాంశం 2020 నాటికి దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేకుండా దేశంలోని పౌరులందరి అవసరాలకు తగినంతగా ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయడం. అయితే ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఇప్పటికే ఉన్న వ్యవస్థలు సరిపోవు కాబట్టి, ఈ మైలురాయిని సాధించడానికి అనేకానేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయి. ఇక ఎనిమిదవ కీలకాంశం డీఐపీలో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నది ఐసీటీ ఆధారిత ఉద్యోగ కల్పన కోసం చిన్న పట్టణాలు, గ్రామాల్లో ఐటీ రంగంలో ఉద్యోగాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రజలకు శిక్షణ ఇస్తోంది. దీని కోసం ఇప్పటికే ఈశాన్య రాష్ట్రాల్లో డిజిటల్ సేవలను అందించడానికి ఏజెంట్లకు శిక్షణ ఇస్తోంది. తద్వారా సుస్థిరమైన వాణిజ్య కార్యకలాపాలను సాగించే ఐటీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో పాటు అక్కడి టెలికామ్ ప్రొవైడర్లు కూడా స్థానిక ప్రజలకు వారికి వారుగా శిక్షితులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. చివరగా తొమ్మిదో కీలకాంశం ఈజీ హార్వెస్ట్ ప్రోగ్రామ్స్.. ఇందులో భాగంగా ప్రభుత్వ సందేశాలను, సమాచారాన్ని ఈ-గ్రీటింగ్స్ వంటి వాటి ద్వారా ప్రజలకు చేరువ కావడానికి ఐటీ ప్లాట్‌ఫారాలను అభివృద్ధి చేయడం ఇప్పటికే మొదలైంది. ప్రభుత్వ కార్యాలయాల్లో బయో మెట్రిక్ అటెండెన్స్ కూడా అమల్లో వస్తోంది. ఎర్లీ హార్వెస్ట్ ప్రోగ్రామ్‌లోని తొలి దశల్లోని లక్ష్యాలను ఇప్పటికే సాధించడం జరిగింది. (డిఐ, ప్రెజెంటేషన్, 2014, పిఐబి, 2014).

**మదింపు ముగింపు మరియు కొన్ని సిఫార్సులు**

డిజిటల్ ఇండియా చర్యలకు 'ప్రత్యేకమైనవి', 'మైలురాయి' వంటి పదాలను మేము చైతన్యపూరితంగానే ఎందుకు వినియోగిస్తున్నామంటే.. దాని స్వభావంలో సమీకృతమైంది, విశిష్టమైంది కావడమే కాకుండా సుదీర్ఘకాలికంగా సుస్థిరమైన లక్ష్యాలపై ఆధారపడి ఉంది. డీఐపీ దేన్నైతే లక్ష్యంగా పెట్టుకుందో అది ఎందుకు విశిష్టమైంది అంటే.. అన్ని అంశాలకు సంబంధించి ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటూ ఉదాహరణకు మౌలిక సౌకర్యాల అభివృద్ధి, సమగ్రత, పాలనతో అనుసంధనమైన ఎలక్ట్రానిక్ సేవలను స్థిరీకరించడం, పౌరులందరికీ డిజిటల్ జ్ఞానాన్ని అందిస్తుంది. పట్టిక ఒకటిలో పేర్కొన్న విధంగా మౌలిక సౌకర్యాలు, ఈ-సేవలను స్థిరీకరించడంతో వీటికి పాలనతో తోడైతే పౌరులందరికీ నిజమైన డిజిటల్ సాధికారత సాధ్యమవుతుంది. అందుకని వీటిలో ఏ ఒక్కదానిలో లోపమున్నా అది భారతావనిని డిజిటల్ ఇండియా రూపాంతరం చెందించడంలో ఆవరోధంగా నిలుస్తుంది. అంతకన్నా మరీ ముఖ్యమైన విషయం ఏంటంటే.. డిజిటల్ సాక్షరాస్యతపై వాస్తవికంగా దృష్టి పెట్టడం ద్వారా మౌలిక సౌకర్యాల కల్పన, ఈ-సేవల స్థిరీకరణ అన్నవి ఎప్పుడు విలువ లేకుండా పోతాయంటే.. అంతిమంగా వినియోగదారులకు అందే వాటిపై అవగాహన లేకుండా పోయినప్పుడు, ఐసీటీ ఆధారిత వ్యవస్థల్లో విశ్వాసం, అవసరమైన నైపుణ్యం లేకుండా పోయినప్పుడు అని చెప్పాల్సి ఉంటుంది. డీఐపీ అన్నది సమీకృతమైందని, అది కేవలం పట్టణ ప్రాంతాల అభివృద్ధిపైనే దృష్టి సారించదని అర్థం చేసుకోవాలి. అంతకన్నా, గ్రామీణ ప్రాంత ప్రజానీకం అభివృద్ధికి సమానమైన లేదా అంతకన్నా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అనుకున్న విధంగా దీన్ని విజయవంతంగా అమలు చేస్తే, (బ్రాండ్‌బాండ్, మొబైల్, ప్రజా అంతర్జాల కేంద్రాల ద్వారా) ఇంటర్నెట్ అనుసంధానం అన్నది పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న డిజిటల్ అంతరాన్ని పూరిస్తూ, సమీకృతమైన, సమానమైన సమాచారం అందుబాటులో ఉండే సమాజం, జ్ఞానపూరితమైన ఆర్థిక వ్యవస్థ ఆవిర్భవిస్తాయి.

దీన్ని మేము "మైలురాయి" అని ఎందుకంటున్నామంటే, దీని స్థాయిని (అవకాశం, బడ్జెట్, ప్రయోజనాలు, పూర్తి చేయడానికి అవసరమైన కాలవ్యవధి) దృష్టిలోకి తీసుకొని, దీని మారే స్వభావాన్ని, అదే విధంగా భారీ స్థాయిలో నైపుణ్య వృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తే.. డీఐపీ 1.7 కోట్ల ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తుంది మరియు 8.5 కోట్ల పరోక్ష ఉద్యోగాల సృష్టి జరుగుతుంది (డీఐ ప్రెజెంటేషన్, 2014, పిఐబి, 2014). గతంలోని ఏ డిజిటల్ చర్యలు కూడా తాజా డీఐపీ స్థాయికి సమానం కావు. డీఐపీకి ఉన్న భారీ స్థాయి, పరిమాణం కారణంగానే అతి పెద్ద అంతర్జాతీయ సంస్థలైన గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు, నాస్కామ్ వంటి సంస్థలు ప్రత్యేక ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. దీనికి తోడు, ఇది అతి పెద్ద మైలు

రాయి ఎందుకవుతోందంటే.. గ్రామీణ ప్రాంతాల్లో కూడా చిల్లర వర్తకం రూపరేఖలు, వేగం.. ఎలక్ట్రానిక్స్ వాణిజ్యం, డిజిటల్ మార్కెటింగ్‌తో మరింత విస్తారమవుతోంది (దీన్ని ఎక్కువగా డిజిటల్, సోషల్ కామర్స్‌గా పిలవాల్సి ఉంటుంది). దీని వైశిష్ట్యం, మైలురాయి స్వభావాల కారణంగా డీఐపీని పారిశ్రామిక వర్గాలు, జాతీయ, అంతర్జాతీయ ప్రసారమాధ్యమాలు అభినందిస్తున్నాయి.


ఈ కార్యక్రమం ఉద్దేశిత లక్ష్యాలు కేవలం డీఐపీని ఏ కొంచమో, పూర్తిగానో అమలు చేయడం ద్వారానే సాధ్యమవుతాయి. ప్రస్తుతం భారతదేశంలో సుస్థిరమైన, బలమైన ప్రభుత్వం ఉన్నందున డిజిటల్ ఇండియా కార్యక్రమంలోని అత్యధిక భాగం (సాంకేతికంగా, మౌలిక సౌకర్యాల కల్పనల కోణంలో) అత్యధిక భాగం అమలు అవుతుందని, ఇప్పటికే ఇందులోని అనేక అంశాలు ఆచరణ రూపం దాలుస్తున్నాయని చెప్పాలి. ఉదాహరణకు, దశల వారీగా ఉద్యోగుల అటెండెన్స్ కోసం బయో మెట్రిక్ టెక్నాలజీని అమలు చేయడం మొదలైంది. ఏది ఏమైనా, డిజిటల్ సాక్షరాస్యత, మానవ వనరుల అభివృద్ధి అనేక అంశాలు అందరికీ అందుబాటులోకి రావడానికి సుదీర్ఘంగా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. డిజిటల్ సాక్షరాస్యతను పూర్తిగా ప్రభావంతమైన స్థాయికి తీసుకెళ్లడానికి నైపుణ్య వృద్ధి, అవగాహన కల్పించడంతో పాటు ప్రజల దృక్పథంలో మార్పు తీసుకొని రావడం అన్నవి అతి పెద్ద సవాళ్లుగా ఉంటూ, సంక్లిష్టమైన లక్ష్యంగా అనేక సంవత్సరాలు కృషి చేయాల్సి ఉంటుంది. దీని కోసం మేము ఓ స్పష్టమైన సిఫార్సును చేస్తున్నాం. ఒక క్రమబద్ధమైన, లక్షిత దృక్పథంతో డిజిటల్ సాక్షరాస్యతను ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రోత్సహించాల్సి ఉంటుంది.

అయినప్పటికీ ఒక ప్రత్యేకమైన, కనిష్ట కాల వ్యవధిలో డిజిటల్ సాక్షరాస్యతను సాధించడానికి ఎవరి వద్దా మంత్రదండం లేదు. మార్కెటింగ్ కోణంలో వ్యూహాత్మక లక్ష్యంతో ప్రభావంతంగా అమలు చేయడం ద్వారా డిజిటల్ సాక్షరాస్యతను సాధించడం జరుగుతుంది. రెండో పట్టికలో మార్కెటింగ్ ఓరియెంటేషన్‌తో కూడుకున్న ప్రజా భాగస్వామ్య ప్రణాళిక (సిమింటరాస్ ఎట్ అల్., 2014 నుంచి తీసుకున్నది) డిజిటల్ సాక్షరాస్యతను ప్రభావంతంగా ప్రోత్సహిస్తుంది. క్లుప్తంగా చెప్పాలంటే, ప్రజా భాగస్వామ్య ప్రణాళిక (సీఈఎఫ్) అన్నది ఐసీటీ సాక్షరాస్యత ఆధారిత ప్రజలను, ఐసీటీ అనుసంధాన సేవల వినియోగంలో వివిధ స్థాయిలను వర్గీకరిస్తుంది. సీఈఎఫ్ అన్నది ఐసీటీ వినియోగంలోని వ్యత్యాసాలను గుర్తిసుంది. ఎలక్ట్రానిక్ కామర్స్‌లో పాల్గొనే వారిలో తక్కువ వినియోగం, అధిక వినియోగం ప్రాతిపదికన మూడు స్థాయిలుగా, డిజిటల్ వినియోగంలో రెండు స్థాయిలను (అనుబంధ భాగస్వామ్యం, నిరంతర భాగస్వామ్యం) ఆధారంగా చేసుకొని రూపొందించిన ప్రత్యక్ష వ్యూహాలు లక్షితంగా చేసుకున్నది.. 1. వినియోగదారులు కాని వారిని వినియోగదారులను చేయడం, 2. తక్కువ వినియోగం చేసేవారిని అధిక వినియోగదారులుగా మలచడం, 3. అనుసంధానమైన పౌరులను, నిరంతర భాగస్వామ్యంలోకి తీసుకొని రావడం (సిమింటరాస్, ఎట్ అల్., 2014, పే.2). సీఈఎఫ్ గురించి మరింత సమాచారం, లోతైన అవగాహన కోసం పాఠకులు సిమంటరాస్ ఎట్ అల్ (2014) వ్యాసాన్ని చదవాల్సిందిగా కోరడమైంది.

డీఐపీకి భిన్నాభిన్నమైన దృక్పథాలున్నాయి. వాటిలో బ్రాండ్‌బాండ్, మొబైల్, ప్రజా అంతర్జాల కేంద్రాల ద్వారా ఇంటర్నెట్ అనుసంధానాన్ని సాధిస్తూ సీఎస్‌సీల ద్వారా ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొని రావాలి. ఇవన్నీ డిజిటల్ అంతరాన్ని పూరించడానికి ప్రభావంతమైన సాధనాలుగా గుర్తించడం జరిగింది. తద్వారా డిజిటల్ సమీకృత అభివృద్ధి సాధించడం సాధ్యమవుతుంది. ఏదిఏమైనా, ఈ దశలో అతి పెద్ద అడ్డంకి ఒకటి ఉందని మనమందరం గుర్తించాల్సి ఉంటుంది. దేశంలోని అత్యధిక గ్రామాలకు విద్యుత్ సరఫరా లేదు, లేదా దేశంలో అత్యధిక భాగంలో కరెంటు కోతలు అతి సాధారణమైనవి. ఆ విధంగా, నిరంతర విద్యుత్ సరఫరా లేకపోతే..ఇంటింటికీ ఇంటర్నెట్ కనెక్షన్లు, సీఎస్‌సీలు, ప్రజా అంతర్జాల కేంద్రాలు ఎక్కువగా ఉపయోగకరంగా ఉండవు (అందువలన దీనిపై పెట్టే అన్ని పెట్టుబడులు అంతంతమాత్రంగానే ఉంటాయి). ఇంటర్నెట్ అందుబాటులో ఉండే కేంద్రాలకు కనీసంగా పవన విద్యుత్, సౌరశక్తి వంటి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అయినా సరే నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి. సీఎస్‌సీలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి, వారంలో ఇరవై నాలుగు గంటలూ ప్రభుత్వ సేవలను ఎలక్ట్రానిక్ రూపంలో అందుబాటులో ఉంచడానికి ప్రతి ఒక్క సీఎస్‌సీకి తగిన సామర్థ్యంతో సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీని ద్వారా సుస్థిరమైన, నిరంతర డిజిటల్ సాధికారత ప్రజలకు లభ్యం కావడంతో పాటు, ప్రత్యామ్నాయ శక్తి వనరులపై ప్రజల్లో కూడా తగినంత అవగాహన పెరుగుతుందని భావిస్తున్నాము.

విస్తృతస్థాయిలో ఆన్‌లైన్ ఓపెన్ కోర్సులను ప్రవేశపెట్టాలని, వాటిని అభివృద్ధి చేయాలని, ప్రోత్సహించాలని డీఐపీలో ఓ ప్రొవిజన్ కూడా ఉంది. ఈ ప్రొవిజన్‌ను విస్తారంగా అమలు చేయడం ద్వారానే దీని ఫలితంగా ఇంకా తేలాల్సి ఉంది. ఇలాంటి వినూత్న చర్యలను విస్తారంగా అమలు చేయడానికి అన్ని వైపులా సమూలమైన మార్పు రావాల్సి ఉంటుంది. దీని కోసం, దీని అభివృద్ధిలో వినియోగదారుని భాగస్వామ్యం ఎంతైన అవసరం. దీంతోపాటు, దీన్ని విస్తారమైన రూపంలో అమలు చేయడానికి ముందుగా 'ఎథ్నోగ్రాఫిక్' పరిశోధనకు అనుబంధంగా కొన్ని భారీ పైలెట్ ప్రాజెక్టులను చేపట్టాలి.

ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలల్లో ప్రత్యేకించి భారత్ వంటి అభివృద్ధిచెందుతున్న దేశాల్లో ఇది అంత సాధ్యమయ్యే అంశం కాదు. డిజిటల్ టెక్నాలజీలను వినియోగించడానికి తగిన శిక్షణ ఉపాధ్యాయులకు ఉండదు. ఈ నేపథ్యంలో, దేశంలోని పాఠశాలలను బ్రాండ్‌బాండ్‌తో అనుసంధానం చేసినంత మాత్రాన ఆశించిన ఫలితం రాదు. డిజిటల్ టెక్నాలజీని ఏ విధంగా వినియోగించాలో ముందుగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలి. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులను ఇందులో భాగస్వాములను చేయాలి. బహుశా అందుకేమో... దక్షిణ కొరియాలోని అధ్యయనాన్ని ఓ కొలమానంగా తీసుకోవచ్చు. దక్షణి కొరియా డిజిటల్ సాక్షరాస్యతలో అగ్రభాగాన ఉన్న దేశాల్లో ప్రముఖమైంది. విస్తారంగా బ్రాండ్ బ్రాండ్ కనెక్టివిటీ సాధించడంలో దక్షిణ కొరియాలో పాఠశాలల కీలక పాత్ర పోషించాయి. అందుకనే ఇటీవలి ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఈ-గవర్నమెంట్




**పట్టిక 2: పౌర భాగస్వామ్య ప్రణాళిక (సీఈఎఫ్) అన్నది డిజిటల్ సాక్షరాస్యతను ప్రభావంతంగా ప్రోత్సహించడానికి ఉద్దేశించినది (వనరు: సిమింటిరాస్ ఎట్ అల్., 2014, పే.4 నుంచి తీసుకోవడమైంది)**

డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో దక్షిణ కొరియా నెంబర్ వన్ స్థానంలో నిలిచింది (యూఎన్ ఈ–గవర్నమెంట్ సర్వే, 2014). పాఠశాల స్థాయిలోనే ఐసీటీ నైపుణ్యాన్ని పెంపొందించడం, ఈ–బుక్స్ వినియోగం పెంచడం, బ్రాండ్ బాండ్ కనెక్టివిటీని అందుబాటులో ఉంచడం ద్వారా భారతీయ చిన్నారులు డిజిటల్ పౌరులుగా తయారవుతూ తద్వారా రాబోయే ఇరవై సంవత్సరాల్లో డిజిటల్ అంతరాన్ని సమూలంగా నిర్మూలించడం సాధ్యమవుతుంది.

అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, డీఐపీ కింద ఒక రంగాన్ని పూర్తి కవర్ చేయడం సాధ్యమవుతుంది వివిధ అంశాలు పరిపూర్తి అయిన దాని మదింపు సాధ్యం అవుతుంది. ద్వివేది ఎట్ అల్ (2013, పే.33) వాదిస్తున్నది ఏంటంటే.. "అనుకున్న ఫలితాన్ని ఎంతమేరకు సాధించామన్నదాన్ని మదింపు వేసే క్రమంలో భవిష్యత్ ఎలక్ట్రానిక్ సేవల అభివృద్ధికి అవసరమైన పాఠాలు ఏమున్నాయో గుర్తించాల్సి ఉంటుంది. ప్రభావంతమైన మదింపు లేకుండా, ఇలాంటి తప్పులే పునరావృతం అవుతుంటాయి". భారత్ వంటి అన్ని రంగాల్లో అవినీతి వ్యాపించిన దేశాల్లో మూడో కన్ను ద్వారా అన్ని ప్రాజెక్టులను మదింపు వేయడం వేయడం కష్టం అవడం చేత డీఐపీ సరైన దిశగా ప్రయాణిస్తుందని గుర్తించడం కూడా సంక్లిష్టమైందే. మూడో కన్ను సహాయంతో (భారత్, విదేశాల్లోని అత్యున్నత విద్యా సంస్థల పరిశోధకులు) అన్ని విడి ప్రాజెక్టులను ఒక పద్ధతి ప్రకారం తీవ్రమైన, స్వతంత్రమైన మదింపు చేయాలి. అయితే దురదృష్టవశాత్తు, ప్రస్తుతం ఏ కొంచమో లేకపోతే అసలే అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు.

ఇకపోతే.. డాక్టరేట్ చేసే విద్యార్థులకు డీఐపీ ఓ వర ప్రదాయనిగా చెప్పాలి. వారికి అనంతమైన అవకాశాలు అనేక రంగాల్లో (సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్యం, మేనేజ్‌మెంట్, సామాజిక శాస్త్రాలు) తెరిచి ఉన్నాయి. విభిన్న అంశాలపై, పలు రంగాలపై పరిశోధనలు చేయడానికి అత్యంత అనుకూలమైన, అసమానమైన వాతావరణం నెలకొంది. ఈ పరిశోధనల కారణంగా డీఐపీ విజయవంతంగా అమలు కావడమే కాకుండా.. విభిన్న విషయాలపై, పలు రంగాలపై చేసే పరిశోధనలకు అభివృద్ధికి దోహదపడడమే కాకుండా... విద్యారంగ పాండిత్యం ప్రభుత్వ, ప్రవేయిటు రంగాలకు మరింత చేరువయ్యే సువర్ణావకాశం లభించింది. ఆ విధంగా, డీఐపీలో అత్యంత ఆవశ్యమైన అకడమిక్ మదింపు అన్న అంశం ప్రస్తుతం లోపించింది.

భారతదేశం సమూల మార్పు ప్రయాణంపై మా అంతిమ ఆలోచనలను సమర్పిస్తున్నాం. అవి ప్రస్తుత భారత దేశాన్ని 2022 నాటికి డిజిటల్ ఇండియాగా రూపాంతరం చెందడానికి దోహదపడతాయి. డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా ఒక సమూల రూపాంతర ప్రయాణానికి భారత ప్రభుత్వం తెర తీసిందని చెప్పాలి. అయితే డిజిటల్ ఇండియా స్థాయిని పొందడానికి ప్రయాణించే మార్గం చూడాడానికి సజావుగా ఉన్నట్లు కనిపించినా.. అది సూటి అయిన దారి కాదని, మార్గమధ్యంలో అనేక అడ్డంకులు ఉన్నాయని ఇదివరకే చర్చించడం జరిగింది. అడ్డంకులను తొలగించడానికి జాతీయ సమాచార కేంద్రాన్ని (ఎన్ఐసీ) సంపూర్ణంగా సన్నద్ధం చేయలేదని అవి డిజిటల్ ఇండియా కార్యక్రమానికి అవరోధాలను కల్పిస్తాయని భావిస్తున్నాం. అందువలన, ఎన్ఐసీని నిజంగా సమూలంగా ప్రక్షాళన చేయడం ద్వారా ప్రస్తుతం లావా దశలో ఉన్న భారత దేశాన్ని సీతాకోకచిలుక వంటి డిజిటల్ ఇండియా ఆవిర్భావానికి మార్గం సుగమమం ఏర్పడుతుంది. ఏదిఏమైనా, మరో తదుపరి షరతు ఏంటంటే, ప్రయాణాన్ని మాత్రం ఎలాంటి ఆటంకాలు లేకుండా అంతిమ లక్ష్యం చేరేదాకా కొనసాగిస్తూనే ఉండాలి. ఈ ప్రయాణంలో మరో అతి ముఖ్యమైన అంశం ఏంటంటే.. భారతీయ ప్రజలను ఎప్పటికప్పుడు తాజా సమాచారంతో చైతన్యవంతులను చేస్తూ, వారి నైపుణ్యాలను పెంపొందిస్తూ, తత్సంబంధమైన శిక్షణ ఇస్తూ డిజిటల్ ఇండియా రూపాంతరానికి సన్నద్ధం చేయాలి.

డిజిటల్ ఇండియా కార్యక్రమం ప్రతిఫలంగా.. ఈ కార్యక్రమంలోని అన్ని దశల్లో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుంటే అందులో– అభివృద్ధి, అచరణ, అన్వయంతో డీఐపీని నిజమైన విప్లవాత్మక చర్యగా భావించవచ్చు. దేశ ప్రజలందరికీ సరైన మోతాదులో విద్యను, డిజిటల్ నైపుణ్యాన్ని అందిస్తే.. ఈ కార్యక్రమం కేవలం అది జాతిని డిజిటలైజ్ మాత్రమే చేయడం కాకుండా.. సామాజిక సమీకృతాన్ని సాధిస్తుందని తద్వారా డిజిటల్ సమీకృతం సాధిస్తూ దేశ ప్రజలందరినీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ.. ఒక ఉత్తమమైన జాతి ఆవిర్భావాన్ని సాకారం చేస్తుంది. ఆ విధంగా, డీఐపీ కేవలం ఒక ఆశావహ వాతావరణాన్ని మాత్రమే సృష్టించడం కాకుండా యావత్ భారతదేశానికి ఒక ఉత్తేజకరమైన అవకాశాలను కల్పిస్తుంది. ఈ స్వప్నాన్ని సాకారం చేసుకొనే క్రమంలో భారతీయ ప్రజల సాంస్కృతి పరివర్తన కూడా అత్యావశ్యమైందీనూ, వారి అలవాట్లలో మార్పు కూడా సంక్లిష్టమైంది అయినా.. డీఐపీ సృష్టికర్తలకు ఒక సవాలుగా ఉంటుంది.

ఈ కార్యక్రమం అనుకున్న ఫలితాలను సాధిస్తే అప్పుడు నూతన ఆర్థిక వ్యవస్థలో భారతదేశం సరైన స్థానాన్ని దక్కించుకుంటూ సుస్థిరమైన, సానుకూల దృక్పథం ఉన్న జాతీయ అభివృద్ధిని సాధిస్తుందని మేం అత్యంత విశ్వాసంగా నొక్కి వక్కాణిస్తున్నాం. దీని ద్వారానే అంతర్జాతీయంగా భారతదేశం పోటీ తత్వాన్ని పెంపొందించు కుంటుంది. భారతదేశ భవిష్యత్, డీఐపీ ఆశిస్తున్న విధంగా మహోజ్వలంగా ఉండబోతోంది. ■

# గిన్నెస్ బుక్‌లో జన ధన యోజన

గత స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించిన ప్రధానమంత్రి జనధన యోజన పథకం జనవరి 17 వ తేదీ నాటికి రికార్డు స్థాయిలో 11.5 కోట్ల వ్యక్తిగత పొదుపు ఖాతాలను తెరిపించి గిన్నెస్ బుక్ లోకి ఎక్కింది. ముందుగా నిర్ణయించిన లక్ష్యమైతే జనవరి 26 వ తేదీకి 7.5 కోట్ల ఖాతాలను తెరిపించాలని. దేశ వ్యాప్తంగా 21.02 కోట్ల కుటుంబాలను సర్వే చేసి ప్రభుత్వం అంచనాకు వచ్చింది. ఈ మొత్తం 11.5 కోట్ల బ్యాంక్ ఖాతాలలో 60 శాతం గ్రామీణ ప్రాంతాలలోనూ, 40 శాతం పట్టణ ప్రాంతాలలోనూ ఉన్నట్లు తెలిసింది. దీనిలో మహిళా ఖాతాదారుల సంఖ్య 51 శాతంగా ఉన్నది. ఉద్యమస్ఫూర్తితో జరిగిన ఈ కార్యక్రమంలో ఒక్క బ్యాంక్ తెరిపించిన అత్యధిక ఖాతాల సంఖ్య ఒక వారంలో 1,80,96,130 గా రికార్డు అయ్యింది. పది కోట్ల మంది కన్నా ఎక్కువమంది లబ్ధిదారులకు రూపే కార్డులు ఇచ్చారు. వీరందరికీ తలా ఒక లక్ష రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుంది. అంతేకాక, ప్రతి లబ్ధి దారునికీ రూ. 30,000/- ల జీవితబీమా సౌకర్యం కూడా ఉంటుంది. ఈ ఖాతాల ద్వారా రూ. 9,188 కోట్ల రూపాయల డిపాజిట్లు వసూలు అయ్యాయి. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ అరుణ్ జైట్లీ మాట్లాడుతూ ........ దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక నూతన పంథాను ప్రారంభించిందనీ, దీని ద్వారా నేరుగా నగదు బదిలీ పథకానికి వెసులుబాటు ఉంటుంది కనుక, అక్రమ నగదు లావాదేవీలకు తావు ఉండదనీ అన్నారు. వంట గ్యాస్ నగదు బదిలీ పథకం పహల్ క్రింద నవంబర్ 15, 2014 తరువాత, రూ. 1,757/- కోట్ల రాయితీ మొత్తాన్ని లబ్ధిదారులకు అందించామని ఆయన అన్నారు. ఇంతవరకూ నేరుగా నగదు బదిలీ విధానం క్రింద 19 పథకాలను అమలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను కూడా ఈ విధానాన్ని అనుసరించమని సూచించినట్లు కూడా ఆయన తెలియచేసారు. దేశ ప్రజలందరికీ బ్యాంక్ ఖాతాల సౌకర్యాన్ని అందించేందుకు 1.23 లక్షల మంది బ్యాంక్ మిత్ర అనే బ్యాంక్ కరెస్పాండెంట్లను దేశ వ్యాప్తంగా నియమించారు.

### జాతీయ వ్యాజ్యాల విధానం

దేశ వ్యాప్తంగా అన్నీ న్యాయ స్థానాల్లోనూ ప్రభుత్వ వ్యాజ్యాలు భారీగా పేరుకుపోతున్న దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వం ఒక జాతీయ వ్యాజ్య విధానాన్ని ప్రకటించింది. తద్వారా కేసుల పెండింగ్ సమయాన్ని 15 సంవత్సరాల నుండి మూడు సంవత్సరాలకు తగ్గించడం వీలవుతుంది. ప్రజల హక్కులను కాపాడటం ప్రభుత్వ విధి అనేది దీని ప్రధాన అంతఃసూత్రం. ప్రభుత్వం తనంత తాను వ్యాజ్యాలకు వీలు కల్పించరాదనీ, అయినప్పటికీ తుది నిర్ణయాన్ని న్యాయస్థానాలకే వదిలిపెట్టాలని ఈ విధానం లక్ష్యం.

ప్రతి చిన్న విషయానికీ, కోర్ట్ లో తేల్చుకుందాం అనే ఆలోచనా విధానానికి స్వస్తి చెప్పాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వ పథకాల, కార్యక్రమాల అమలులో ఎదురౌతున్న ఆటంకాలను తొలగించాలని జాతీయ న్యాయ సంస్కరణల లో నిర్దేశించిన సూత్రాన్ని ప్రభుత్వం తరపున ఆయా వ్యాజ్యాలను చూస్తున్న అధికారులు జ్ఞప్తిలో ఉంచుకోవాలి. సంక్షేమం, సంస్కరణలు, బలహీన వర్గాలు, వృద్ధుల విషయాల పట్ల సాను భూతితో వ్యవహరించాలి.

ఈ జాతీయ వ్యాజ్య విధానం విజయ వంతం కావాలంటే కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ, అన్నీ ప్రభుత్వ విభాగాల అధికార్లు, లా ఆఫీసర్లు, ప్రభుత్వ న్యాయవాదులు వంటి అందరు సంబంధిత వ్యక్తులూ వారి వారి పాత్రలను సకారాత్మకంగా నిర్వహించాలి. విభాగాధికారులు నోడల్ అధికారులను నియమిస్తారు. బాధ్యతా యుతమైన వర్తనమే ఈ విధానానికి గీటురాయి. ఈ విధాన అమలును పర్యవేక్షించడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. వివిధ అంశాలలో ప్రత్యేక ఆసక్తి, నిపుణత గలిగిన ఉద్యోగులను పరీక్షించి ఈ సంఘంలో ఎంపిక చేస్తారు. ప్రభుత్వ న్యాయవాదు లందరికీ కంప్యూటర్లు, అంతర్జాల సదుపాయం వంటి ఆవశ్యకాలను అందచేస్తారు. కేసుల క్రోడీకరణకు ప్రభుత్వ న్యాయవాదులందరికీ ఉమ్మడి సదుపాయాలు కలగచేస్తారు. ఇలా ఏర్పాటు చేసిన నోడల్ అధికారులు ఆయా విధానాలకు అనుగుణంగా వ్యాజ్యల పరిష్కారానికి బాధ్యత వహిస్తారు. ఏ ఒక్క కేసు కూడా దారి తప్పకుండ క్లోజ్ గా పర్యవేక్షిస్తారు. ప్రభుత్వం తరపున ఏ న్యాయవాది అయినాతప్పుడు సమాచారాన్ని, సరిగా చూపని సమాచారాన్ని న్యాయస్థానానికి అందచేస్తే, తగిన చర్యలు తీసుకుంటారు. వ్యాజ్యాలను అకారణంగా వాయిదాలు వేస్తుంటే నోడల్ అధికార్లు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తారు.

**ప్రజోపయోగ్య వ్యాజ్యాలు:** ప్రజోపయోగ్య వ్యాజ్యాల (Public Interest Litigations-PIL) పట్ల ప్రభుత్వ న్యాయవాదులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మొదటగా, ప్రభుత్వ పనితీరుకు వ్యతిరేక నిర్ణయాన్ని న్యాయస్థానం తీసుకోకూడదు. మరొకవైపు అలాంటి వ్యాజ్యాన్ని వేయవలసిన అవసరమే లేకుండా ప్రభుత్వ పనితీరు మారాలి. ఎక్కువ ప్రజోపయోగ్య వ్యాజ్యలున్నాయంటే, ప్రభుత్వ పనితీరు బాగాలేదన్న మాట. ఈ తీరు మారాలి. అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్ వంటి సంబంధిత అధికారులు కూడా కేవలం వివాదం కోసం వచ్చే వ్యాజ్యలను తొలగించి సరైన కారణంతో ఉన్న వ్యాజ్యాలనే పరిశీలించాలి. వాటి వాటి విధానపరమైన విషయం ఆధారంగా కేసులను వర్గీకరించాలి. దీనిని ఒక నిర్ణీత కాల వ్యవధిలో పూర్తిచేయాలి.

*యోజన సంపాదకవర్గం*

# భారతదేశంలో రాజకీయ, ఆర్థిక సమాఖ్య విధానం

**పరిచయం**

రాజకీయ, విత్త సమాఖ్య విధానాలకు వర్తమాన పరిస్థితుల్లోగల నిర్వచనాల్లోని వ్యత్యాసాన్ని ముందుగా అవగతం చేసుకుందాం. ఆ రెండింటికీ సమవ్యాప్తి లేదన్నది అందరికీ తెలిసిన సంగతేగానీ... వికేంద్రీకరణ, సమాఖ్యీకరణలను విడదీసి చూద్దాం. సింగపూర్, మొనాకో (వాటికన్ నగరాన్నీ కలుపుకోవచ్చు) వంటి నగర రాజ్యాలు మినహా అన్ని దేశాల్లోనూ వివిధ స్థాయుల పాలన ఉంటుందిగనుక అవన్నీ విత్త సమాఖ్యలేనని ఆ విధానంపై పరిశోధనలో తలపండిన మేధావులు చెబుతుంటారు. వారి విశ్లేషణ మేరకు రాజకీయ, విత్త సమాఖ్య విధానానికి సంబంధించి భారత రాజ్యతంత్ర రూపం కూడా అదేనని ఒక ఉదాహరణగా దాదాపు అంగీకరిద్దాం.

**రాజ్యాల వర్గీకరణ**

నిర్మాణాన్నిబట్టి ఆయా రాజ్యాలను "ఏకాంక, సమాఖ్య, సంయుక్త" సమాఖ్యలుగా వర్గీకరించారు. అయితే, చాలాకొద్ది రాజ్యాంగాలు తమ దేశాలను "సమాఖ్య లేదా ఏకాంక, సంయుక్త" రాజ్యాలుగా పేర్కొంటాయి.

**ఏకాంక రాజ్యాలు**

ఏకాంక రాజ్యంలో పలు దొంతరల "స్థానిక" (కొన్నిచోట్ల ప్రాంతీయ) ప్రభుత్వాలుంటాయి. రాజ్యం ప్రధానమైనది కాగా, స్థానిక ప్రభుత్వాలు దానికి ప్రతినిధులుగా ఉంటాయి. ఆధునిక కాలంలో వినియోగదారులు, పాలితులు అనేదానికన్నా "ముఖ్యులు"గా పరిగణనకే పౌరులు మొగ్గుచూపుతారు. అదే తరహాలో రాజ్యం కూడా అధిపతిగా కాకుండా ప్రజలకు "ప్రతినిధి"గా ఉండాలన్న భావన క్రమేణా బలపడుతోంది.

**సంయుక్త... సమాఖ్య రాజ్యాలు**

సంయుక్త, సమాఖ్య వ్యవస్థలలో రెండురకాల రాజ్యాలు న్నాయి. అవి రాజ్యాంగపరంగా సర్వాధిపత్యాన్ని పంచుకుంటాయి. విశ్లేషణార్థం వాటిని "కేంద్ర రాజ్యం"గా వ్యవహరిద్దాం. అనేక సార్వభౌమ రాజ్యాలు (స్వచ్ఛందంగానో, బలవంతంగానో) ఒక్కటై ఒక కేంద్ర రాజ్యంగా ఏర్పడేందుకు ముందుకొస్తే తద్వారా ఆవిష్కృతమయ్యే రాజ్యాంగం ఒక సమస్యగా మారవచ్చు. భాగస్వామ్య రాజ్యాలన్నీ తమ సార్వభౌమత్వాన్ని మొత్తంగా కోల్పోయిన ఫలితంగా రూపుదిద్దుకునే రాజ్యాంగం ఏకాంక రూపం పొందుతుంది. యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్)ను దీనికో మంచి ఉదాహరణగా స్వీకరించవచ్చు. అయితే, ఏకమైన తర్వాత కూడా ప్రతి రాజ్యం తన సార్వభౌమత్వాన్ని గణనీయంగా నిలబెట్టుకుంటే సహ సమాఖ్య రాజ్యాంగం ఆవిష్కృతమవుతుంది. అలాకాకుండా భాగస్వాములంతా అధికశాతం సార్వభౌమత్వాన్ని అప్పగించి, గణనీయ స్థాయిలో తామూ నిలబెట్టుకుంటే రూపొందేదే సమాఖ్య రాజ్యాంగం. అప్పుడు కొన్ని అంశాల్లో కేంద్ర రాజ్యంద్వారా భాగస్వామ్య రాజ్యాలు (రాష్ట్రాలు) ఉమ్మడి నిబంధనలు కలిగి ఉంటాయి. దీన్నే రాజ్య పరిభాషలో "భాగస్వామ్య పాలన"గా వ్యవహరిస్తాం. మరోవైపు అవి కొన్ని సొంత నిబంధనలు కలిగి ఉండటాన్ని "స్థానిక పాలన"గా పిలుస్తాం. సమాఖ్య విధాన పరిశోధన పితామహుడుగా పరిగణించే కెన్నెత్ వేర్ నిర్వచించిన ప్రకారం... భాగస్వాములు, కేంద్రం తమతమ పరిధులలో సమన్వయం, స్వతంత్రం కలిగి ఉండటం సహజం. అంటే అన్నీ సహ సమానమే తప్ప దేనికీ, ఏదీ ఉపరాజ్యం కాదన్నమాట.

రక్షణ లేదా ద్రవ్య లేదా విదేశీ వ్యవహారాలవంటి కొన్ని విధులు కేంద్ర రాజ్య పరిధిలో ఉన్నట్లయితే ఏర్పడే రాజ్యాంగాన్ని సహ సమాఖ్యగా పేర్కొనవచ్చు. "ది యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా"ను 13 వాస్తవ రాజ్యాల మధ్య "శాశ్వత కేంద్రం"గా ఖరారు చేశారు. ఈ మహాసభ సమావేశంలో యునైటెడ్ స్టేట్స్‌కు స్పష్టంగా కేటాయించని "స్వీయ సార్వభౌమాధికారం, స్వేచ్ఛ, స్వతంత్రత, ఇతరత్రా అధికారాలు, పరిధి, హక్కువంటి వాటిని ఆ రాజ్యాలన్నీ దేనికదిగా తమ అధీనంలోనే

**పి.కె.చౌబే,** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, న్యూఢిల్లీ

ఉంచుకున్నాయి. వాస్తవానికి ప్రతి రాజ్యానికీ మధ్య స్నేహం, సహకారం, సహాయం అంశాలను సమాఖ్య మూడో అనుచ్ఛేదం నిర్దేశించింది. అయితే, రక్షణతోపాటు సామూహిక సంక్షేమం కోసం ఉమ్మడి ఖజానా ఉండాలని అందులోని ఒక నిబంధన చెబుతోంది. యూఎస్ఏ సమాఖ్య తొలిదశలో భాగస్వాములైన రాజ్యాలన్నీ తమ సొంత సైన్యం, నావికాదళాన్ని ఏర్పాటు చేసుకునే వీలుండేది.

సమాఖ్య లేదా శాశ్వత కేంద్రం ప్రతి పైసా కోసం భాగస్వామ్య రాజ్యాల వితరణమీద ఆధారపడాల్సి రావడంతో ఏ అధికారాలూ లేని నిస్సహాయ స్థితికి పరిమితమైపోయిందని వాదిస్తూ అనేకమంది రాజకీయ నాయకులు "సమాఖ్య సమర్థక" పత్రికా వేదికలపై వాదించారు. దాంతో "న్యాయాన్ని స్థిరీకరించే, అంతర్గత ప్రశాంతతకు హామీ ఇచ్చే, ఉమ్మడి రక్షణ కల్పించే, సాంఘిక సంక్షేమాన్ని ప్రోదిచేసే, భవిష్యత్తరానికి స్వేచ్ఛాశీస్సులు (స్వీయ, ఇతర) ప్రసాదించే "మరింత సంపూర్ణ కేంద్రం" ఏర్పాటుకు నిర్ణయించారు. తదనుగుణంగా భాగస్వామ్య రాజ్యాలకు కొన్ని పరిమితులు విధిస్తూ పన్నులు, సుంకాలు, తీరువా (ఇంపోస్ట్), అధిక తీరువా(ఎక్సైజ్)లు విధించే అధికారంతోపాటు ఉమ్మడి రక్షణ, సాంఘిక సంక్షేమం బాధ్యతను అప్పగించారు. యూఎస్ఏలోని 9వ రాజ్యం (న్యూహాంప్‌షైర్) 1788 జూన్ 21న అంగీకారం తెలిపిన తర్వాత ఈ రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అయితే, భాగస్వామ్య రాజ్యాలన్నీ తమ స్వీయ హక్కుతో కొనసాగగా, ఈ కొత్త "కేంద్ర రాజ్యం" వాటితో సార్వభౌమాధికారాన్ని పంచుకోవాల్సి వచ్చింది. ఈ కూర్పుతో సమాఖ్య రూప రాజ్యాంగం ఆవిష్కృతమైంది. ఈ పరిణామం తర్వాత సమాఖ్య విధానంలోని ప్రజాస్వామ్య గణతంత్ర రూపాన్ని ప్రపంచం తెలుసుకుంది. దీంతో 1291 నుంచి సమాఖ్యగా చెప్పబడిన స్విట్జర్లాండ్ కూడా అమెరికా తరహాలో తన రాజ్యాంగాన్ని రూపుదిద్దుకోవాలని 1848లో నిర్ణయించింది. ఆ మేరకు భాగస్వాములకు స్థానిక అంశాలపై స్వీయపాలన హక్కును కల్పించింది. అయితే, ప్రజాభిప్రాయాన్ని ప్రత్యక్ష ప్రజాస్వామ్య మూలసూత్రంగా మలచుకోవడం స్విట్జర్లాండ్ సమాఖ్యలోని విశేషంగా చెప్పుకోవాల్సి ఉంది. భారత్‌ను తరచూ సమాఖ్య, సదృశ సమాఖ్య లేదా అర్థ సమాఖ్యగానూ, సమాఖ్య లక్షణాలుగల కేంద్ర రాజ్యంగా నిర్వచిస్తుంటారు. అది నిజమే... ఉదాహరణకు:- రాష్ట్రాల గవర్నర్లు, ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులను భారత రాష్ట్రపతి నియమిస్తారు. అలాగే వారిని దేశంలో ఎక్కడికైనా బదిలీచేసే వీలుంది. ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులకు వారు పనిచేసే రాష్ట్రాల్లోని ప్రభుత్వాలే జీతాలను చెల్లిస్తాయి. అయితే, పించన్‌ను మాత్రం కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.

**రాష్ట్రం... స్థానిక ప్రభుత్వాలు**

ఏకాంక రాజ్యంలో భిన్న స్థాయుల ప్రభుత్వాలుంటాయని మనమిప్పుడు తెలుసుకున్నాం. సెయింట్ క్రిస్టఫర్, నెవిస్ (సెయింట్ కిట్స్, నెవిస్‌గా ప్రసిద్ధం) మినహా అన్ని సంయుక్త, సమాఖ్య దేశాల్లోనూ స్థానిక ప్రభుత్వాలుంటాయి. ఇవి రాష్ట్రాల పరిధిలో అనేక దొంతరలుగా ఉండవచ్చు. కానీ, చాలాచోట్ల కేంద్రం పరిధిలోనూ కొన్ని స్థానిక ప్రభుత్వాలుంటాయి. ఆస్ట్రేలియా, కెనడా, మలేసియా, ఇండియా, పాకిస్థాన్, అమెరికాలతోపాటు అనేక దేశాల్లో సార్వభౌమాధికారం లేని సమాఖ్య ప్రాదేశిక ప్రాంతాలుంటాయి. వాటికి సంబంధించిన చట్టాలను కేంద్రమే రూపొందిస్తుంది. ఉదాహరణకు భారతదేశంలో కేంద్రపాలిత ప్రాంతాలు, సైనిక ఆవాసాల (కంటోన్మెంట్ బోర్డులు) స్థానిక పాలన చట్టాలను పార్లమెంటు రూపొందిస్తుంది. అయితే, అసెంబ్లీ ఎన్నికలుసహా దేశ రాజధాని ప్రాంతం ఢిల్లీ, పుదుచ్చేరి మాత్రం కొన్ని అంశాల్లో దీనికి భిన్నం. కేంద్రం, అందులో భాగస్వాములైన రాష్ట్రాల మధ్య బాంధవ్య రూపం ఉమ్మడి, వ్యష్టి అధికారాలతో కూడిన అంచెల నిర్మాణం. అలాగే రాష్ట్రాలు, వాటి స్థానిక ప్రభుత్వాల మధ్య బాంధవ్యం చట్టరూపంలో ఉంటుంది. అంటే తనకున్న కొన్ని అధికారాలను రాష్ట్రం వాటికి దఖలుపరుస్తుందన్న మాట. స్థానిక ప్రభుత్వాలకు శాశ్వత అస్తిత్వంతోపాటు కొన్ని సామాజిక వర్గాలకు భారత రాజ్యాంగం ప్రత్యేక కేటాయింపు (రిజర్వేషన్) కల్పిస్తుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల సంఘం, ఆర్థిక సంఘాల ఏర్పాటును అనుమతిస్తుంది.

**సమాఖ్యీకరణ ప్రక్రియ**

చరిత్రలో మనకు రెండురకాల సమాఖ్యీకరణ ప్రక్రియలు కనిపిస్తాయి. కొన్ని సార్వభౌమ రాజ్యాలు ఒక్కటై కేంద్ర రాజ్యంగా ఏర్పడటం అందులో ఒకటి. దీనికి ప్రధాన ఉదాహరణ అమెరికా సంయుక్త రాష్ట్రాలు-యూఎస్ఏ. ఇక రెండోది... ఒక్కటిగా ఉన్న కేంద్రం, శాసనాధికారాలు కల్పిస్తూ రాజ్యాంగబద్ధంగా భాగస్వామ్య రాష్ట్రాలను ఏర్పరచడం. ఈ విధానానికి ఉదాహరణ బెల్జియం. చాలాకాలంపాటు కేంద్ర రాజ్యంగా కొనసాగిన తర్వాత దేశంలోని ప్రజల సాంస్కృతిక, భాషాపరమైన మనోభావాలను గౌరవిస్తూ సమాఖ్యగా మారాలని 1990 దశకంలో అక్కడి ప్రభుత్వం నిర్ణయించుకుంది. అలాగే భారతదేశం ఓ మిశ్రమ ఉదాహరణ. స్వాతంత్ర్యానంతరం బ్రిటిష్ కాలంనాటి రాచరిక రాజ్యాలను ఒకవైపు కేంద్రం పరిధిలోకి తెస్తూనే, వాటిని శాసనాధికారాలుగల ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పరచింది. ఆదిలో అన్ని ప్రాంతాలను నాలుగు రకాలు రాష్ట్రాలుగా వర్గీకరించినా ఆ తర్వాత అనేక సంయోగాలు, సమ్మేళనాల తర్వాత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు రూపుదిద్దుకున్నాయి. ఈ సాంస్కృతిక విస్తరణను మిగిలిన ప్రపంచం భారత్‌గా గుర్తించింది. అయితే, ఐరోపాలో ఇలాంటిది చోటుచేసుకున్నా అక్కడి ఉప సంస్కృతుల గురించి ఏ సందర్భంలోనూ లోకానికి అంతగా తెలియలేదు. సమాఖ్యీకరణ అంటే వికేంద్రీకరణ కాదన్న వాస్తవం ఇక్కడ తేటతెల్లమవుతోంది. కాలక్రమంలో కేంద్ర, సంయుక్త రాజ్యాలు సమాఖ్య నిర్మాణం దిశగా కదులుతూ వచ్చాయి. అందువల్ల రాష్ట్రాల దిగువ స్థాయిలో పాలన వికేంద్రీకరణ బహుళ క్రమం, బహుళ దొంతరల సమాఖ్య కాబోదు.

**రాజ్యం-మహారాజ్యం... సంయుక్త, సమాఖ్య రాజ్యాల మధ్య వ్యత్యాసం**

అనేక దేశాలు తమవి సంయుక్త రాజ్యాలని చెప్పుకోకపోయినా ఈ భావనపరమైన వ్యత్యాసం చాల ముఖ్యమైనదే. సంయుక్త రాజ్యంలో పౌరులు భాగస్వామ్య రాజ్యానికి చెందినవారైతే ఆ క్రమంలో సదరు రాజ్యం కేంద్ర రాజ్యానికి చెందుతుంది. కానీ, ఇది సకారాత్మకంగా ఉండదు. ఏకాంక రాజ్యంలో పౌరులు ఒకే రాజ్యానికి చెందుతారు. దాన్ని కేంద్రం అన్నా, అనకపోయినా అందులో ఒకేస్థాయి ప్రభుత్వం ఉంటుంది. సమాఖ్యలో పౌరులు ఒకే సమయంలో భాగస్వామ్య, కేంద్ర రాజ్యాలకు చెందినవారవుతారు. అంటే సంయుక్త రాజ్యంలో పౌరులు ఒకే భాగస్వామ్య రాజ్య పరిధిలో మాత్రమే ఉంటారు. అదే సమాఖ్యలో అయితే పౌరులు భాగస్వామ్య, కేంద్ర రాజ్యాల రెండింటి పరిధిలో ఉంటారు. కొన్ని దేశాల్లో భాగస్వామ్య రాజ్యాలు తమ రాజ్యాంగాలను కూడా యథాతథంగా ఉంచుకున్నాయి. యూఎస్ఏ, ఆస్ట్రేలియా దేశాల్లోని రాష్ట్రాలకు సొంత రాజ్యాంగాలున్నాయి. వాటిలో కొన్ని తమ పౌరుల సర్వసత్తాకతను స్పష్టంగా ప్రకటించుకున్నాయి. సమాఖ్య దేశాల్లో అధికశాతం ఒకే రాజ్యాంగం ఉంటుంది. భారతదేశం కూడా అలాంటిదే అయినా, ఒకే ఒక రాష్ట్రం... జమ్ముకశ్మీర్‌కు మాత్రం ప్రత్యేక రాజ్యాంగం ఉంది. రెండు స్థాయిల రాష్ట్రాల అధికారాలను జాతీయ రాజ్యాంగంలో వివరించారు. ఆ అధికారాల పరిధిలోకి చొరబడే అవకాశం రెండింటికీ ఉండదు. అయినా, ఇక్కడ రెండురకాల విరూపాలున్నాయి. ఒకటి ఉమ్మడి అంశాలకు చెందినది కాగా, మరొకటి మిగిలినవాటికి సంబంధించినది. భారత్ విషయానికొస్తే ఉమ్మడి అంశాల్లో కేంద్ర ప్రభుత్వానిదే ఆధిపత్యం. మిగిలిన అధికారాల సంగతి చూస్తే అమెరికాలో భాగస్వామ్య రాష్ట్రాలకు చెందితే, భారత్‌లో మాత్రం వాటిమీద కూడా ఆధిపత్యం కేంద్రానిదే కావడం ఊర్ధ్వ విరూపం. ప్రజాస్వామ్య వ్యవస్థలో సంయుక్త, ఏకాంక (బ్రిటన్ మినహా) రాజ్యాల్లో సాధారణంగా ఒకే పార్లమెంటు ఉంటుంది. భారత నామావళిని అన్వయిస్తే సంయుక్త రాజ్యంలో రాష్ట్రాల మండలి ఉంటుంది. ఏకాంక రాజ్యంలో ప్రతినిధుల సభ ఉంటుంది. సమాఖ్య రాజ్యాల్లో అయితే రెండూ ఉంటాయి.

**శాసన-వ్యయ విభాగాలపై భారత రాజ్యాంగం**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పరిధిలోకి చొరబడుతున్నదని, రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌లో నిర్దేశించిన రాష్ట్రాల హక్కులను హరించే ఈ ధోరణి తగదని రాజ్యాంగ పండితులు చాలాసార్లు ఎత్తిచూపుతూ నిరసిస్తుంటారు. అయితే, ఏడో షెడ్యూల్‌ను అనుచ్ఛేదం 246తో కలిపి పరిగణనలోకి తీసుకోవాలన్న వాస్తవాన్ని వారు మరచిపోతున్నారు. పార్లమెంటు, అసెంబ్లీలు రూపొందించే చట్టాలకు సంబంధించి అందులో స్పష్టమైన నిర్దేశం ఉంది. అందువల్ల పార్లమెంటు సాధారణంగా రాష్ట్ర (చట్టసభ) పరిధిలో చట్టాలు చేయజాలదు. అలాగే "కేంద్రం (లేదా రాష్ట్రం) ఎలాంటి ప్రజా ప్రయోజనార్థమైనా ఏ మేరకైనా నిధులివ్వవచ్చు. అంతమాత్రాన దాని ఉద్దేశం పార్లమెంటు (లేదా రాష్ట్రం) దానికి సంబంధించిన చట్టాలు చేయవచ్చునని మాత్రం కాదు" అని రాజ్యాంగ అనుచ్ఛేదం 282 స్పష్టంగా పేర్కొంటోంది. ఆర్థిక సంఘం పరిధిలోని అంశాలతోపాటు ప్రణాళిక సంఘం కార్యకలాపాలు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలకు ఈ అనుచ్ఛేదంద్వారానే మద్దతు లభిస్తోంది. అలాగే రాష్ట్రాలు రుణాలు తెచ్చుకోవడం, ప్రణాళిక సహాయంలో భాగంగా కేంద్రం వాటికి రుణాలివ్వడంలోనూ అనుచ్ఛేదం 292కిందగల నిబంధనలను ప్రణాళిక సంఘం అనుసరిస్తోంది. అంతేకాకుండా రాష్ట్ర కార్యనిర్వాహక యంత్రాంగం పార్లమెంటు చేసే చట్టాలకు, రాష్ట్రాలకు ఆదేశాలిచ్చే కేంద్ర కార్యనిర్వాహక అధికారానికి కట్టుబడి ఉండాలని భారత రాజ్యాంగం నిర్దేశిస్తోంది (అనుచ్ఛేదం 256). దీంతోపాటు రాష్ట్రాల కార్యనిర్వాహక అధికారాలు కేంద్ర అధికారాలతో విభేదించరాదని అనుచ్ఛేదం 257 కూడా నిర్దేశిస్తోంది. ఇక కేంద్ర-రాష్ట్ర సంబంధాల విషయంలో ఎన్నో కమిషన్లు, కమిటీలు కూడా ఏర్పడ్డాయి.

**వనరుల అంతర-ప్రభుత్వ బదిలీ**

కేంద్రస్థాయి నుంచి అట్టడుగుదాకా వనరుల బదిలీ రెండు ప్రధాన మార్గాల్లో సాగుతోంది. వాటిలో ఒకటి రాబడి పంపిణీ కాగా, రెండోది వివిధ రకాల నిధి ప్రదానం (గ్రాంట్-ఇన్-ఎయిడ్). చాలా సందర్భాల్లో ఈ రెండు మార్గాలనూ ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. రాబడి పంపిణీ అనేక రకాలుగా సాగుతుంది. మొదటిది ఒక్కొక్క పన్ను ప్రాతిపదికగా లేదా కొన్ని/అన్ని పన్నుల వసూళ్ల మొత్తం ఆధారంగా పంపిణీ ఉంటుంది. విలువ ఆధారిత ప్రాతిపదికన సమగ్ర వస్తుపన్ను పద్ధతి అమలులో ఉంటే సాధారణంగా మొత్తం కలిపి సంచిత రాబడి నుంచి పంపిణీ చేపడతారు. దేశంలో 2000 సంవత్సరం నుంచి ప్రత్యక్ష, పరోక్ష పన్నులలో అధికశాతాన్ని ఇలాగే పంపిణీ చేస్తున్నారు. ఆయా రాష్ట్రాల వాటాను నిర్ణయించడానికి పలురకాల కొలబద్దలతో వివిధ నియమాలను అనుసరిస్తున్నారు. వీటిలో జనాభా దామాషా అన్నది తటస్థం కాగా, ఆదాయానికి దూర/విలోమానికి సంబంధించి సమన్యాయ ఆధారిత నియమమంతోపాటు పన్ను వసూళ్లలో కృషికి ప్రోత్సాహక ఆధారిత పంపిణీ నియమాలున్నాయి. నిధి ప్రదానం సాధారణంగా అనామతు లేదా నిర్దేశిత వర్గీకరణ కింద సాగుతుంది. అనామతు వర్గీకరణ కేంద్రం ఇచ్చే నిధులను వాటి అవసరాలకు అనుగుణంగా అవి వాడుకోవచ్చు. అయితే, నిర్దేశిత నిధులను మాత్రం సంబంధిత అవసరం కోసం మాత్రమే వినియోగించాలి. దీన్నే తరచుగా "ఉద్దేశం"అనే సంకుచిత అర్థంలో ప్రయోగిస్తుంటారు. అయితే, పాశ్చాత్య పదజాలం ప్రకారం "అనామతు నిధి" అన్నప్పటికీ విస్తృతార్థంలో విద్యవంటి నిర్దేశిత అంశాల కోసమని నిర్వచించారు. సాధారణ గణాంక కార్యాలయం లెక్కల ప్రకారం 1980 నుంచి 2001 వరకు సమాఖ్య అనామతు నిధి కార్యక్రమాల సంఖ్య 450 నుంచి 700కు పెరిగింది. కానీ, భారత్‌లో ప్రణాళిక సాయం, ప్రణాళికేతర నిధి ప్రదానం అంతా అనామతు నిధి ప్రదానమే. షరతులతో కూడిన/లేని అనేదానితోపాటు జోడింపు/జోడింపేతర నిధి ప్రదానం గురించి కూడా పరిభాష

చర్చించింది. వీటిలో ప్రతి ఒక్కటీ నిధి స్వీకరించే రాష్ట్రాల వైఖరిలో భిన్న స్పందనకు దారితీసి, వ్యయ ధోరణిని ప్రభావితం చేస్తుంది (స్థలాభావం రీత్యా మనమిప్పుడు ఆ వివరాల్లోకి వెళ్లడం లేదు).

కేంద్రం నుంచి రాష్ట్రాలకు ఐదు రకాల నిధి ప్రదానాన్ని 13వ ఆర్థిక సంఘం సిఫారసు చేసింది: (అ) ప్రణాళికేతర రాబడి లోటు భర్తీ (ఆ) సార్వజనిక ప్రాథమిక లక్ష్యసాధనకు తోడ్పాటు (ఇ) పనితీరుకు ప్రోత్సాహకం (ఈ) రహదారుల నిర్వహణ (ఉ) పర్యావరణ పరిరక్షణ... వీటిలో ప్రతి ఒక్కటీ భిన్న లక్ష్యాన్ని నిర్దేశిస్తోందని దీన్నిబట్టి స్పష్టమవుతోంది. అందువల్ల రాష్ట్రాల ప్రాథమ్యాలను అది విరూపం చేసే అవకాశం ఉంది. సాధారణంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి, రాష్ట్రం నుంచి స్థానిక ప్రభుత్వాలకు వనరులు పంపిణీ అవుతాయి. అయితే, మన దేశంలో రాజ్యాంగ నిబంధనలకు ఆర్థిక సంఘాలు చెప్పే వివరణ ప్రకారమే కేంద్రం నుంచి స్థానిక ప్రభుత్వాలకు రాష్ట్రంద్వారా వనరుల ప్రవాహం సాగుతుంది.

**బదిలీ మార్గాలు**

కేంద్రం నుంచి రాష్ట్రాలకు వనరుల బదిలీకి భిన్న మార్గాలున్నాయి. కొన్ని దేశాల్లో ఒక మంత్రిత్వశాఖ (ఆర్థిక, దేశీయాంగ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి లేదా స్థానిక ప్రభుత్వ వ్యవహారాలు)' ఇంకొన్ని దేశాల్లో చట్టసభ' మరికొన్ని దేశాల్లో అంతర ప్రభుత్వ వేదిక' ఇంకా కొన్ని దేశాల్లో స్వతంత్ర సంఘం వనరుల పంపిణీ బాధ్యతను నిర్వహిస్తాయి. దీంతోపాటు అవి ఏ ఉద్దేశం కోసం, ఏ రూపంలో, ఏ విధంగా, ఎంత మొత్తం ఉండాలో కూడా నిర్దేశిస్తాయి. వనరుల బదిలీ వ్యవస్థకు సంబంధించి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, భారత్‌లు స్వతంత్ర సంఘం మార్గాన్ని ఎంచుకున్నాయి. మన దేశంలో రాజ్యాంగ అనుచ్ఛేదం 280 కింద ఐదేళ్లకొకసారి ఏర్పాటయ్యే ఆర్థిక సంఘం కేంద్ర, రాష్ట్రాల మధ్య వనరుల పంపిణీతోపాటు అనుచ్ఛేదం 275 ప్రకారం కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధి ప్రదానం చేస్తుంది. అయితే, రాజ్యాంగం అమలులోకి వచ్చిన కొద్దిరోజులకు ఆర్థిక, సామాజిక లక్ష్యాలు ప్రధానాంశాలుగా ప్రణాళిక సంఘం పేరిట ఒక శాశ్వత రాజ్యాంగేతర వ్యవస్థను ఏర్పాటు చేసి ఏడో షెడ్యూలులోని ఉమ్మడి జాబితాలో చేర్చారు. ఈ వ్యవస్థకు సాక్షాత్తూ దేశ ప్రధాని అధ్యక్షుడుగా ఉంటారుగనుక ఆర్థికాంశాలపరంగా ప్రణాళిక సంఘానికి ఎనలేని ప్రాముఖ్యం ఏర్పడింది. దీంతో ఆర్థిక సంఘం తనను తాను కుదించుకుని ప్రణాళికేతర రాబడి అంతరాల పరిష్కారానికి పరిమితమైపోయింది. కేంద్ర మంత్రిత్వ శాఖలు కూడా తమ విచక్షణాధికారం మేరకు వివిధ రాష్ట్రాల్లో పథకాలు, కార్యక్రమాల కోసం నిధి ప్రదానం చేయవచ్చు. అంటే భారత్‌లో వనరుల బదిలీకి మూడు మార్గాలు: ఆర్థిక సంఘం, ప్రణాళిక సంఘం, కేంద్ర మంత్రిత్వ శాఖల విచక్షణాధికారం ఉన్నాయన్న మాట. ఇక 14వ ఆర్థిక సంఘం తన నివేదిక సమర్పించినా అందులోని సిఫారసులేమిటో వెల్లడి కాలేదు. ఇక వనరుల పంపిణీని గత ప్రభుత్వం ఆర్థిక సంఘానికి నిర్దేశించడంతోపాటు ప్రస్తుతం ప్రణాళిక సంఘం కూడా ఉనికిలో


**యోజన**

మార్చి 2015 సంచిక **"బడ్జెట్ 2015-16"** అనే అంశంతో ప్రత్యేక సంచికగా వెలువడుతుంది.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040-23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

– *సీనియర్ ఎడిటర్*


లేదు. ఈ పరిస్థితుల నడుమ ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలో ఇంకా రెండేళ్లు (2015-16, 2016-17) మిగిలి ఉండగా, రాబోయే ఐదేళ్ల (2015-2020)లో ఆర్థిక స్వరూపం ఎలా ఉంటుందన్నది అంచనా వేయడం కష్టమే. ప్రస్తుత కేంద్ర బడ్జెట్ (2014-15)లో ప్రణాళిక బడ్జెట్ ఆర్థిక కసరత్తును మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. బహుశా మధ్యకాలిక ప్రగతి అంచనాల దృష్టితోనే ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో మారిన రాజకీయ పరిస్థితులు, మధ్యవర్తిత్వ విధాన మూలంలో మార్పు, సహకార సమాఖ్యవైపు మొగ్గు తదితరాలవల్ల కేంద్ర ఖజానాపై ఆధారపడే పరాధీనత పెరగకుండా రాష్ట్రాలకు (వాటినుంచి స్థానిక ప్రభుత్వాలకు) వనరుల పంపిణీ మెరుగుపడే అవకాశాలున్నాయి.

**తుది పలుకు**

మొత్తంమీద తుది విశ్లేషణల ప్రకారం దేశంలోని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి' ఒక వర్గం నుంచి మరొక వర్గం ప్రజలకు' ఒక తరం నుంచి మరొక తరానికి' ఒక తరహా కార్యకలాపాల నుంచి మరో తరహా కార్యకలాపాలకు వనరులు ప్రవహిస్తాయి. అయితే, ప్రస్తుతం సమాఖ్య యంత్రాంగంద్వారా వనరులు బదిలీ అవుతున్నందువల్ల ఎగువస్థాయి నుంచి దిగువస్థాయికి ప్రవాహ ప్రక్రియ సాగుతున్నట్లు అనిపిస్తుంది. కాబట్టి రాష్ట్రాల పరాధీనతను తగ్గించే దిశగా వనరుల పంపిణీ ప్రాతిపదికలను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో వనరుల అందుబాటుకు వాటిని దూరం చేసే పరిస్థితి అభిలషణీయం కాదు. ఉన్నది ఎంతయినా అందులో రాష్ట్రాలకు వాటా అన్నది హక్కు కావాలి తప్ప దయాభిక్షగా కారాదు. నిధి ప్రదానాన్ని (గ్రాంట్ల మంజూరు) పూర్తిగా నిలిపివేయరాదు.. అలాగే రాష్ట్రాలు తమ ప్రాథమ్యాలతో రాజీపడాల్సిన స్థాయిలో షరతులతో కట్టడి చేయతగదు. అయితే, రాష్ట్రాలను బాధ్యతగల భాగస్వాములుగా గుర్తించినప్పుడు, సమాఖ్య ప్రాతిపదిక తూష్ణీభావం నిండినది కాకుండా సుహృద్భావంతో కూడినదైనప్పుడు మాత్రమే ఆదర్శ వ్యవస్థ సాధ్యమనడంలో సందేహం లేదు. ■

# అభివృద్ధి మార్గ సూచి

**ఎల్‌ఈడి లైటింగ్ జాతీయ కార్యక్రమం ప్రారంభం**

ఎల్‌ఈడి లైటింగ్‌ను విరివిగా వినియోగించడానికి ఉద్దేశించిన జాతీయ ఎల్‌ఈడి గృహ, వీధి లైట్ల కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల ప్రారంభించారు. ఈ ఎల్‌ఈడి బల్బును "ప్రకాశ్‌పథ్"గా ఆయన అభివర్ణించారు. ఢిల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని సాధారణ బల్బుల స్థానంలో ఎల్‌ఈడి బల్బులను మార్చారు. దీని ద్వారా ప్రతినెలా 7 వేల యూనిట్ల విద్యుత్ ఆదా అవుతోంది. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఎల్‌ఈడి ద్వారా విద్యుత్ ఆదా ఒక ప్రజా విప్లవంగా అభివర్ణించారు. విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం కంటే ఆదా చేయడం ఆర్థికంగా ఉపయుక్తమన్నారు. దీన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, దీనికై ప్రముఖులు ముందుకురావాలన్నారు. నాణ్యతలో రాజీపడకుండా పెద్దస్థాయిలో ఎల్‌ఈడిలను ఉత్పత్తి చేయాలని ఉత్పత్తిదారులను కోరారు. వీటిని ప్రచారం చేయడానికి డైరీలు, పెన్నులు లాంటి బహుమతులకు బదులు ఎల్‌ఈడి బల్బులను బహుకరించాలని సూచించారు. కంపెనీలు లాభాలతోపాటు ఎల్‌ఈడి బల్బులను పంచిపెట్టాలన్నారు. లక్ష జనాభాకు పైపడిన పట్టణాల్లో అన్ని జిల్లాల్లో ఒక నిర్దేశిత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ ఉద్యమం దిగుమతి బిల్లును తగ్గించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించే ఒక సమాజిక సేవ కూడా అని ప్రధాని అన్నారు.

విద్యుత్ సామర్థ్య దేశంగా భారతదేశాన్ని మరల్చే క్రమంలో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్క్రమం ఇది. ఎల్‌ఈడి బల్బులు సిఎఫ్ఎల్ బల్బుల కన్నా 8-10 రెట్లు, సాధారణ బల్బుల కన్నా 50రెట్లు జీవితకాలం కలిగి ఉంటాయి. దీని ద్వారా ధరతో పాటు విద్యుత్ ఆదా అవుతోంది. మార్చి. 2015 నుంచి దశలవారీగా ఎంపిక చేసిన 100 నగరాల్లో గృహోపయోగానికి, వీధిలైట్లకోసం ఎల్‌ఈడి బల్బులు పంపిణీ చేస్తారు. ఈ లక్ష్యం మార్చి 2016 పూర్తి చేయాలని సంకల్పించారు. అలాగే ఢిల్లీలో ఎల్‌ఈడి బల్బులు పొందడానికి డొమెస్టిక్ ఎఫిసియంట్ లైటింగ్ ప్రోగ్రాం( డిఈఎల్‌పి) అనే వెబ్ ఆధారిత వ్యవస్థను ప్రధాన మంత్రి ప్రారంభించారు. వినియోగదారులు(....... ) వెబ్‌సైట్‌లో లేదా సంక్షిప్త సందేశాల ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చు. ప్రధాని ఓ ఢిల్లీ నివాసికి ప్రప్రథమంగా బల్బులు అందించారు. ఢిల్లీలోని గృహ వినియోగదారులకు రూ.10లకే ఎల్‌ఈడి బల్బు అందేస్తారు. మిగతా 12 నెలల పాటు నెలకు రూ.10 చొప్పున విద్యుత్ బిల్లులో వసూలు చేస్తారు. ఈవిధంగా టోకుగా కొనుగోలు చేయడంతో రూ. 350 ఉన్న బల్బు వినియోగదారుడికి రూ.130కే లభిస్తుంది. అలాగే ప్రతి గృహం రూ.162లను ఈ బల్బులద్వారా ఆదా చేయగలుగుతుందని అంచనా. ఈ బల్బులకు మూడేళ్ల వారంటీ కూడా ఉంటుంది.

**స్వచ్ఛ్ భారత్‌కు యూఎస్‌ఎయిడ్, మిలిండా గేట్స్ ఫౌండేషన్ల సహకారం**

పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమానికి ఊపునివ్వడానికి యూనైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యూఎస్‌ఎయిడ్), బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్లు సహకారం అందివ్వనున్నాయి. ఇవి పట్టణ పాలన యంత్రాంగంలో సామర్థ్యం పొంపు, సాంకేతికత అభివృద్ధి, పారిశుధ్య మెరుగు, పర్యవేక్షణలో సహకారం అందివ్వనున్నాయి. ఈ మేరకు ఈ సంస్థలు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖతో ఒక ఒప్పంద కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం మేరకు యూఎస్‌ఎయిడ్ విజ్ఞాన మార్పిడి, మంచినీటి వసతి, పారిశుధ్యంలో సదాచారాల గుర్తింపు చేపడుతుంది. ఇది విజ్ఞాన మార్పిడి ద్వారా వేగవంతమైన సేవలకు ఉద్దేశించింది. రాష్ట్ర, నగరస్థాయిలో సిబ్బందికి నైపుణ్యం పెంపుద్వారా స్వచ్ఛ్‌భారత్ మిషన్, జాతీయ పట్టణాభివృద్ధి మిషన్‌ను 500 నగరాల్లో , పట్టణాల్లో అమలు చేస్తారు. లక్షిత, డిమాండ్‌తో కూడిన సాంకేతిక సహకారం అందివ్వడం, ర్యాంకింగ్ వ్యవస్థ ద్వారా స్వచ్ఛ్‌భారత్‌లో నగరాల మధ్య స్పర్ధలను పొంపొందిస్తారు. యూఎస్‌ఎయిడ్ విశాఖపట్నంలో పూర్తి వ్యవస్థీకృత పారిశుధ్యాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందులో సేకరణ, రవాణా, శుద్ధి, రక్షిత పారవేత మొదలైన విషయాలుంటాయి. అలాగే ఈ సంస్థ వినియోగదారుల వ్యవహార శైలిని పరిశీలించి, మరుగుదొడ్ల అవశ్యకతను గుర్తించడం, వారిలో చైతన్యం తీసుకురావడంలో కృషి చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజామరుగుదొడ్ల ఏర్పాటు, నిర్వాహణలో చేయూతనిస్తుంది. యూఎస్‌ఎయిడ్ ఈ కార్యక్రమాలకు రెండు మిలియన్ల అమెరికన్ డాలర్లు వ్యయం చేయనుంది.

అలాగే బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం...స్వచ్ఛ్‌భారత్ మిషన్ నిర్వహనకు సాంకేతిక, యాజమాన్య సహకారం అందిస్తుంది. వికేంద్రికృత, మరుగులేని వ్యవస్థలకు జాతీయ స్థాయిలో ధన సహకారం అందిస్తుంది. పారిశుధ్యంపై మంత్రిత్వ శాఖ గుర్తించిన సంస్థలకు గ్రాంటులు అందజేత, ఫలితాలు సాధించిన స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు సంస్థలకు సాలీనా గ్రాంటులు అందజేస్తుంది. గంగానదీ పరివాహకంలో ఉన్న 5 లక్షల జనాభాగల పట్టణాల్లో శిక్షణ, నైపుణ్య అభివృద్ధి ద్వారా ప్రణాళిక, ప్రణాళిక రచన, సాధన, నిర్వహణ చేపడుతోంది. దీనికై సాలీనా 2.50 మిలియన్ డాలర్ల వెచ్చిస్తోంది. ఐఈసి, వ్యవహార శైలీ మార్పు సమాచారం, విస్తరణ సాంకేతికత, నవీకరణకు సెంట్రల్ పబ్లిక్ హెల్త్ ఎన్వీరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ ఆఫీస్(సిపిహెచ్ ఈఈఓ)కు సహకారం అందింస్తుంది.

# బహిరంగ మలవిసర్జన నిర్మూలన : ఆలోచన ధోరణిలో మార్పు ఆవశ్యకత

గత బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి ప్రసంగిస్తూ మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని 2019 నాటికల్లా దేశంలోని 120 కోట్ల మందికి మరుగుదొడ్ల సదుపాయం కల్పించడం ద్వారా సంపూర్ణ పారిశుధ్యం సాధించడమే లక్ష్యంగా చేసుకున్నట్టు ప్రకటించారు. అందుకనుగుణంగా మరుగుదొడ్ల నిర్మాణానికి జాతీయ స్థాయిలో కేంద్రం రూ.65,000 కోట్ల నిధులను (కొంత కార్పొరేట్ భాగస్వామ్యం) మంజూరు చేసింది. ఈ లక్ష్య సాధనకు నిధుల కొరత లేదని, అవసరమైతే మరుగుదొడ్ల నిర్మాణానికి మరిన్ని నిధులను ప్రధాని ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన స్వచ్ఛ భారత్ అభియాన్ కింద మంజూరు చేస్తామని కూడా ప్రకటించారు. దీనిని బట్టి 2019 నాటికల్లా సంపూర్ణ పారిశుధ్యం లక్ష్యసాధనకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్టు కనిపిస్తుంది. పంజాబ్ వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇటీవల ప్రణాళికా సంఘానికి ప్రత్యామ్నాయ ఏర్పాటును పరిశీలించడానికి ఏర్పాటైన సమావేశంలో భారీ పెట్టుబడులు అవసరమయ్యే ప్రాజెక్టులకు విలువైన వనరులు వెచ్చించే బదులు దేశంలో తాగునీరు, మరుగుదొడ్ల వంటి కనీస సదుపాయాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిశ్చయించడం గమనార్హం. దీని ప్రకారం మరుగుదొడ్ల నిర్మాణం, వాటి వినియోగంపై ప్రజలను చైతన్యపరచడం ప్రతి రాష్ట్రం ప్రథమ్యాల్లో ఒకటిగా మారాల్సి ఉంది. ఇటీవల రాజస్థాన్‌లో రానున్న స్థానిక ఎన్నికల్లో పంచాయత్, బ్లాక్ సమితులు, జిల్లా పరిషత్ సభ్యులుగా పోటీ చేయదల్చుకున్న సభ్యులు విధిగా తమ ఇంట్లో మరుగుదొడ్డి ఉందని, ప్రతి కుటుంబ సభ్యుడు మరుగుదొడ్డిని వినియోగిస్తున్నారని అఫిడవిట్ దాఖలు చేయాలన్న నిబంధన విధించారు.

ఏదేమైనా ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణం కంటే ముందుగా వాటి వినియోగం ఆవశ్యకత పట్ల ప్రజల ఆలోచనాధోరణిల్లో మార్పు తేవాల్సిన అవసరం ఉంది. బహిరంగ మల విసర్జన వల్ల తలెత్తే అనర్థాలను వివరించి, చైతన్యపరచాల్సి ఉంది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం బహిరంగ మల విసర్జన వల్ల భూగర్భ జలాలు కలుషితమై అతిసార, కలరా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ఇది దేశంలో విదేశీ పర్యాటకులపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలుస్తున్నది. అలాగే యూనిసెఫ్ (UNICEF)నివేదిక ప్రకారం బహిర్భూముల్లో బహిరంగ మల విసర్జన వల్ల ప్రతి గ్రాము మలంలో పది మిలియన్ల వైరస్‌లు, ఒక మిలియన్ బ్యాక్టీరియా, వెయ్యి పరాన్న క్రిములు ఉన్నట్లు గుర్తించారు. ఇవి కూరగాయలు, పండ్ల ద్వారా మార్కెట్లకు చేరి రోగాల వ్యాప్తి జరుగుతున్నది. విధాన పరమైన అంశాలను కూడా ప్రభావితం చేసే ఈ సమస్యపై విధాన నిర్ణేతలు మరింతగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆర్థిక సూచికలు కూడా ప్రాథమిక వయసులోనే ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తడం అనేది యుక్తవయసు వ్యక్తుల ఉత్పాదకతను, లక్ష్యాలను దెబ్బతీస్తుందని స్పష్టం చేస్తున్నాయి. జీవితంలోని మొదటి రెండేళ్లలోనే ఆరోగ్యపరమైన దెబ్బలు తింటే కోలుకోవడం కష్టమే. శిశువుల ఆరోగ్యానికి తోడు స్త్రీల ఆరోగ్యం, గౌరవానికి కూడా ఇది భంగకరం. ఈ కారణంగా ముందే మేలుకుని బహిరంగ మలవిసర్జన అనే దురలవాటుకు స్వస్తి పలకాలి.

2014 జూన్‌లో ఆర్ఐసిఇ (రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కంపాషినేట్ ఎకనామిక్స్) అనే పరిశోధన సంస్థ బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని 13 జిల్లాల్లో నాణ్యమైన పారిశుధ్య సదుపాయాలు, పరిణామాలు (శానిటేషన్ క్వాలిటీ యూజ్

**రోహిత్‌గుప్తా**, ఐఏఎస్, జిల్లా కలెక్టర్, పాలి, రాజస్థాన్

యాక్సెస్, అండ్ ట్రెండ్స్) అనే అంశంపై సర్వే జరిపింది. ఈ సర్వేలో 40 శాతం ఇళ్లల్లో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ కనీసం ఇంటికొకరు బహిరంగ మలవిసర్జనకు పాల్పడుతున్నట్టు తేలింది. రాజస్థాన్‌లో ఈ పరిస్థితి మరింత అధికంగా (57శాతం) ఉండగా, హర్యానాలో కాస్త తక్కువగా (37శాతం) ఉన్నట్టు తేలింది. కేవలం మరుగుదొడ్ల నిర్మాణంతోనే సరిపోదని, ప్రజల ఆలోచనాధోరణిలో మార్పు తేవాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సర్వే ఫలితాలు చెబుతున్నాయి.

రాజస్థాన్ ఆగ్నేయ మారుమూల ప్రాంతంలో మంచి వర్షాలు పడి కాస్త మెరుగైన జీవనపరిస్థితులు గల ఝులావర్ జిల్లాలో ప్రొబేషనర్ అధికారిగా పనిచేస్తున్నపుడు నాకు ఈ పారిశుధ్య రంగం గురించిన అవగాహన మొదలైంది. రాష్ట్రంలో అనేక ఇతర జిల్లాల్లో వలే పారిశుధ్య పటంలో ఝులావర్ వెనుకబడే ఉంది. 80 శాతం గ్రామీణుల ఇళ్లలో మరుగుదొడ్ల ఊసే ఉండేది కాదు. ఇది సాక్షాత్తూ ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ ప్రాంతం కూడా! ఈ పరిస్థితిని మార్చాలని మా ట్రెయినీ కలెక్టర్ ఎంతో కృత నిశ్చయంతో ఉన్నారు. ముందుగా మూడు గ్రామ పంచాయతీలను నిర్మల్ గ్రామ పంచాయత్ పథకానికి ఎంపిక చేశారు. జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూడా ఎంతో చురుకు గల మహిళ, ఆమె గ్రామీణ మహిళలతో చాలా చొరవగా కలిసిపోగలిగేది. పారిశుధ్యంపై ఆ గ్రామస్తుల్లో చైతన్యం నింపడానికి మరుగుదొడ్ల వినియోగానికి వారిని ఒప్పించడానికి భయపెట్టో, బతిమాలో వారిని దారికి తేవడానికి మేము పడ్డ శ్రమ, అర్ధరాత్రి వరకూ గ్రామీణులతో కౌన్సెలింగ్ సమావేశాలు జరపడానికి తోడు, గ్రామంలో ప్రతి ఇంటి తలుపు తట్టి నిర్మల్ పురస్కార్ గురించి చైతన్య పరచడాన్ని ఇప్పటికీ ఎంతో గర్వంగా నేను గుర్తుంచుకుంటాను. మా శ్రమ ఫలితంగా కేంద్రబృందం వచ్చి మూడు గ్రామాలను తనిఖీ చేసి, మూడింటినీ నిర్మల్ గ్రామాలుగా ప్రకటించింది. దీంతో ఈ పథకంపై నాకు ఎంతో గౌరవం ఏర్పడింది. అంతేకాదు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలతో ఎంతో సాన్నిహిత్యం ఏర్పడింది.

నేను జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్నపుడు భౌగోళికంగా, సాంఘిక, ఆర్థిక పరిస్థితులు ఏ మాత్రం పొంతన లేని మూడు వేర్వేరు జిల్లాల్లో పారిశుద్ధ్యాన్ని చక్కదిద్దే అవకాశం లభించింది. ఝులావర్ ఏటా 1000 మిల్లీలీటర్ల వర్షపాతం ఉన్న స్థోమత గల జిల్లా కాగా, చురు పూర్తి ఎడారి ప్రాంతం. శీతాకాలంలో మైనస్ ఐదు డిగ్రీలు, వేసవిలో 50 డిగ్రీల ఉష్ణోగ్రతతో పూర్తి వైవిధ్య వాతావరణం ఉంటుంది. భూగర్భ జలాలు తాగడానికి కాదు కదా కనీసం వ్యవసాయానికి కూడా పనికిరావు. ఇక మార్వార్‌కు గుండెకాయ లాంటి పాలి అపూర్వ ఆతిథ్యం కలగలిసిన రాజస్థానీ సంప్రదాయ సాంఘిక నిర్మాణం కలిగి ఉంటుంది. ఇంత వైవిధ్యం ఉన్నా ఈ మూడు జిల్లాల్లోనూ ప్రజలు ఒకే రీతిలో ఆరోగ్యకరమైన పారిశుద్ధ్య అలవాట్లు కలిగి ఉండాలని, బహిరంగ మలవిసర్జనను నిర్మూలించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం నా అనుభవంలోని విషయం. అయితే మరుగుదొడ్లు నిర్మించుకోకుండా వారిని అడ్డుకుంటున్నదేమిటి? అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. నిధులా? కాదనే ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి...దీనికి జవాబు సామాజిక ప్రవర్తన...దాని ప్రభావం. ఈరోజు మొత్తం దేశం స్వచ్ఛ భారత్ అభియాన్‌పై దృష్టి పెడుతోంది. ప్రముఖులు, సినీతారలు, మేధావులు అన్న తేడాలేకుండా ఒక్కరీతిగా మాటల్లోనూ, చేతల్లోనూ ఈ ఉద్యమానికి తోడ్పడుతున్నారు. ఈ ఉద్యమం ప్రారంభమైన తరువాత వచ్చిన ప్రధానమైన మార్పు ఏమిటి? (వాస్తవ ఫలితం కొంతకాలం గడిచాక కానీ తెలియరాదు) మొట్టమొదటి సారిగా మన పారిశుధ్య అలవాట్లు, సమాజిక ప్రవర్తన, అది మారాల్సిన ఆవశ్యకత బహిరంగంగా వ్యక్తం కావడం. ఏ ఐరోపా నుంచో, సింగపూర్ నుంచో ఓ వ్యక్తి వచ్చి ఆయా దేశాల్లో పరిశుభ్రత గురించి మన ముందు ఏకరువు పెట్టడం సర్వ సాధారణంగా మారింది. అయితే ఏ ఒక్కరూ ఇక్కడి పరిశుభ్రత విషయంలో మన పౌరుల సామాజిక ప్రవర్తనను ప్రశ్నించిన వారు ఇప్పటి వరకూ లేరు. రోడ్డుపైనో, నలుగురూ సంచరించే బహిరంగ ప్రదేశంలోనో చెత్తను పారబోసే వ్యక్తి నిజానికి మూర్ఖుడు కాదు...తన ఇంటిని దుర్గంధం చేసుకోడు కాబట్టి ఈ అంశంపై స్పృహ లేని వాడు కూడా కాదు. ఆలాగని పరిశుభ్రమైన అలవాట్లు లేని వాడు కూడా కాదు. తన ఇంటి ముందు కాలువలో మురుగు పేరుకుపోతే మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేయడానికి వెనుకాడడు. మరి ఎందుకు వీధులను చెత్త చేస్తాడు. ఇంట్లోని చెత్తను బహిరంగ ప్రాంతాల్లోకి విసరివేస్తాడు? ఎందుకంటే ఎవరూ అడిగే వారు లేరు కాబట్టి. తన అంతరాత్మకు అది తప్పని తెలుసు, అతని బుద్ధి కూడా వద్దనే చెబుతుంది.. కానీ తన అలవాట్లు మానుకోడు. చాక్లెట్లు తింటే పళ్లు పాడవుతాయని, తల్లిదండ్రులు మందలిస్తారని తెలిసినా, వారు లేని సమయంలో తినడం మానుకోలేని చిన్నపిల్ల వాని చేష్టతో దీనిని పోల్చవచ్చు. వీధిలో చెత్త పారవేయడాన్ని, రోడ్డును దుర్గంధ పూరితం చేయడాన్ని సమాజం ఎప్పుడైతే ప్రశ్నించడం ప్రారంభిస్తుందో, అప్పుడు మాత్రమే ఈ దురలవాటు తొలగుతుంది.

బహిరంగ మల విసర్జన విషయంలో సైతం ఇదే వర్తిస్తుంది. గ్రామాల్లో ఎవరూ ప్రశ్నించరు కాబట్టి ఇంకా బహిరంగ మల విసర్జన అనే దురలవాటు కొనసాగుతోంది. అధికారుల నుంచి అభ్యంతరం వ్యక్తమైనా, గ్రామాల్లో పట్టించుకునే వారు ఉండరు. స్థానిక సమాజమే ఆ పనిని అడ్డుకోవాలి. అందుకోసం ప్రభుత్వం ప్రజలకు శిక్షణ ఇచ్చి, సాధికారత కల్పించి అందుకు సంసిద్ధులను చేయాలి. నిలకడగా పారిశుధ్య అలవాట్లు మెరుగుపడాలంటే నిజానికి ఇదొక్కటే మార్గం. ఒక సతి లేదా బాల్య వివాహం తరహాలో బహిరంగ మల విసర్జనను కూడా ఒక సామాజిక దురలవాటుగా గుర్తించిననాడు ప్రతి ఒక్కరి ఆలోచనలో సహజంగానే తప్పక మార్పు వస్తుంది.

**ధన ప్రమేయం**

బహిరంగ మల విసర్జన సమస్యను తరుచూ గ్రామీణ పేదరికంతో ముడిపెడుతుంటారు. ఈ సమస్యపై వాదన ఎలా ఉంటుందంటే...గ్రామాల్లో తిండికే ఇబ్బంది పడుతున్న ప్రజలు కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితిలో ఉంటే మరుగుదొడ్డి నిర్మాణం వంటి వాటిపై ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నిస్తారు. అంటే ప్రతి ఇంటికి మనం మరుగుదొడ్డి నిర్మించి ఇస్తే బహిరంగ మలవిసర్జన అనే దురలవాటు నిలిచిపోవాలి కదా? ఈ వాదనలో కొన్ని సమస్యలున్నాయి. ఒకటేమిటంటే ప్రతి గ్రామీణ కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకునే స్థోమత కలిగి ఉండదు. ఒక రూ.50వేల ఖర్చుతో విలాసంగా నిర్మించుకోవాలంటే కుదరకపోవచ్చు. నిజమే కదా. అయితే ఒక కుటుంబం వినియోగించుకునే స్థాయిలో మరుగుదొడ్డి నిర్మించుకోవడానికి ఈ మొత్తంలో పదో వంతు సరిపోతుంది సుమా. గ్రామీణ సమాజంలో బహిరంగ మలవిసర్జన సమస్య అనేది స్థోమత లేకపోవడం వల్ల కాదు...సరైన అవగాహన కుటుంబ స్థాయిలో దాని అవసరానికి ప్రాధాన్యం ఇవ్వకపోవడమే అసలు సమస్య. రెండో విషయం వారికి మరుగుదొడ్డి నిర్మించి ఇచ్చినా దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించకపోతే దానిని ఎవరూ పట్టించుకోక నిరుపయోగమయ్యే అవకాశమే ఎక్కువ. ప్రభుత్వం మరుగుదొడ్లు కట్టించి ఇచ్చినా కనీసం 60 శాతం ఇళ్లలో కనీసం ఒకరైనా బహిరంగ మలవిసర్జనకు పాల్పడుతారన్నది అధ్యయనాలు చెబుతున్న మాట. ప్రైవేటుగా మరుగుదొడ్డి కట్టించుకుని ఉపయోగించే వారితో పోలిస్తే ఇది రెట్టింపు సంఖ్య. అందుకే మరుగుదొడ్డి నిర్మాణ బాధ్యతను ఆ కుటుంబానికే అప్పగించడం సరైన మార్గం. చురు, పాలి జిల్లాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి, బయటి ఏజెన్సీలను నిషేధించాం...ఆ బాధ్యతను గ్రామస్తులకే అప్పగించాం. ఆయా జిల్లాల్లో నిర్మల్ అభియాన్ విజయవంతం కావడానికి అదీ ఒక కారణం. తన ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం బాధ్యతను ఆ గ్రామస్తునికే అప్పగిస్తే అది తన ఇంటివారి కోసమే అన్న స్పృహ ఇంటి యజమానిలో కలుగుతుంది. మరుగుదొడ్డికి స్థలాన్ని ఎంపిక చేసుకోవడం, అవసరమైన ముడి సామగ్రి తెచ్చుకోవడం, మేస్త్రిని రప్పించడం...ఇదంతా కొంత శ్రమకోర్చి చేయాల్సిన పనులు. ఇంత శ్రమకోర్చి మరుగుదొడ్డి నిర్మించుకోవడం వల్ల దానిని వాడాల్సిన ఆవసరం పట్ల కూడా అతనికి స్పృహ ఏర్పడుతుంది. ఇలా నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగం మారే అవకాశాలు తక్కువ.

మరో విధంగా అంటే మరుగుదొడ్లు నిర్మాణానికి నిధులను సబ్సిడీ రూపంలో అందిస్తే అది గ్రామంలో పేదలు, సంపన్నులు అన్న వర్గాలను వేరుపర్చినట్టవుతుంది. ఎందుకంటే సబ్సిడీలు అర్హులైన పేదలకు మాత్రమే అందించడం వీలవుతుంది. వివిధ కారణాలతో ఎన్నో కుటుంబాలు సబ్సిడీల పరిధిలోకి రారు. దీంతో గ్రామంలో కొందరికే నిధులు ఇచ్చి, మిగిలిన వారిని మరుగుదొడ్ల నిర్మాణానికి ఒప్పించాలంటే అది అసాధ్యమైన పనవుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని మేం రెండు ఆలోచనలు చేశాం. అసలు ముందుగా సబ్సిడీ ఇవ్వకుండా ప్రతి కుటుంబం సొంత నిధులతో మరుగుదొడ్లు నిర్మించుకుని ఉపయోగించాలని, ఆ తరువాతే ప్రభుత్వ నిధులు అందించాలని, రెండో ఆలోచన ఏమిటంటే గ్రామంలో మెజారిటీ ఇళ్లు మరుగుదొడ్లు నిర్మించుకుని వాటిని ఉపయోగించడం ప్రారంభించాకే సబ్సిడీలను పంచడం ప్రారంభించాలని. అయితే రెండు ఆలోచనలూ అన్యాయమే అనిపించాయి. కానీ మా యోచన ఫలించింది. గ్రామస్తులు ఒక్కరీతిలో పారిశుధ్యాన్ని చక్కదిద్దుకునే పనిలో భాగస్వాములయ్యారు. గ్రామంలో నిరుపేదల కోసం ఒక రివాల్వింగ్ ఫండ్‌ను పంచాయతీకి అందజేశాం. మరుగుదొడ్డి నిర్మించుకోవడానికి అవసరమైన సామగ్రి కొనలేని పేదల కోసం సామగ్రిని అందజేసే బాధ్యతను పంచాయతీకి అప్పగించడం జరిగింది.

**సమష్టి ప్రోత్సాహకాల పాత్ర**

బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా గ్రామస్తులను చైతన్యపరచడానికి మెరుగైన మార్గం ఉద్యమ ఫలితాలను గ్రామాభివృద్ధి చర్యలకు ముడిపెట్టడం. ప్రతి ఊళ్లోనూ ఎవరైనా మెరుగైన సదుపాయాలతో పరిశుభ్రమైన వాతావరణంలో నివసించాలనే భావిస్తారు. అలాగే ప్రతి ఊరికి ఎన్నో అసంపూర్తి డిమాండ్లు ఉంటాయి. వాటిని సులభంగా పరిష్కరించడం ద్వారా ఉద్యమంలో భాగస్వాములను చేయవచ్చు. నేడు ఒక గ్రామం ఇతర గ్రామాల కంటే అభివృద్ధి పనుల కోసం రెండు కారణాలతో మాత్రమే అధిక నిధులు పొందగలదు..ఒకటి అధిక జనాభా పరంగా, లేదా రాజకీయపరమైన చొరవ కారణంగా. పారిశుధ్యాన్ని కూడా వాటికి చేరిస్తే ఈ ఉద్యమానికి మరింత ఊపు తేవొచ్చు. ఉదాహరణకు గ్రామ జనాభా ఆధారంగా కొంత నిధుల మొత్తాన్ని ప్రత్యేకంగా కేటాయించి దానిని సంపూర్ణ పారిశుధ్యం సాధించిన గ్రామానికి బదిలీ చేయవచ్చు. ఇది కనీసం ఐదేళ్ల పాటు అమలులో ఉండేలా చేయాలి. నిధులందగానే గ్రామం మళ్లీ పాత అలవాట్లకు మరలకుండా ఉండాలంటే ఇది తప్పనిసరి.

**నిర్విరామ సందేశం...**

బహిరంగ మలవిసర్జన అనేది ఒక సామాజిక పీడ. దానిని ఆవిధంగానే ఎదుర్కోవాలి. సమాజం నలుమూలలా దాని దుష్ప్రభావాలపై అవగాపన కలిగేలా కృషి కొనసాగాలి. ఈ దురలవాటును మానుకున్న ప్రజలకు ప్రోత్సాహం లభించాలి. ఇందుకోసం గ్రామంతో అనుబంధమున్న అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యం తప్పనిసరి. మేం నిర్మల్ పంచాయత్ ఉద్యమం ప్రారంభించిన తొలినాళ్లలో సాధారణ ప్రజలు ఈ ప్రచారానికి అంతగా లొంగడం లేదని గమనించాం. అప్పుడే మా ప్రయత్నానికి స్థానిక అంశాలను జోడించి విభిన్న పంథాను

అనుసరించాం. భాగస్వాములందరికీ వర్క్‌షాప్ నిర్వహించి సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, రెవెన్యూసిబ్బందిని కలుపుకుని వారిని వాలంటీర్లుగా చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్యమస్థాయికి చేర్చాం. బహిరంగ మల విసర్జన నిర్మూలన కార్యక్రమానికి చురు జిల్లాలో "చోకో చురు" అని, పాలి జిల్లాలో "పుత్రో పాలి"అని నామకరణం చేశాం. అలాగే స్థానికతను ప్రతిబింబించే లోగోలను, నినాదాలను రూపొందించి ప్రచారాలకు వాడుకున్నాం. ఇలా బ్రాండింగ్ చేయడం కంటే నిరంతర చర్చలతో మెదళ్లను సానబెట్టడం ద్వారా గ్రామస్తులే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేలా చేయడంతో మంచి ఫలితాలు రాబట్టగలిగాం.

ఇలా నిర్విరామంగా బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా సందేశాన్ని మారుమూలల్లో వినిపించడానికి తోడు ఈ దురలవాటుకు స్వస్తి పలికిన ఇళ్ల ముందు "ఛొకో ఘర్", లేదా పుత్రో ఘర్...(స్థానిక భాషలో అందమైన ఇల్లు) అని నేమ్ ప్లేట్లు రాయించి గుర్తింపు నివ్వడం చేశాం. చివరకు వారి రేషన్‌కార్డుల మీద కూడా మా ఉద్యమ లోగోను ముద్రించాం. స్థానిక ఆరోగ్య కార్యకర్తలకు కూడా పేషెంట్ల స్లిప్‌లపై లోగో స్టాంప్‌లను ముద్రించాల్సిందిగా సూచించాం.

స్కూళ్లల్లో పిల్లలు ఇంకా ఎవరైనా బహిరంగ మల విసర్జన చేస్తున్నారా జాబితా తయారు చేయాలని సూచించాం. ప్రభుత్వం లేదా బయట ఏజెన్సీలు మరుగుదొడ్లు నిర్మించకుండా గ్రామస్తులే స్వయంగా నిర్మించుకోవడాన్ని ప్రోత్సహించాం. అంతకుముందు మలంలో క్రిములు ఈగలు, నీరు, చివరకు పాల ద్వారా కూడా ఎలా రోగాలు వ్యాప్తి చేస్తాయో సోదాహరణంగా వివరిస్తూ గ్రామస్తులకు పరిశుభ్రతపై శిక్షణ ఇచ్చాం. నిర్మించిన మరుగుదొడ్లను గ్రామస్తులు ఉపయోగిస్తున్నారో లేదో తనిఖీకి బృందాన్ని కూడా నియమించాం. ఇన్ని కార్యక్రమాలకు తోడు సమాజం ముందు తలదించుకోవాల్సి వస్తుందనే సిగ్గు బిడియం ఇటు మహిళలను, పిల్లలను, వృద్ధులను కూడా బహిరంగ మలవిసర్జనకు దూరంగా ఉండేలా చేసింది. చురు, పాలి రెండు జిల్లాలకు ప్రపంచ బ్యాంకు నిధులతో తాగునీరు, పారిశుధ్య పనులు చేపట్టడం జరిగింది. నిజానికి కార్యక్రమం విజయవంతానికి వరల్డ్ బ్యాంకు ప్రాయోజిత వాటర్ శానిటేషన్ ప్రాజెక్ట్ ఎంతో కీలకంగా పనిచేసింది. మరుగుదొడ్ల నిర్మాణం ఖరీదైన వ్యవహారమనే అపోహను పారద్రోలి స్థానికంగా లభించే సామగ్రితోనే చౌకగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడంలో స్థానిక మేస్త్రీలకు శిక్షణ ఇప్పించడం వంటి కార్యక్రమాలకూ ఈ ప్రాజెక్టు ఉపయోగపడింది. దీనికితోడు ఆయా జిల్లాల్లోని కలెక్టరేట్లలో శానిటేషన్ పార్కులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రూ.5వేల నుంచి రూ.30వేల వరకూ ధరల్లో వివిధ మోడళ్ల టాయిలెట్లను నిర్మించి సందర్శకులకు వివరించడం జరిగేది. వెలుపల ఒక బోర్డు తగిలించి ఉండేది. ఆ బోర్డుపై ప్రతి పంచాయతీలో పారిశుధ్యం పరిస్థితి ఎలా ఉందో రాసి ఉండేది. బహిరంగ మల విసర్జనను పూర్తిగా అరికట్టిన గ్రామాల పేర్లను ఆ బోర్డుపై పచ్చని చుక్కలతోనూ, పురోగతి ఉన్న గ్రామాల పేర్లను నారింజ రంగులోనూ, అధమ స్థాయిలో ఉన్న గ్రామాల పేర్లను ఎర్రని చుక్కలతోనూ గుర్తించి ఉండేది. కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించే గ్రామస్తులు ఆ బోర్డును చూసి తమ గ్రామానికి ఎలాంటి 'గుర్తింపు' లభించిందో చూసి ఆలోచనలో పడేవారు. చురుకైన సామాజిక కార్యకర్తలు, అభివృద్ధి ప్రోత్సాహకాలు, పటిష్టమైన భావప్రసార వ్యూహాలతో చేపట్టిన ఏ కార్యక్రమానికైనా సమర్థమైన ఫలితాలు వస్తాయనడానికి ఇది నిదర్శనం. నిజానికి పాలి జిల్లాలోని ఓ గ్రామపంచాయతీ కేవలం 25 రోజుల్లో గ్రామంలో బహిరంగ మలవిసర్జనను పూర్తిగా అరికట్ట గలిగింది. దాదాపు 1200 గడపలుగల ఆ గ్రామంలో కేవలం 10శాతం మంది మాత్రమే మరుగుదొడ్లు వినియోగించేవారు. కానీ గ్రామస్తుల చిత్తశుద్ధితో నెల తిరక్కుండానే గ్రామం రూపురేఖలను మార్చివేయగలిగారు.

**కార్పొరేట్ సంస్థల పాత్ర**

గృహాలకు అదనంగా నిధులివ్వడం కూడా సరికాదు. ఇది ఆఖరుకు డబ్బు అందినవారు...అందనివారు అనే తేడాను సృష్టిస్తుంది. నిజానికి ఇప్పటికే ప్రభుత్వం సబ్సిడీ మొత్తాన్ని భారీగా అందిస్తోంది. మరింకెలా? ముఖ్యంగా చేయాల్సింది ఐ.ఇ.సి (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) కార్యక్రమాలు. పాలి జిల్లాలో ఎన్నో పారిశ్రామిక సంస్థలు ఉన్నాయి. అయితే వాటిని నేరుగా ఇళ్లకు వెళ్లి మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వడాన్ని నిరోధించాం. అందుకుబదులుగా వారు గ్రామపంచాయతీలను దత్తత తీసుకుని కమ్యూనిటీ శిక్షణ ఇవ్వడం, వలంటీర్లను తయారు చేయడం, సామాజిక ప్రవర్తనలో మార్పు తెచ్చే కౌన్సెలింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టడాన్ని ప్రోత్సహించడం జరిగింది. ఇపుడు కార్పొరేట్ సంస్థలు గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనను మానివేసిన కుటుంబాల్లో పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు, లంచ్‌బాక్స్‌లు అందించడం, కమ్యూనిటీ సమావేశాలు ఏర్పాటు చేసి, వలంటీర్లకు శిక్షణ ఇవ్వడం, బహిరంగ మలవిసర్జన దురలవాటును మానుకున్న ఇళ్లకు గుర్తింపు నేమ్ ప్లేట్లను అందజేయం వంటి కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఇపుడు ఈ ఉద్యమం అక్కడ మరింత విస్తృతమైంది. ఫలితాలు కూడా వేగంగా వస్తున్నాయి. ఉదాహరణకు అంబుజా సిమెంట్స్ సంస్థ దత్తత తీసుకున్న ఐదు గ్రామాల్లో ఒక గ్రామంలో కేవలం నెలరోజుల్లో బహిరంగ మల విసర్జనను పూర్తిగా నిర్మూలించగలిగారు.

2010లో కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పారిశుధ్య ప్రామాణికాల ఆధారంగా క్లాస్ 1 పట్టణాల జాబితాను విడుదల చేసింది. ఇపుడు నాలుగేళ్ల తరువాత చురు జిల్లా ఈ ఉద్యమానికి ఒక కేస్ స్టడీగా ఉపయోగపడుతోంది. ఇపుడు ఆ జిల్లాలోని తారానగర్ బ్లాక్ పూర్తిగా బహిరంగ మల విసర్జన నిర్మూలన ప్రాంతంగా గుర్తింపు

పొందింది. 100కుపైగా గ్రామపంచాయతీలు, 400 గ్రామాలు పూర్తిగా బహిరంగ మల విసర్జన దురలవాటును నిర్మూలించాయి. కేవలం ఒక ఏడాదిలో సాధించిన విజయాలివి. ఇప్పటికే చెప్పుకున్నట్టుగా బహిరంగ మల విసర్జన అనే మూఢాచారానికి ప్రధానంగా గ్రామీణ పేదరికం కారణంగా చెబుతారు. కానీ అది వాస్తవ దూరం. ఎందుకంటే డబ్బు అనేది తరుచూ ఒక ఆశచూపే సాధనం మాత్రమే. **తరతరాలుగా దురలవాటుగా మారిన బహిరంగ మలవిసర్జన సమస్య డబ్బుతో పరిష్కారమయ్యేది కాదు.** గతంలో ప్రభుత్వ తోడ్పాటుగా మరుగుదొడ్లు నిర్మించినా అవి చాలా వరకూ నిరుపయోగమే అయ్యాయి. మరికొన్ని ఆయా ఇళ్లలో స్టోర్ రూంలుగా దురుపయోగం అయ్యాయి. అదేవిధంగా సబ్సిడీలు అందించడం కూడా దురుపయోగానికే దారితీసింది. సబ్సిడీలు పొందే క్రమంలో అర్హులు, అనర్హులన్న తేడాలు వచ్చి పొరపొచ్చాలకు దారితీశాయి. అప్పటికే ఇళ్లలో మరుగుదొడ్లు ఉన్న వారు కూడా సబ్సిడీల కోసం తప్పుడు క్లెయింలు చేసిన ఉదంతాలు ఉన్నాయి. లక్ష్యాలు పూర్తి చేయాలన్న అధికారుల తొందరపాటుతో ఈ నిర్మల్ గ్రామ పంచాయత్ అభియాన్ అస్తవ్యస్తంగా అమలు జరిగింది. ఈ అనుభవాల నేపథ్యంలో వ్యక్తులకు నేరుగా నిధులు అందించకుండా 100 శాతం బహిరంగ మల విసర్జన నిర్మూలన సాధించిన పంచాయతీలకు గ్రాంటులిచ్చి ప్రోత్సహించాలి. **ఇకనైనా ఎన్ని మరుగుదొడ్లు నిర్మించామని కాకుండా ఎన్ని గ్రామాలు నిర్మలంగా మారాయి...అని లెక్కపెట్టడం మంచిది.** దీనికి ఫైనాన్స్ కమిషన్ కూడా ప్రత్యేకించి కేటాయింపులు ఇవ్వవచ్చు.

**2006లో ప్రపంచబ్యాంకు అధ్యయనం ప్రకారం పౌరులకు సరైన పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించలేని కారణంగా భారత్‌లో ఏటా జీడీపీలో 6.4శాతం కోల్పోతోంది.** మన ప్రధాని ఆశించినట్టుగా 2019 నాటికైనా పరిస్థితిలో మార్పు రావాలని కోరుకుందాం.

**ముఖ్యమైన అంశాలు...**

- సంపూర్ణ పారిశుధ్య లక్ష్య సాధన దిశగా మరుగుదొడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 65,000 కోట్లు కేటాయించింది.
- మరుగుదొడ్లు నిర్మించడానికి ముందు ప్రభుత్వం మరుగుదొడ్ల ఆవసరాన్ని గుర్తించేటట్టుగా ప్రజల్లో చైతన్యం తేవడం ముఖ్యం.
- బహిరంగ మల విసర్జన సమస్య వల్ల తలెత్తే దుష్పరిమాణాలను అరికట్టాలి.
- ప్రభుత్వం నిర్మించిన మరుగుదొడ్లు చాలా వరకు నిరుపయోగంగా మారాయి. సబ్సిడీలు దుర్వినియోగమయ్యాయి.
- నిర్మలమైన గ్రామాలకు గౌరవప్రతిపత్తి కల్పించేలా సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించిన పంచాయతీలకు ప్రత్యేక గ్రాంటులిచ్చి ప్రోత్సహించాలి.

## మీకు తెలుసా ?

### ఋణ సమాచార వ్యవస్థ

క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో లేదా ఋణ సమాచార సంస్థ ఆగష్టు 2000లో ప్రారంభమైంది. వ్యక్తుల, సంస్థల ఋణ చరిత్రను సమగ్రంగా క్రోడీకరించే ఈ విధానాన్ని మొదటిసారిగా మనదేశంలో సిబిల్ (CIBIL) పేరుతో మొదలుపెట్టారు. తిరిగి రాని రుణాల భారాన్ని తగ్గించడానికీ, రుణం కోసం దరఖాస్తు చేసుకునే వారికి త్వరగా అందించే వెసులుబాటు చేయడం కోసం ఈ సంస్థను ఏర్పాటు చేశారు. ప్రతి వ్యక్తి యొక్క ఋణ చరిత్రను, ఆర్థిక చరిత్రను సేకరించి క్రోడీకరించి, అతని తిరిగి చెల్లింపు చరిత్రను, క్రెడిట్ కార్డులు, ఇతర రుణాల వివరాలను నూతనంగా రుణం అందించే సంస్థకు అందుబాటులో ఉంచుతుంది. రుణాలను అందించే ప్రతి సంస్థ, ప్రతి బ్యాంకు ఈ సమాచారాన్ని ప్రతి నెలా ఠంచన్‌గా ఈ సంస్థకు అందచేస్తాయి. ఈ సమాచారం ఆధారంగా నివేదికలను తయారుచేసి క్రెడిట్ ర్యాంక్ లను ఇస్తాయి. ఇలా వచ్చిన ర్యాంక్ బాగా ఉంటే ఏ ఆర్థిక సంస్థ కూడా ఋణ దరఖాస్తును నిరాకరించలేదు. పాత రుణాల తిరిగి చెల్లింపులో మన చరిత్ర బాగుంటే, 35శాతం మార్కులు వచ్చినట్లే! దీనికోసం మన రుణాలనూ, బిల్లులనూ సకాలంలో చెల్లిస్తుండాలి. ఒక్క సారి చెల్లింపులో విఫలమైనా, నెగెటివ్ మార్క్ పడుతుంది. దీనితోపాటు ఎంత తరచుగా మనం క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నా మనేది 15శాతం మార్కులకు ఉపయోగిస్తుంది. ఇలా లెక్కించిన మార్కులు 300 నుండి 900ల వరకు ఇస్తారు. దీనిలో 700ల పైన మన మార్కులు ఉంటే, మన రికార్డు బాగా ఉన్నట్లే! ఏ సంస్థ కూడా మన ఋణదరఖాస్తులను నిరాకరించలేదు. ఒక సర్వే ప్రకారం 92శాతం ప్రజలకు ఈ CIBIL స్కోరింగ్ గురించి తెలియదు. ఈ సమాచారాన్ని మరింత ఎక్కువగా ప్రజల్లోకి తీసుకువెళ్లవలసిన అవసరం ఎంతో ఉంది.

### మైక్రోబియోమ్

మైక్రోబియోమ్ అంటే మన శరీరంలో ఉండే సూక్ష్మ క్రిముల వ్యవస్థ. మన శరీరంలో అనేక చోట్ల, అంటే, నాలుక పైన, ప్రేవుల లోనూ, కంటి లోనూ, చర్మపు పొరలలోనూ ఇలా అనేక చోట్ల అనేక విధాలుగా మన ఆరోగ్య రక్షణకు కృషి చేస్తుంటాయి ఈ సూక్ష్మజీవులు. మన రోగ నిరోధక వ్యవస్థకు అనగా మెటబొలిజంకు, తిన్న ఆహారం జీర్ణమవటానికీ, బయటినుండి ఆహారం ద్వారా మన శరీరంలో ప్రవేశించే సూక్ష్మజీవులను నిర్వీర్యం చేయడానికీ మొదలైన జీవ క్రియలకు ఈ సూక్ష్మజీవులు నిరంతరం పనిచేస్తుంటాయి. అయితే వివిధ రకాలైన సూక్ష్మజీవులు వివిధ వ్యక్తులలో వివిధ రకాల విధులను నిర్వహిస్తుంటాయి. అంటే ఒక వ్యక్తి నోట్లో నాలుక పై విధులు నిర్వహించే ఈ జీవులు మరో వ్యక్తి శరీరంలో మరో విధిని నిర్వహిస్తుంటాయి అన్నమాట! ఇవి ఏ మాత్రం హానికారకం కావు. విటమిన్లు, ప్రోటీన్లను శరీరానికి శోషింపచేయడంలోనూ, బైల్ యాసిడ్ల వంటి వాటికోసం కూడా ఇవి పనిచేస్తుంటాయి. ఒక మనిషి శరీరంలో ఇవి దాదాపు 100 ట్రిలియన్ల కన్నా ఎక్కువ వుంటాయి. అయితే వాటి మొత్తంబరువు మాత్రం కేవలం 200గ్రాములు మాత్రమే. ఒక అధ్యయనం ప్రకారం, ఈ సూక్ష్మ జీవులను ఏ ప్రయోగశాలలోనూ కూడా అందుబాటులోనున్న ఏ విధానంతోనూ మార్పు చేయలేము.

*యోజన సంపాదకవర్గం*



# STEWARDSHIP IN ENERGY AND ENVIRONMENTAL SUSTAINABILITY

### SCCL - An Engine of Economic Growth

Synonymous for coal in the Deccan, Singareni symbolizes the face of modern mining in the country. It all started when some pilgrims bound to the temple town of Bhadrachalam unexpectedly witnessed a burning stone at Singareni village in Khammam District in Andhra Pradesh. That was in 1870, and it led to the discovery of huge coal deposits in the Godavari valley by Dr. William King, the enterprising Geologist. The rest is history, the history of man's quest to exploit mineral wealth to enrich his life. Sequel to this discovery, Coal Mining operations began at Yellandu in 1889 by the Hyderabad Deccan Company and gradually began to acquire operational breadth & depth under the renamed Singareni Collieries Company Limited. Singareni Colliers Company Ltd., popularly known as SCCL, today accounts for nearly 9% country's total coal production with 7% of nation's coal reserves. SCCL supplies coal to more than 2500 medium and small industries including cement, paper, textiles, tobacco, ceramic, pharmaceutical and brick units, apart from major power plants in Andhra Pradesh, Karnataka and Maharashtra.

### Our Technology - OpenCast

Surface Miner | Dragline | Shovel & Dumper | Inpitcrusher-Conveyor-Spreader | Highwall

### Operation Profile

16 Mines | Coal: 39.92 million tonnes; OB: 170 million cubic metres | Stripping Ratio: upto 1:6 | Gradients operated: upto 180 | Depths operated: 170m | Depths Planned: 400m

### Our Technology - Underground

Conventional Mining | Side Discharge Loader | Load Haul Dumper |

Road Header | Longwall | Blasting Gallery | Continuous Miner

### Operation Profile

32 Mines | Coal: 10.55 million tones | Depths operated: 400m | Depths Planned: 650m

The Sole coal producer in South India and a key partner in the country's economic and industrial progress, Singareni Collieries Company Ltd. (SCCL) is more than committed to caring for the environment.

Company's mission statement aptly reflects the emphasis given to protection of environment and ecology. Company has established benchmark practices and internationally accepted soil conservation, Overburden bio-engineering measures in its Open Cast mines. Mine plans include development of Siltation ponds, timely backfilling and regeneration of original species on the back filled areas etc. Company has raised plantations in 5600 Ha.

- Monitoring of air/water/noise/ambient pollution at each mine on a regular basis. Establishment of 18 effluent treatment plants (Oil and Grease traps) at mines/stores/workshops
- Constructed 7 Sewerage Treatment Plants
- Introduced LPG to its staff for cooking in lieu of the supply of 20,000 tonnes of coal per month
- Rehabilitation of mine sites/over dumps with a due emphasis on biological engineering. This has been done through protective and mechanical engineering works like gabions, cribs, rockfill dams, toe walls, garland canals, siltation ponds and contour stretches along with plantation of sapling of local suitable species



- Adoption of environment friendly technologies like Input Crusher, Conveyors for reducing consumption of diesel and oil. Replacement of timber supports in mines with steel supports resulting in a 20% reduction in usage of wood and protection of natural resources

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Registered Office: Kothagudem Collieries - 507 101.

One Family. One Vision.. One Mission... - The Spirit of Singareni

# Moving Ahead with the Nation




A Central Public Sector Enterprise with "Navratna" status
under the Ministry of Steel, Government of India.

- NMDC is the largest merchant iron ore miner with current iron ore capacity of 32 MTPA and has plans to increase it to 40 MTPA by FY 2015.
- NMDC mines stand testimony to scientific mining and conservation of minerals and it is also known as one of the low cost producer of iron ore in the world.
- NMDC operates the only mechanized diamond mine in India at Panna, Madhya Pradesh.
- NMDC is diversifying into Coal, Low Silica Limestone, Gold and Magnesite.
- NMDC is in the process of setting up of a 3 MTPA Integrated Steel Plant at Nagarnar, Chhattisgarh and a 1.2 MTPA Pelletization Plant at Donimalai Karnataka.
- **NMDC Mines and Units have accreditations:**

  ISO 9001 - 2008 - QMS Certification for all its iron ore mines and R&D Centre.

  ISO 14001-2004 - EMS Certification and OHSAS 18001-2007 - OHMS Certification for all its production mines.







स्वच्छ भारत - स्वच्छता अभियान
Swachh Bharat - Cleanliness Campaign

**Committed for Swachh Bharat Abhiyan**

**NMDC Limited**
(A Government of India Enterprise)
Website : www.nmdc.co.in
CIN : L13100AP1958GOI001674

*Eco-friendly Miner*

Publishing date 6th February 2015, posted on 7 February 2015
Yojana (Telugu) February 2015 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2015-17

# విజ్ఞాన ప్రదాయిని యోజన మాస పత్రికకు చందాదారునిగా చేరండి.




వివరాలకు
**యోజన** (తెలుగు)
10-2-1, ఎఫ్.డి.సి. కాంప్లెక్స్
మహవీర్ హాస్పిటల్ ఎదురుగా
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028.
ఫోన్ : 23310162, 23315288
e-mail : yojana_telugu@yahoo.co.in

**చందా వివరాలు**

1 సంవత్సరానికి - రూ. 100
2 సంవత్సరాలకు - రూ. 180
3 సంవత్సరాలకు - రూ. 250

Printed and Published by Mrs. Sadhana Rout, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288